సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీని సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
వుదయం ప్రతినిధి, 6 నవంబర్ 2026

పోచంపల్లి మండలం దేశముఖి గ్రామంలోని సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, నల్గొండ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘువీర్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య గారితో కలిసి యూనివర్సిటీని సందర్శించారు.

లైసెన్సులు సరే.. భద్రత సంగతేంటి?

- పేలుడు ప్రమాదానికి పచ్చజెండానా?
- భద్రతా లోపాలపై కలెక్టర్ దృష్టి సారించాలి!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)





దీపావళి పండుగ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక బాణసంచా దుకాణాల నిర్మాణాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. పేలుడు పదార్థాల భద్రతా నిబంధనలు, దుకాణాల మధ్య తప్పనిసరిగా పాటించాల్సిన దూరం, నిర్మాణ పద్ధతులు వంటి కీలక అంశాలను పక్కనపెట్టి దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్ల దూరం పాటించాల్సి ఉండగా, ఆ నిబంధనలను సైతం పట్టించుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీపావళి సందర్భంగా కొద్ది రోజుల పాటు మాత్రమే నిర్వహించే తాత్కాలిక బాణసంచా దుకాణాల విషయంలోనూ భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాల్సి ఉంటుంది. ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తే సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఏ మేరకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక దుకాణంలో అగ్నిప్రమాదం లేదా పేలుడు సంభవిస్తే సమీపంలోని ఇతర దుకాణాలకు సైతం మంటలు వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు అప్రమత్తంగా వ్యవహరించడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

బాధ్యత ఎవరిది.. పర్యవేక్షణ ఎక్కడ?

బాణసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమతులు జారీ చేసే ముందు స్థల పరిశీలన, నిర్మాణ విధానం, దుకాణాల మధ్య దూరం, అగ్నిమాపక భద్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. అన్ని నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలా? లేక నిర్మాణాలు పూర్తయిన తర్వాత పరిశీలిస్తామనే విధానంలో వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై సంబంధిత అధికారులను వివరణ కోరగా ఒక్కొక్కరు ఒక్కో విధంగా సమాధానాలు ఇవ్వడం చర్చకు దారితీస్తోంది. ఒక అధికారి తమకు సంబంధం లేదన్నట్లుగా, మరో అధికారి తమ పరిధిలోకి వచ్చే అంశాలు మాత్రమే పరిశీలిస్తామన్నట్లుగా సమాధానాలు ఇవ్వడం గమనార్హం. దీంతో అసలు బాణసంచా దుకాణాల భద్రతను పర్యవేక్షించే బాధ్యత ఏ శాఖ అధికారులదనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

అధికారుల వివరణలు పరిశీలిస్తే బాణసంచా దుకాణాల నిర్మాణాలు, వాటి మధ్య దూరం, భద్రతా ప్రమాణాల అమలుపై స్పష్టమైన బాధ్యత ఎవరిదనే అంశం ప్రశ్నార్థకంగా మారుతోంది. పేలుడు పదార్థాల నిబంధనల ప్రకారం దుకాణాల నిర్మాణాలను పరిశీలించాల్సిన అధికారి ఎవరు? దుకాణాల మధ్య తప్పనిసరి దూరాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత ఎవరిపై ఉంది? భద్రతా ప్రమాణాలు పూర్తిగా పాటించినట్లు నిర్ధారించిన తర్వాతే అనుమతులు జారీ చేయాల్సిన బాధ్యత ఏ శాఖది? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే దృష్టి సారించి ప్రకాశం స్టేడియంలోని బాణసంచా దుకాణాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను సరిచేయించాలని ప్రజలు కోరుతున్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని దుకాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు. పండుగ వేళ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా అధికారులు ఇప్పటికైనా అప్రమత్తమవుతారా? లేక ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా? అన్నది వేచి చూడాలి.

ఆర్డీఓ మధు వివరణ..

కొత్తగూడెం ఆర్డీఓ మధును బాణసంచా దుకాణాల నిర్మాణాలు, నిబంధనల అమలుపై వివరణ కోరగా.. టేపు పట్టుకొని తాను వెళ్లి కొలవాలా? అని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో కింది స్థాయి సిబ్బంది పరిశీలిస్తారని, తహసీల్దార్, ఎస్ఐలను అడగవచ్చని తెలిపారు. అధికారులు అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే లైసెన్సులు, అనుమతులు జారీ చేస్తారని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఏవైనా లోపాలు ఉంటే వార్తల్లో రాయాలని, వాటిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఫైర్ అధికారి వివరణ..

జిల్లా అగ్నిమాపక అధికారి వివరణ కోరగా.. బాణసంచా దుకాణదారులు దరఖాస్తు చేసుకున్న సమయంలో అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని తెలిపారు. తాత్కాలికంగా రెండు వారాల పాటు నిర్వహించుకునేందుకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం జారీ చేస్తున్నామని చెప్పారు. ఆ తర్వాత నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిర్మాణాలకు సంబంధించిన అంశాలను మున్సిపాలిటీ అధికారులు పరిశీలిస్తారని, తమ శాఖ తరఫున అనుమతులు లేని బాణసంచా విక్రయాలు, చిన్నపిల్లలను దుకాణాల్లో ఉంచడం తదితర అంశాలపై పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

తహసీల్దార్ పుల్లయ్య వివరణ..

కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్యను వివరణ కోరగా.. బాణసంచా దుకాణాల మధ్య దూరం, వాటి నిర్మాణాలకు సంబంధించిన నిబంధనలను అగ్నిమాపక శాఖ అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. తమ శాఖ తరఫున సంబంధిత స్థలానికి మాత్రమే అనుమతులు జారీ చేస్తామని వివరించారు.

దమ్మపేట మండలంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన





దెబ్బతిన్న రహదారులు పంట పొలాల పరిశీలన

దమ్మపేట నవంబరు 6 (వుదయం ప్రతినిధి):

మురసు తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు దమ్మపేట నెమలిపేట పార్కలగండి కొత్తూరు పట్వారిగూడెం దిబ్బగూడెం జగ్గారం అంకంపాలెం గ్రామాల్లో తుఫాను కారణంగా తెగిపోయిన రహదారులు చెరువులు వాగులను పరిశీలించడంతో పాటు వరద నీటితో దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా పరిశీలించారు రహదారులు ధ్వంసం అయిన గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణమే డైవర్షన్ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు పంట నష్టం మరియు ఇతర ఆస్తి నష్టాలను సమగ్రంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి బాధితులకు తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రధానంగా దమ్మపేట శివారులోని నెమలిపేట గ్రామం ప్రతి భారీ వర్షాకాలంలో వరద ముంపునకు గురవుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే తెలిపారు గ్రామానికి వరద నీరు చేరకుండా రెండు వైపులా కాలువలకు కాంక్రీట్ గోడల నిర్మాణం చేపట్టనున్నామని త్వరలోనే పనులు ప్రారంభించి వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి చేసి గ్రామస్తులకు ముంపు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అనంతరం గ్రామంలో డ్రైనేజీ సమస్యపై గ్రామస్తులతో మాట్లాడారు సీసీ రోడ్లకు దగ్గరగా ఇళ్ల గోడలు నిర్మించడం వల్ల డ్రైనేజీ నిర్మాణానికి స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు గ్రామస్తులంతా పరస్పరం చర్చించుకుని డ్రైనేజీ నిర్మాణానికి సహకరించాలని కోరారు డ్రైనేజీ ఏర్పాటు వల్ల రహదారులపై ప్రవహించే వర్షపు నీరు నేరుగా ఇళ్లలోకి చేరకుండా కాలువల ద్వారా బయటకు వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు ప్రజల సహకారంతోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి బాధితుడికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్ , వాసం శ్రీనివాసరావు , దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు , పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల , మాజీ సర్పంచ్ కోర్సా సాగర్ , పట్వారిగూడెం సర్పంచ్ కూరం అర్జున్ రావు, ఉపసర్పంచ్ బొల్లి కొండ నాగేశ్వరరావు , బాలరాజుగూడెం మాజీసర్పంచ్ కుర్సం శ్రీనివాసరావు , జగ్గారం సర్పంచ్ దమ్మపేట మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వంక జానకిరామ్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నవంబర్ 30 తహసిల్దార్ కార్యాలయం ముట్టడి



ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ దమ్మపేట మండలం పిలుపు

దమ్మపేట నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలం దమ్మపేట మండలం సుధాపల్లి లో ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ అత్యవసర సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆదివాసి సంఘాల మండల అధ్యక్షుడు సోయం మోహన్ మాట్లాడుతూ 1/70 చట్టాన్ని కాపాడుకోవడం కోసం ఆదివాసీలం దరూ ఐక్యంగా ఉద్యమించాలీ ఆదివాసి చట్టాలను రక్షించాలీ ఈనెల 30 న దమ్మపేట తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి ని విజయవంతం చేయడానికి వేలాదిగా బారి సంఖ్యలో ఆదివాసీల తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు చట్టాలను హరించాలని చూస్తే సహించేది లేదని 1/70 చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో గిరిజనేతరులు వేసిన పిటిషన్ వాపస్ తీసుకోవాలని లేనిపక్షంలో తగిన సమయంలో వారికి ఎలా బుద్ధి చెప్పాలో మాకు తెలుసు అని సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేసిన గిరిజనేతరుల పై వేధింపులు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు, బందారు సూర్యనారాయణ కొర్సా వెంకటేష్ దొర, గడ్డం వెంకటేశ్వరరావు, వాసం వెంకటేశ్వరరావు, కుంజా చిన్నబాబు,కుర్సం చిన్నరాజు తాటి రాము తోలెం శ్రీను, కారం బోడయ్య,పద్దం విజయలక్ష్మి ,మడకం ప్రసాద్ వెలకం అంజి,కేసరి వెంకటస్వామి దారబోయిన పోతురాజు ఉమ్మల సోమిరెడ్డి కొర్సా వీదరాజు, సోయం నాగరాజు, మోకాల వితేజ్ కీసరి రవి, తదితరులు పాల్గొన్నారు.



వడ్ల ధర తగ్గింపుకు నిరసనగా రైతుల ధర్నా

వుదయం ప్రతినిధి నిడమనూరు, నవంబర్ 6

నిన్న క్వింటాలుకు రూ. 4000 ఉన్న వడ్ల ధరను ఈ రోజు రూ. 3500 కు తగ్గించడంతో రైతులు ఆగ్రహంతో ధర్నాకు దిగారు. శ్రీనివాస్ నగర్ లోని సాంబశివ పార్ బాయిల్డ్ మిల్లు దగ్గర రైతులు వడ్ల బోరాలతో కూడిన ట్రాక్టర్లను నిలిపి నిరసన తెలిపారు. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఒక్క రోజులో రూ. 500 తగ్గించడం అన్యాయమని నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ముకుందాపురం సర్పంచ్ పద్మ సత్యం పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. రైతుల పక్షాన మిల్లు యాజమాన్యంతో చర్చలు జరిపి న్యాయమైన ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్, రైతుల ఒత్తిడితో చివరకు వడ్ల ధరను రూ. 3800 కు పెంచడానికి యాజమాన్యం అంగీకరించింది. దీంతో రైతులు ధర్నాను విరమించారు.

కందుకూరులో మెగా హెల్త్ క్యాంప్

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 6



ఇతర రంగాలతో పాటు వైద్య సేవల్లో కూడా హైదరాబాద్ నగరం గొప్పగా అభివృద్ధి చెందినదని,కరోనా మహమ్మారి ప్రబలినప్పుడు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,ఒడిషా,చత్తీస్ గఢ్ తదితర రాష్ట్రాల రోగులు కూడా మెరుగైన వైద్యం కోసం ఇక్కడకు రావడం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.హైదరాబాద్ మెడికల్ హెల్త్ హబ్ గా రూపాంతరం చెందిందని, రాజ్యసభలో తన సహచర సభ్యులు పార్థసారథి రెడ్డి 1500 పడకలతో అత్యాధునిక ఆస్పత్రిని నెలకొల్పడం అభినందనీయమన్నారు.కొందరు అడ్డుపడినప్పటికీ లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో పార్థసారథి రెడ్డి నెలకొల్పారని తెలుసుకున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులు కూడా ఇందుకు తమ సమ్మతి తెలిపారన్నారు.రాజ్యసభ సభ్యులు, హైదరాబాద్ సింధు హాస్పటల్స్ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి స్వగ్రామం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కందుకూరులో శుక్రవారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటైంది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, అవసరమైన వారందరికి నాణ్యతా ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్యం అందించాలనే దూరదృష్టితో,ఎలాంటి లాభాల గురించి ఆలోచించకుండా సేవాభావంతోనే సింధు ఆస్పత్రిని నెలకొల్పారని కొనియాడారు.పార్థసారథి రెడ్డి క్రమశిక్షణ కలిగి కష్టపడి చదువుకుని ఉన్నతంగా ఎదిగారని,సుమారు 100 దేశాలలో ఆయన వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రాజ్యసభ ఎంపీలందరిలో పార్థసారథి రెడ్డినే అత్యంత ధనవంతులని,అయితే చట్టప్రకారం పన్నులు చెల్లించడంలో కూడా వీరే ప్రథములన్నారు.ఇప్పుడిక్కడ ఉన్న ఆస్పత్రి బస్సులో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన వివిధ ముందస్తు పరీక్షలు చేస్తారని,నిర్ధారణ అయిన వారికి మందులతో పాటు అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందిస్తారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మా అమ్మాయి కూడా డాక్టర్ అని,గైనకాలజీ,అంకాలజీ ప్రత్యేకతలతో మహిళల ఆరోగ్య పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు. సత్తుపల్లి ప్రాంత వాసులకు వైద్య సేవలందించాక ఇదే బస్సు కొత్తగూడెం నియోజకవర్గ వాసులకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు.పార్లమెంటులో తెలంగాణ ప్రజల పక్షాన గట్టిగా మాట్లాడేందుకు సహచర సభ్యులు పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు అందిస్తున్న ప్రోత్సాహం, అంతకు ముందు సురేష్ రెడ్డి అందించిన మద్దతు మర్చిపోలేమన్నారు.ఈ సందర్భంగా సింధు హాస్పటల్స్ చైర్మన్ పార్థసారథి రెడ్డి ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సీటీ స్కాన్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

- నాలుగు రాష్ట్రాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం
- ఆధునిక వైద్య సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత: ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం 6/11/26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సీటీ స్కాన్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రాచలం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆసుపత్రి పరిసరాలను, సీటీ స్కాన్ భవన నిర్మాణానికి అనువుగా ఉన్న స్థలాన్ని ఎమ్మెల్యేకు, ఐటీడీఏ పీవోకు క్షుణ్ణంగా వివరించారు. భవన నిర్మాణానికి అవసరమైన స్థల విస్తీర్ణం, రోగులకు అందుబాటులో ఉండే విధానం, ఆసుపత్రిలోని ఇతర విభాగాలకు అనుసంధానంగా ఉండే అంశాలను వారికి వివరించారు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న వైద్య సదుపాయాలు, రోగుల రద్దీ, భవిష్యత్తులో అవసరమయ్యే అదనపు మౌలిక వసతులపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. భద్రాచలం కేవలం ఒక నియోజకవర్గ కేంద్రం మాత్రమే కాకుండా నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంతాలకు చెందిన అనేక గ్రామాల ప్రజలు వైద్య చికిత్సల కోసం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల నుంచి గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు, ప్రమాద బాధితులు, పేద కుటుంబాలకు చెందిన రోగులు వైద్యం కోసం ఇక్కడికి వస్తుంటారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్రా రాము, భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ 12వ వార్డు సభ్యులు కారం దుర్గారావు, ఏలూరి రాము, యువజన నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, వేముల అనిల్, ఆరోగ్యశ్రీ ఇన్‌చార్జ్ సుధాకర్, వైద్యులు, ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె

- నిరసనలతో వైద్య సేవలపై ప్రభావం.. పేద ప్రజలకు తప్పని ఇబ్బందులు
- ఇప్పటివరకు పట్టించుకోని ప్రజాప్రతినిధులు

నల్గొండ జిల్లా నవంబర్ 06 వుదయం ప్రతినిధి



ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. సమ్మె కారణంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృశ్యరూపంలో ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి తమ ఆవేదనను తెలియజేశారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు వైద్య ఆరోగ్య శాఖలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సమ్మె కొనసాగిస్తున్నారని ఉద్యోగులు పేర్కొన్నారు. వీరి సేవలు నిలిచిపోవడంతో పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు, ఏరియా ఆసుపత్రుల్లో వైద్య సేవలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, సామాన్య ప్రజలు వైద్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఇతర సిబ్బందిపైనా పని భారం పెరుగుతోంది. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, సమ్మెను విరమింపజేసే దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, మైక్రోబయాలజిస్ట్ ఉపేందర్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ప్రియాంక, ఎంఎల్‌హెచ్‌పీ ప్రతిభ, డాక్టర్ వెంకటేశం, డెంటల్ టెక్నీషియన్ శ్రీనివాస్, డాక్టర్ గణేష్, ఎండీ ఖలీమ్, డాక్టర్ టి.రవి తదితరులతో పాటు ఎంఎల్‌హెచ్‌పీలు, నర్సింగ్ అధికారులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఇతర ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.



రామస్వామి గుట్టలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

- 2,160 ఇండ్లతో మోడల్ కాలనీ
- త్వరలోనే ప్రారంభం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా, నవంబర్ 06
(హుజూర్ నగర్):

హుజూర్ నగర్ మండల కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మాత్యులు కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించి, పలు సూచనలు చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాల్లో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీలోని ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్లు, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభా స్థలి తదితర పనులను ఆయన పరిశీలించారు. మిగిలిపోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ జబ్బార్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా, సురక్షితంగా ప్రశాంత వాతావరణంలో దీపావళి జరుపుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- గ్రీన్ క్రాకర్స్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ భద్రతా జాగ్రత్తలు పాటించాలి
- పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఖమ్మం వుదయం బ్యూరో, నవంబర్-06:



దీపావళి పండుగను పర్యావరణహితంగా, సురక్షితంగా, సంతోషంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సందర్భంగా గ్రీన్ క్రాకర్స్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శబ్ద, వాయు కాలుష్యాన్ని తగ్గించే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బాణాసంచా కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. టపాసులు కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలని, నైలాన్, పాలిస్టర్ వంటి సింథటిక్ దుస్తులు ధరించకూడదని సూచించారు. భవనాలు, విద్యుత్ తీగలకు దూరంగా ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే బాణాసంచా కాల్చాలని, టపాసులు కాల్చే ప్రదేశంలో ముందస్తుగా ఒక బకెట్ నీరు, ఇసుక, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, ప్రమాదాలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితమైన, ఆనందకరమైన దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

ఘనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా జన్మదిన వేడుకలు

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 6.



జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ శ్రీ మహ్మద్ ఖాదర్ బాబా జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో చైర్మన్ శ్రీ మహ్మద్ ఖాదర్ బాబా గారు కేక్ కట్ చేయగా, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, మాజీ కార్పొరేటర్లు, ఇతర ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి, గ్రంథాలయాల బలోపేతానికి, పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. గ్రంథాలయాలు విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు విజ్ఞానాన్ని అందించడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరమైన కేంద్రాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. పద్మజ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె.వి.ఎస్.ఎల్.ఎన్. రాజు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు శ్రీ ఎం.డి. ఇమామ్, శ్రీ కె. నరసింహారావు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొని చైర్మన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ నిరాధార ఆరోపణలు

ఓటర్ల జాబితా సవరణపై బురదజల్లే ప్రయత్నం సరికాదు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరాధార ఆరోపణలు సరికావని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం కొత్తగూడెంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలోని బోగస్ ఓట్లను తొలగించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియ పారదర్శకంగా సాగుతోందన్నారు. ఈ ప్రక్రియను చూసి కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన మొదలైందని విమర్శించారు. గతంలో జరిగిన అక్రమాలు, బోగస్ ఓట్లు బయటపడతాయనే భయంతోనే అసత్య ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు రాజ్యాంగ వ్యవస్థలు బాగున్నాయని, ఓటమి ఎదురైనప్పుడు ఎన్నికల సంఘం, ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని మండిపడ్డారు. మైండ్ గేమ్‌లతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని, రాజ్యాంగ వ్యవస్థల విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు తమ ఆరోపణలపై నిజంగా నమ్మకం ఉంటే తగిన ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సవాల్ విసిరారు. ఎక్కడ అక్రమాలు జరిగాయో ఆధారాలతో నిరూపించాలని, లేనిపక్షంలో ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలు, గందరగోళ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. క్షేత్రస్థాయిలో బీజేపీ శ్రేణులు ప్రతి గడపకూ వెళ్లి కాంగ్రెస్ ప్రచారంలోని వాస్తవాలను ప్రజలకు వివరిస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరికి నిరసనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు నవీన్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు మోహన్ కృష్ణ, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కోల హరీష్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఎస్సీ మోర్చా కార్యదర్శి మహంకాళి శంకర్, సబ్బాని రాజేష్, లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి పవన్, ముకుంద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తూకంలో మోసాలకు చెక్.. 6 కేసులు నమోదు!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)



వినియోగదారులకు సరుకులను నిర్ణీత తూకం కంటే తక్కువగా విక్రయిస్తూ మోసాలకు పాల్పడే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి కూచన మనోహర్ హెచ్చరించారు. సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని బాబు క్యాంప్, పెద్దబజార్ ప్రాంతాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు బియ్యం దుకాణాలు, కిరాణా, జనరల్ స్టోర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 26 కిలోలుగా పేర్కొన్న బియ్యం బస్తాలను తూకం వేయగా, వాటిలో కేవలం 25 కిలోల బియ్యం మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా సరుకులు విక్రయిస్తున్న వ్యాపారులపై ప్యాకేజ్డ్ కమోడిటీస్ నిబంధనల ప్రకారం మొత్తం ఆరు కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా కూచన మనోహర్ మాట్లాడుతూ ప్రతి వ్యాపారి ప్యాకింగ్ చేసిన సరుకులపై నికర బరువును స్పష్టంగా ముద్రించాలని, ప్రకటించిన బరువుకు అనుగుణంగానే వినియోగదారులకు సరుకులు విక్రయించాలని సూచించారు. బస్తాలు, ప్యాకెట్లపై పేర్కొన్న బరువు కంటే తక్కువగా సరుకులు విక్రయించినా, తూనికలు, కొలతల నిబంధనలను ఉల్లంఘించినా సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వ్యాపారులు నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా వ్యాపారం నిర్వహించాలని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి కూచన మనోహర్ వెల్లడించారు.

మూడేళ్లుగా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ లేదు

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- రైతాంగాన్ని ఆదుకోవాలి.. నిధులు విడుదల చేయాలి
- శివనన్నగూడెం పూర్తి చేసి మునుగోడును సస్యశ్యామలం చేయాలి

గట్టుప్పల్, నవంబర్ 6(వుదయం)



రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని, నిరుద్యోగ యువత పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మండిపడ్డారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన మండల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

అభివృద్ధి పనులకు నిధుల కొరత

కాంట్రాక్టర్లకు పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు స్తంభించిపోయాయని ఎమ్మెల్సీ ఆరోపించారు. ముఖ్యంగా డబుల్ రోడ్ల నిర్మాణ పనులు నిధుల కొరతతో నత్తనడకన సాగుతున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

రైతాంగ సమస్యలు & ప్రాజెక్టులు

గత అసెంబ్లీ సమావేశాల్లో రైతుల సమస్యలపై మాట్లాడిన విషయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు వస్తే పరిస్థితులు ఎలా ఉండేవో, ఇప్పుడు ఎలా మారాయో వివరించారు. రైతులకు అవసరమైన వేళ పనిముట్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక మునుగోడు ప్రాంతంలో కరువు తీవ్రత పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రానికి నిధులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శివనన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి మునుగోడు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలు – అధికారుల బాధ్యత

వివిధ శాఖల అధికారులు సభలో తాము చేసిన పనుల పురోగతిని వివరించగా, ఎమ్మెల్సీ అందులోని లోపాలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి వెసులుబాటుకు అనుగుణంగా సేవలందించాలని సూచించారు. గట్టుప్పల్ ప్రాంతంలో అధిక సంఖ్యలో ఉన్న చేనేత కార్మికుల సమస్యలపై కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

సౌకర్యాల కల్పనకు డిమాండ్

మండలంలో తీవ్రమైన పోలీస్ సిబ్బంది కొరత ఉందని, తక్షణమే కొత్త నియామకాలు చేపట్టి అవసరమైనంత మంది సిబ్బందిని కేటాయించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి దృష్ట్యా ప్రజలంతా నీటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలానికి ఇప్పటికీ పూర్తిస్థాయిలో సొంత ప్రభుత్వ కార్యాలయ భవనాలు లేకపోవడం ఇబ్బందికరంగా ఉందని, తక్షణమే సొంత భవనాలను మంజూరు చేసి పరిపాలనా సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రాములు, స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్, ఎంపీడీఓ హిమ బిందు, గ్రామ సర్పంచులు నామని జగన్నాథం, రామయ్య, చందా శ్రీలత వెంకటేశం, రావుల స్వప్న రమేష్, పంకేర్ల ప్రభాకర్, మెరుగు పార్వతమ్మ శ్రీను,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులోకి..

యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి



తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 27 వ తేదీ వరకు 4 ప్రత్యేక ప్యాకేజీలను " భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు " ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు IRCTC టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

ప్యాకేజీ వివరాలు:

1. సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (SCZBG68) : ఉజ్జయిని (మహాకాళేశ్వర్ & ఓంకారేశ్వర్) ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్ (సోమనాథ్), పూణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఛత్రపతి సంభాజీనగర్ (గ్రిష్ణేశర్). ఈ యాత్ర నవంబర్ 10వ తేదీన ప్రారంభమై 20 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 18,000/- 3 ఏసీ ధర 27,400/- 2 ఏసీ ధర 35,500/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్దేడ్ నాందేడ్, పూర్ణ మీదుగా వెళ్తుంది.

2. దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో (SCZBG69): (తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, చిదంబరం,త్రిచి, తంజావూరు) ఈ యాత్ర నవంబర్ 23వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 1వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 15,800/- 3 ఏసీ ధర 23,200/- 2 ఏసీ ధర 29,600/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై చర్లపల్లి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది.

3. అయోధ్య–కాశీ: బైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర (SCZBG70): పూరి కోణార్క్–బైద్యనాథ్ ధామ్ – వారణాసి అయోధ్య ప్రయాగరాజ్. ఈ యాత్ర డిసెంబర్ 5వ తేదీన ప్రారంభమై 14 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 17,000/-3 ఏసీ ధర 26,400/- 2 ఏసీ ధర 34,400/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై చర్లపల్లి, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని,దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది.

4. సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (SCZBG71): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ & ఓంకారేశ్వర్) ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్ (సోమనాథ్), పూణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఛత్రపతి సంభాజీనగర్ (గ్రిష్ణేశర్). ఈ యాత్ర డిసెంబర్ 17వ తేదీన ప్రారంభమై 27 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 18,000/- 3 ఏసీ ధర 27,400/- 2 ఏసీ ధర 35,500/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్దేడ్ నాందేడ్, పూర్ణ మీదుగా వెళ్తుంది.

సౌకర్యాలు:

రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్ర భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, ప్రయాణ బీమా అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030744, 9281030734, 9281030727, 9281030759 లకు సంప్రదించాలని. మరిన్ని వివరాలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో irctc టూరిజం మానిటర్స్ నరేష్ బాబు ఓర్సు, ప్రశాంత్ ,Jayanth, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి



తుడుందెబ్బ నూతన రాష్ట్ర కార్యదర్శి కాపుల నాగరాజుకు ఘన సన్మానం

చర్ల, నవంబర్ 6: (వుదయం ప్రతినిధి)

ఆదివాసీల హక్కులు, రిజర్వేషన్లు, చట్టాల పరిరక్షణ కోసం ఆదివాసీ సమాజం ఐక్యంగా ఉద్యమించాలని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు చర్ల మండలంలోని అన్ని గూడెంల నుంచి ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. శుక్రవారం చర్ల మండలం కేశవపురం గ్రామంలో స్వర్గీయ కొమరం భీమ్ విగ్రహం వద్ద తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షుడు తుర్రం ఆదినారాయణ ఆధ్వర్యంలో మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన కాపుల నాగరాజుకు మండల కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీల జీవనాధారమైన భూములు, అటవీ సంపద, సహజ వనరులు అన్యాక్రాంతమవుతున్నా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆదివాసీల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని అన్నారు. ఆదివాసీల హక్కులు, రిజర్వేషన్లు, చట్టాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ భారీ బహిరంగ సభ ఆదివాసీ సమాజ ఐక్యతను, పోరాట పటిమను ప్రభుత్వానికి చాటిచెప్పే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ చర్ల మండల అధ్యక్షుడు పూనెం రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కోరం బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, ఆర్గనైజేషన్ సెక్రటరీ మోడెం సాగర్, కార్యదర్శులు పూనెం రాంబాబు, అలెం కిషోర్, కోశాధికారి సోడి రవీంద్ర, సోషల్ మీడియా ఇన్‌చార్జి కోరం వేణు, చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, కేశవపురం సర్పంచ్ కాపుల శారద, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, దేవరపల్లి సర్పంచ్ తెల్లం సుజాత, తేగడ సర్పంచ్ మురళీకృష్ణ, కొత్తపల్లి సర్పంచ్ ఉప్పట్ల నాగలక్ష్మి , గొమ్ముగూడెం సర్పంచ్ పోడెం రమాదేవి, గొంపల్లి సర్పంచ్ అశోక్, నాయకపోడు సంఘం మండల అధ్యక్షుడు వంటకాల మహేష్, నాయకపోడు సీనియర్ నాయకుడు నీలం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఆధునిక యంత్రాలు పంపిణీ

నాబార్డ్ సహకారంతో 20 మంది చేనేత కార్మికులకు లబ్ధి

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ 06 వుదయం ప్రతినిధి

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం పెంపొందించడమే లక్ష్యంగా నాబార్డ్ ఆర్థిక సహకారంతో చేపట్టిన సిరిపురం ఇక్కత్ హ్యాండ్లూమ్ వీవర్స్ క్లస్టర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెల్లంకిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పైలట్ ప్రాజెక్టులో భాగంగా వెల్లంకి గ్రామానికి చెందిన 8 మంది, సిరిపురం గ్రామానికి చెందిన 8 మంది, బోగారం గ్రామానికి చెందిన నలుగురు చేనేత కార్మికులు కలిపి మొత్తం 20 మంది లబ్ధిదారులకు 20 స్టాండ్ మగ్గాలు, మూడు వార్ప్ మిషన్లు, మూడు ఆసు మిషన్లను మూడు గ్రామాలకు పంపిణీ చేశారు. అనంతరం నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్ యంత్రాలను సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. క్లస్టర్‌లోని సభ్యులందరూ కలిసి మ్యాక్స్ సొసైటీగా ఏర్పాటు చేసుకుంటే మరిన్ని ప్రభుత్వ, ఆర్థిక సహకార అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని సూచించారు. చేనేత కార్మికులు సంఘటితంగా ముందుకు సాగుతూ తమ వృత్తి ద్వారా మెరుగైన ఆదాయం పొందాలని ఆకాంక్షించారు. అలాగే



బ్యాంకు లింకేజీ ద్వారా తొమ్మిది మంది లబ్ధిదారులకు రూ.12 లక్షల రుణాలను అందించడం జరిగింది. ఆధునిక యంత్రాలు, బ్యాంకు రుణాల ద్వారా చేనేత కార్మికుల ఉత్పత్తి సామర్థ్యం పెరిగి ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ యాదాద్రి భువనగిరి జిల్లా డీడీఎం



ఝాన్సీరాణి, అసిస్టెంట్ మేనేజర్ రణదీప్, తెలంగాణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, షార్ప్ సంస్థ సీఈఓ కూరెళ్ల నరసింహాచారి, ప్రోగ్రాం మేనేజర్ పి. నరసింహాచారి, ఫెసిలిటేటర్ అంకం నాగరాజు, కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

యాసంగి సీజన్‌లో వరి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

వేములపల్లి మండల వ్యవసాయ అధికారి ఆర్.కిషోర్ నాయక్

వేములపల్లి నవంబర్ 11 (వుదయం)



మండలంలోని విలేకరుల సమావేశంలో వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల వల్ల రానున్న రోజుల్లో తలెత్తే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, తక్కువ వర్షపాతం భూగర్భ జల మట్టాలు పడిపోతుండడం వల్ల యాసంగిలో వరి సాగు చేపట్టవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.వరి విత్తనాలను విక్రయించరాదని డీలర్లకు స్పష్టం చేశారు. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ దిగుబడినిచ్చే పెసర, మినుము, అలసందలు, శెనగ, నువ్వులు వంటి ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. రైతులు వరి కోతల అనంతరం వరి కొయ్యలను కాల్చకూడదని, దాని వల్ల మట్టిలో ఉండే సూక్ష్మజీవులు చనిపోయి పోషకాలు మొక్కకు అందకుండా ఉంటుందని, మిత్ర పురుగులు కూడా చనిపోతాయని పర్యావరణ కాలుష్యంతో పాటు భూసారం తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఎవరైనా వరి కొయ్యలను నిప్పు పెట్టిన యెడల ఫైన్ వేయబడుతుందని హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఈ విషయం పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం 100 కేజీల పెసర విత్తనాలను మండలంలోని రైతులకు సరఫరా చేసినట్టు, ఇంకా 100 కేజీల పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, పెసర, మినుము విత్తనాలు తొందర్లోనే అందుబాటులో రానున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారులతో పాటు, వ్యవసాయ విస్తరణ అధికారులు షఫీ, రమేష్, స్నేహలత పాల్గొన్నారు.

స్వేరోలు బలమైన ఆర్థిక శక్తిగా ఎదగాలి

- చివరి శ్వాస వరకు పేద వర్గాల కోసమే కృషి చేస్తా
- స్వేరోస్"భీమ్ హౌస్" శంకుస్థాపన చేసిన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

చిలుకూరు నవంబర్ 06:(వుదయం)



మండలం కేంద్రంలోని జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలో స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో, ఇటీవల మరణించిన స్వేరోస్ కందుకూరి గురువయ్య కుటుంబానికి వారి పిల్లల కోసం నిర్మించనున్న "భీమ్ హౌస్" స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం "భీమ్ హౌస్ " శంకుస్థాపన చేశారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన సామాగ్రి మొత్తం స్వేరో నాయకులు విరాళంగా ప్రకటించారు,ఈ సందర్భంగా, స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ, స్వేరో ఎప్పుడూ ఒంటరి కాదని మరణించిన స్వేరో కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు, గ్రామాల్లోకి గంజాయి డ్రగ్స్ రానివద్దన్నారు, రాష్ట్రంలో జరుగుతున్న దాడులు హత్యలు మెజార్టీగా గంజాయి డ్రగ్స్ కి బానిసలుగా మారిన వారే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని తెలిపారు, మద్యం ధూమపానం వంటివి మన ఇళ్లకు రావద్దని కేవలం చదువును మాత్రమే రానివ్వాలని స్పష్టం చేశారు , స్వేరోయిజం కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల కోసం పోరాడుతుందన్నారు, స్వేరో కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటామని స్వేరోల డీఎన్ఏ ఒకటేనని సృష్టించేశారు, పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఇటువంటి కార్య క్రమాలు, చేపడుతున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని వీరయ్య, జిల్లా అధ్యక్షుడు పిడమర్తి దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి శివకృష్ణ, జిల్లా ఈసీ మెంబర్ కందుకూరి ఉపేందర్, సైదులు, నర్రిర్మల, మల్లెపంగు శోభన్, ముదిగొండ సూరి, నందిగామ గోవింద్, జ్యోతి రాణి, పేరమల్లె సునీత శివకృష్ణ, పుల్లయ్య, సరిత, విజయనిర్మల, పిడమర్తి గాంధీ,స్వేరోస్ కుటుంబ సభ్యులు ఆర్.ఎస్.పి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కులాన్ని బీసీ-ఏలో చేర్చొద్దు

ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ దివాకర్ టిఎస్ కు వినతిపత్రం

మధిర, నవంబర్,6, వుదయం, ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ కులాన్ని బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే పునఃపరిశీలించి,విరమించుకోవాలని జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేసింది. ముదిరాజ్ కులాన్ని బీసీ–ఏలో చేర్చడం వల్ల ఇప్పటికే ఆ కేటగిరీలో ఉన్న 57 వెనుకబడిన కులాల రిజర్వేషన్ ప్రయోజనాలు,సామాజిక న్యాయం పై ప్రభావం పడే అవకాశం ఉందని సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు నాయి బ్రాహ్మణ సేవ సంఘం పిలుపులో భాగంగా శుక్రవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. బీసీ–ఏ కేటగిరీలో ఇప్పటికే అనేక చిన్న, అత్యంత వెనుకబడిన కులాలు రిజర్వేషన్ ప్రయోజనాలపై ఆధారపడి విద్య, ఉద్యోగ, సామాజిక రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తున్నారని అలాంటి పరిస్థితుల్లో మరో కులాన్ని ఈ కేటగిరీలో చేర్చడం వల్ల ఆయా కులాలకు అందాల్సిన అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, మా సామాజిక న్యాయానికి విఘాతం కలగకుండా నిర్ణయం తీసుకోవాలని కోరారు. తమ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తూముల నాగభూషణం,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సత్యనారాయణ,జిల్లా గౌరవ అధ్యక్షులు ఆలేటి వెంకటప్పయ, జిల్లా గౌరవ సలహాదారులు లింగంపల్లి అప్పారావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల జంపన్న రాష్ట్ర కమిటీ సభ్యులు ఓగిరాల వాసు నగర అధ్యక్షులు సింగారపు చంద్రమౌళి నగర గౌరవ సలహాదారులు రాసమల్ల నరసింహారావు, సూత్రాల శ్రీనివాసరావు స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపూడి ఉపేందర్ యువ నాయకులు భూపతి, కనకయ్య కూసుమంచి మండల నాయకులు జంపాల రమేష్, రాజు నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

మృతురాలి కుటుంబాని పరామర్శించిన మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

చిలుకూరు నవంబర్ 06:(వుదయం)



మండల కేంద్రానికి చెందిన అమరగాని లక్ష్మయ్య భార్య వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం మృతురాలి నివాసానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు జానకి రామాచారి, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, అంబాల వెంకటి,అలస కాని జనార్దన్,బెల్లంకొండ వేలాద్రి, అమర గాని కాశయ్య, అమరావరపు శ్రీను, వెంకన్న శీను, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యల్ని పరిష్కరించాలని మోడల్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో MSJAC రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సిలువేరు మహేష్, JAC నాయకులు కావాలి కార్తీక్, శివ ప్రసాద్, బోడిగ మధు, రోజా,శివరాం రెడ్డి ,నవనీత, సతీశ్, నవీన్, సుకన్య, భూపాలరెడ్డి లు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చిలుకూరు నవంబర్ 06:(వుదయం)



చిలుకూరు గ్రామ శివారు లోని కవిత కాలేజీ స మీప ంలో గురు వారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తెల్ల గొర్ల బ్రహ్మం, (28) తండ్రి వెంకటేశ్వర్లు, కులం యాదవ్ మృతి చెందాడు. వివరాలకు వెళితే ఎన్టీఆర్ జిల్లా అనుమంచిపల్లికి చెందిన బ్రహ్మం తన ద్విచక్ర వాహనంపై తన అత్తగారి గ్రామమైన మాధవరాని గూడెంకు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం అతని ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది,ఈ ప్రమాదంలో తెల్లగొర్ల బ్రహ్మం తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు చిలుకూ రు ఏఎస్ఐ కే. పోతులూరాచారి, తెలిపా రు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని గుర్తించేందుకు విచా రణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.



అనుమతులు లేని ప్రీకాస్ట్ నిర్మాణాలు నిలిపివేయాలి

మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్

కొండమల్లేపల్లి, నవంబర్ 6 (వుదయం):

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొలుముంతల పహాడ్ గ్రామపంచాయతీలోని సర్వే నంబర్ 185 లో గల వెంచర్ లో చేపడుతున్న ప్రీకాస్ట్ నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని గ్రామ పంచాయతీ సూచనల మేరకు మండల రెవెన్యూ అధికారి ఓర్సు శ్రీనివాస్ వెంచర్ ను సందర్శించి ఆ వెంచర్ లో సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే ప్రీకాస్ట్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు గ్రామ పంచాయతీ దృష్టికి వచ్చిందని ఆ వెంచర్ నిర్వహకుడు అడపాల శ్రీధర్ నిబంధనల ప్రకారం అనుమతులు పొందే వరకు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని సంబంధిత వెంచర్ నిర్వాహకులకు సూచించారు. అనుమతులు పొందిన తర్వాతే పనులు ప్రారంభించాలని అనుమతులు లేకుండా పనులు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ శ్రీనివాస్ వెంచర్ నిర్వాహకులకు హెచ్చరించారు. నిబంధనలు పాటించి రెవెన్యూ పూర్తి అనుమతులు పొందాకే పనులు ప్రారంభించాలని వారు పేర్కొన్నారు.

2026 సంవత్సరపు అధ్యక్షులందరికీ ముఖ్య విజ్ఞప్తి

నవంబర్ 15లోపు 1010 ఫారమ్‌ల సమర్పణ తప్పనిసరి

ఉమ్మడి ఖమ్మం జిల్లా అండ్ భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ 6/11/26 వుదయం



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా V106A పరిధిలోని 2026 సంవత్సరపు అధ్యక్షులందరికీ ముఖ్యమైన విజ్ఞప్తి. 2027 సంవత్సరానికి సంబంధించి ప్రతి క్లబ్‌లో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా క్లబ్‌కు సంబంధించిన 2027 సంవత్సరపు PSTలను (ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్) ఎన్నుకొని, వారి వివరాలతో కూడిన 1010 ఫారమ్‌ను 2026 నవంబర్ 15వ తేదీలోపు 2027 సంవత్సరపు గవర్నర్ గారికి అందజేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమాన్ని ప్రతి క్లబ్ అధ్యక్షుడు ఒక ముఖ్యమైన బాధ్యతగా భావించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. నవంబర్ 15వ తేదీలోపు 1010 ఫారమ్‌లను సమర్పించి, నూతన PSTల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసిన 2026 సంవత్సరపు అధ్యక్షులకు ప్రత్యేకమైన మంచి బహుమతిని అందజేయడం జరుగుతుంది. ప్రస్తుత సంవత్సరంలో క్లబ్ బాధ్యతలను నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేసిన అధ్యక్షుల సేవలను గుర్తించి, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక బహుమతిని అందించనున్నారు. అదేవిధంగా 2027 సంవత్సరానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు కూడా ప్రత్యేక గుర్తింపు, గౌరవం కల్పించనున్నారు. ప్రతి నూతన అధ్యక్షుడి పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన పర్సనలైజ్డ్ లాపెల్ పిన్‌ను 2027 సంవత్సరపు గవర్నర్ V.N. గోల్డెన్ స్టార్ KCGF ధారా మల్లికార్జున్ అన్నగారి చేతుల మీదుగా అందుకునే అరుదైన అవకాశం కల్పించబడుతుంది. ఈ పిన్ నూతన అధ్యక్షులకు వారి పదవీకాలంలో ఒక ప్రత్యేక జ్ఞాపకంగా, సంస్థలో వారి నాయకత్వ బాధ్యతకు గుర్తుగా నిలిచిపోనుంది. ఒకవైపు 2026 అధ్యక్షులకు వారి సేవలకు గుర్తింపుగా ప్రత్యేక బహుమతి, మరోవైపు 2027 నూతన అధ్యక్షులకు వారి పేరుతో ప్రత్యేక లాపెల్ పిన్ అందించడం ద్వారా ప్రస్తుత నాయకత్వాన్ని గౌరవిస్తూ, భవిష్యత్తు నాయ క త్వాన్ని ప్రోత్సహించే మంచి కార్యక్రమంగా ఇది నిలవనుంది. కావున జిల్లా V106A పరిధిలోని ప్రతి క్లబ్ 2026 అధ్యక్షులు ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, తమ క్లబ్ సభ్యులతో చర్చించి 2027 సంవత్సరపు PSTలను వెంటనే ఎన్నుకోవాలని, అవసరమైన 1010 ఫారమ్‌ను ఎటువంటి ఆలస్యం లేకుండా నవంబర్ 15వ తేదీలోపు 2027 గవర్నర్ గారికి అందజేయాలని మనవి చేస్తున్నాము. చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి ఫారమ్‌లను సమర్పించడం ద్వారా ప్రతి క్లబ్ ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ప్రతి అధ్యక్షుడు తన క్లబ్‌లోని సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ నూతన కార్యవర్గ ఎంపికను పూర్తి చేసి, 1010 ఫారమ్‌ల సమర్పణలో చొరవ చూపించాలని కోరుతున్నాము. మన జిల్లా V106A మరిన్ని విజయాలు సాధించాలంటే ప్రతి క్లబ్ సహకారం, ప్రతి అధ్యక్షుడి చొరవ, ప్రతి నూతన కార్యవర్గం అంకితభావం ఎంతో అవసరం. కాబట్టి 2026 అధ్యక్షులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రత్యేక బహుమతిని అందుకోవడంతో పాటు, 2027 నూతన అధ్యక్షులు తమ పేరుతో ప్రత్యేక లాపెల్ పిన్‌ను 2027 గవర్నర్ V.N. గోల్డెన్ స్టార్ KCGF ధారా మల్లికార్జున్ అన్నగారి చేతుల మీదుగా స్వీకరించే గౌరవాన్ని పొందాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రతి క్లబ్ చురుకుగా పాల్గొని నిర్ణీత గడువులోగా 1010 ఫారమ్‌లను సమర్పించి జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

విద్యార్థుల భవిష్యత్తుకు దాతల చేయూత



చర్ల, నవంబర్ 6: (వుదయం ప్రతినిధి)

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ తమలోని ప్రతిభా సామర్థ్యాలను పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చర్ల హనుమాన్ జ్యూయలరీస్ యజమాని తంగిళ్లపల్లి లక్ష్మణాచారి సూచించారు. విద్యతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని చర్లలోని వనవాసీ శబరి బాలికా నిలయం, కొమరం భీమ్ విద్యార్థి నిలయానికి 50 కేజీల బియ్యం, 45 వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా శబరి బాలికా నిలయం కార్యదర్శి బందా స్వరూపారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దేశించి లక్ష్మణాచారి మాట్లాడారు. విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, దాతల సహకారంతో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్న నిలయ కమిటీ సభ్యుల సేవలను ఆయన అభినందించారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని సూచించారు. విద్యతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, సంస్కారం కూడా జీవితంలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వనవాసీ విద్యార్థుల క్రమశిక్షణ, సంస్కారవంతమైన ప్రవర్తన, శ్లోకాలను అద్భుతంగా పఠించే విధానం దాతలను ఆకట్టుకుంటున్నాయని అన్నారు. అందుకే పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. దాతలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యార్థులు చదువుల్లో మరింత ప్రతిభ కనబరచాలని కోరారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, కొమరం భీమ్ నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటీ సభ్యులు పోలిన రమాదేవి, సుజాత, నిలయ ప్రముఖ్ వరలక్ష్మి , లక్ష్మణాచారి మిత్రులు ముదిగొండ సతీష్, కొండేటి చంద్రశేఖర్, కొట్ర సంపత్ కుమార్, చల్లా పవన్, ముత్యాల సతీష్, చింతల శ్రీనివాస్, బత్తుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

షేర్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సు



మధిర, నవంబర్,6, వుదయం, ప్రతినిధి:

షేర్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం మరియు ఆరోగ్య సమస్యలు అనే అంశంపై జాతీయ సామాజిక రక్షణ సంస్థ వారి సహకారంతో అవగాహనా కార్యక్రమంను షేర్ సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సైక్రియాటిస్ట్ డాక్టర్ ప్రాణహితరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరికి అవగాహనా అవసరం అని మనకు జన్మనిచ్చిన తల్లి తండ్రులను గౌరవిస్తూ మరియు మన పిల్లల పట్ల జాగురుకతతో ఉండాలని తెలిపారు. రిసోర్స్‌పర్సన్ హనుమంతరావు అవగాహనా కల్పిస్తూ మత్తు పదార్ధలకు అలవాటు పడిన వారికీ కలిగే భ్రమలు ఏవిధంగా ఉంటాయే తెలిపారు. సైకాలజిస్ట్ పురుషోతంరెడ్డి మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల రవాణా, నిల్వ, విక్రయం, వినియోగం వంటి నేరాలకు నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం1985 (NDPS Act, 1985) ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాధిత తల్లితండ్రులు సిబ్బంది పాల్గొన్నారు

భద్రాచలం మార్కెట్ యార్డులో ఆధునిక హంగులతో మోడల్ మార్కెట్ నిర్మాణానికి స్థల పరిశీలన



ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు

భద్రాచలం 06 నవంబర్ 26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం పట్టణంతో పాటు పరిసర మండలాలు, మారుమూల గిరిజన గ్రామాల్లో వ్యవసాయాన్ని ప్రధాన జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న రైతులకు మరింత ఆర్థిక ప్రయోజనం కల్పించడంతో పాటు వారు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. భద్రాచలం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఆధునిక సౌకర్యాలతో కూడిన మోడల్ మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో రైతులకు, వ్యాపారులకు, కొనుగోలుదారులకు అనుకూలంగా అన్ని రకాల మౌలిక వసతులతో మోడల్ మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తయితే భద్రాచలం ప్రాంత రైతులకు తమ పంటలను నేరుగా విక్రయించుకునేందుకు మంచి వేదిక అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం భద్రాచలం పట్టణంలోని మార్కెట్ యార్డులో మోడల్ మార్కెట్ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మార్కెట్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించడంతో పాటు మార్కెట్ ఏర్పాటు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు, భవిష్యత్తులో మార్కెట్ నిర్వహణకు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. భద్రాచలం చుట్టుపక్కల గ్రామాల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీవో బి. రాహుల్ కోరారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని రైతుల అభ్యున్నతికి, వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పంటలు సాగు చేస్తున్నప్పటికీ, పండించిన పంటలను విక్రయించుకునే సమయంలో సరైన మార్కెటింగ్ సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో భద్రాచలం మార్కెట్ యార్డులో మోడల్ మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. కోటి నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మార్కెట్ యార్డులో అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలంలో పూర్తిస్థాయి హంగులతో మోడల్ మార్కెట్ నిర్మాణాన్ని త్వరలో చేపడతామని ఎమ్మెల్యే వెల్లడించారు. రైతులు తమ శ్రమకు తగిన ప్రతిఫలం పొందడంతో పాటు కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరుచుకునేందుకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాచలం మార్కెట్ యార్డులో నిర్మించనున్న మోడల్ మార్కెట్ రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి, స్థానిక వ్యాపార కార్యకలాపాల విస్తరణకు ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ. కోటి నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణం త్వరలో కార్యరూపం దాల్చితే భద్రాచలం పరిసర ప్రాంతాల రైతులకు ఎంతో మేలు చేకూరనుంది. రైతులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ఆకాంక్షించారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో మధుకర్, డీఈ విజయ్, టీపీ శ్రీనివాస్, ఈవో జీపీ శ్రీనివాసరావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడువు లోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్
- బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని రాత్రింబవళ్లు శ్రమించి రక్షించిన ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను అభినందించిన సీఎస్ సంజయ్ జాజు
- వేసవి కాలం ముగిసే వరకు త్రాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత
- విద్యా శాఖ పని తీరు, ఇందిరమ్మ ఇండ్లు , త్రాగు నీటి సరఫరా తదితర అంశాలపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, వుదయం బ్యూరో నవంబర్- 06:

ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ తో కలిసి ఐడీఓసీ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. త్రాగునీటి సరఫరా, పీఎంశ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ నిధుల వినియోగం, ఇందిరమ్మ ఇళ్లు, వీబీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రైవేట్ బోర్‌వెల్స్ ను వినియోగించుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం, కొత్త బోర్లను ఏర్పాటు చేయడం వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పనులను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో డీపీఓ, మిషన్ భగీరథ ఈఈ, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులతో వారం వారీగా సమీక్ష కమిటీని ఏర్పాటు చేయాలని, మండల స్థాయి కమిటీలను నవంబర్ నెలాఖరులోగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చేతి పంపులు, బోరు పంపులు, బావుల మరమ్మతులను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి త్రాగునీటికి సంబంధించిన సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ వాల్వుల ద్వారా నీటి వృథాను అరికట్టడంతో పాటు అక్రమ నీటి కనెక్షన్లను నివారించాలని సూచించారు.

పీఎం శ్రీ, సమగ్ర శిక్షా అభియాన్ నిధుల వినియోగం:

పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, మరమ్మతులు తదితర మౌళిక వసతుల పనులను ప్రాధాన్యతతో చేపట్టాలన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ 2026–27 సంవత్సరానికి సంబంధించిన నిధులను కూడా పూర్తిగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఈ నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్షిస్తున్నందున, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటి పురోగతిని సీఎం డ్యాష్‌బోర్డులో నమోదు చేయాలని, నిధుల వినియోగంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించాలన్నారు.

బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని కాపాడిన జిల్లా యంత్రాంగం పనితీరును అభినందించిన సీఎస్:

బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని రాత్రింబవళ్లు శ్రమించి, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సురక్షితంగా రక్షించడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసర, ఆందోళనకర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఖమ్మం జిల్లా కలెక్టర్ చూపిన చొరవ, నాయకత్వం అందరికీ ఆదర్శమని సీఎస్ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర సిఎస్ కు వివరిస్తూ ఖమ్మం–దేవరపల్లి జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి 98 శాతం అవార్డులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. మిగిలిన రూ.3 కోట్ల విలువైన అవార్డులకు సంబంధించి టోకెన్లు జనరేట్ అయ్యాయని, చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ సూచనల మేరకు ప్రతి అంశంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డీవో కె. శ్రీరామ్, డిపిఓ వినోద్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, జిల్లాలోని మునిసిపాలిటీ ల కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతకు ప్రోత్సాహం..

- భద్రాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్లో వ్యవసాయ డ్రోన్ శిక్షణ ప్రారంభం
- రైతులకు ఎంతో ఉపయోగకరంగా డ్రోన్ టెక్నాలజీ.. యువతకు ఉపాధి అవకాశాలు : ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాచలం 06 నవంబర్ 26 వుదయం ప్రతినిధి:



వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించి, వ్యవసాయాన్ని మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో భద్రాచలంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (YTC)లో వ్యవసాయ డ్రోన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయ రంగం అనేక ఆధునిక మార్పులకు లోనవుతున్న నేపథ్యంలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని, ఈ సాంకేతికతను రైతులకు, యువతకు పరిచయం చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడం ద్వారా రైతుల శ్రమను తగ్గించడంతో పాటు సమయం, పెట్టుబడి ఆదా చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ఎంతో ప్రయోజనకరం: వ్యవసాయ భూముల్లో పంటలకు అవసరమైన పురుగుమందులు, ద్రవరూప ఎరువులను డ్రోన్ల సహాయంతో వేగంగా, సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చని పీవో వివరించారు. సాధారణ పద్ధతుల్లో పిచికారీ చేయడానికి ఎక్కువ సమయం, శ్రమ అవసరమవుతుందని, అదే డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా పంటలపై అవసరమైన మేరకు మందులు, ఎరువులను వినియోగించేందుకు వీలవుతుందని, సరైన సాంకేతిక పద్ధతులను పాటించడం ద్వారా నీరు, మందుల వృథాను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

రైతుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత:

వ్యవసాయంలో పురుగుమందుల పిచికారీ సమయంలో రైతులు నేరుగా మందులకు గురయ్యే ప్రమాదం ఉంటుందని, డ్రోన్ల వినియోగం ద్వారా పిచికారీ సమయంలో రైతులకు మందులతో ప్రత్యక్ష సంబంధం తగ్గుతుందని తెలిపారు. దీనివల్ల రైతుల ఆరోగ్య భద్రతకు కూడా కొంతమేర రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ పనుల్లో కూలీల కొరత, పెరుగుతున్న కూలీ ఖర్చులు, సమయాభావం వంటి సమస్యలను అధిగమించడంలో ఆధునిక డ్రోన్ సాంకేతికత ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు: డ్రోన్ టెక్నాలజీ కేవలం వ్యవసాయ పనులకే పరిమితం కాకుండా భవిష్యత్తులో స్వయం ఉపాధి, సేవా రంగాల్లో కూడా అనేక అవకాశాలను కల్పించే సామర్థ్యం కలిగి ఉందని పీవో తెలిపారు. డ్రోన్ల నిర్వహణ, వాటి సాంకేతిక పనితీరు, వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా వాటిని వినియోగించే విధానాలపై శిక్షణ పొందడం ద్వారా యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు ఇలాంటి ఆధునిక శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులను తెలుసుకొని వాటికి అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు.

ఆసక్తి గల యువత పేర్లు నమోదు చేసుకోవాలి:

వ్యవసాయ డ్రోన్ టెక్నాలజీపై ఆసక్తి కలిగిన యువతీ యువకులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను నేర్చుకోవాలనుకునే అభ్యర్థులు భద్రాచలంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (YTC)ను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9441390232 నంబరును సంప్రదించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేయడం, రైతులకు ఉపయోగకరమైన నూతన పద్ధతులపై అవగాహన కల్పించడం, యువతలో నైపుణ్యాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవానికి డ్రోన్ టెక్నాలజీ ఒక ముఖ్యమైన ముందడుగు అని, రైతుల అభివృద్ధికి, యువతకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల కల్పనకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించండి!

దళారుల దోపిడీతో రైతులకు నష్టం.. సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి

ముత్తారం నవంబర్ 06(వుదయం ప్రతినిధి):



మండలంలో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను దళారుల దోపిడీ నుంచి కాపాడాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో ఖరీఫ్ పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో వ్యాపారులు గ్రామానికో ధర.. రోజుకో రేటు నిర్ణయిస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ధాన్యానికి మద్దతు ధరతో పాటు అర్హులైన రైతులకు బోనస్ చెల్లించాలని కోరారు. కొనుగోళ్లలో జాప్యం చేయకుండా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బేతుపల్లి వరదల నేపథ్యంలో ప్రజల భద్రతే ధ్యేయంగా క్షేత్రస్థాయి సేవలలో నిలిచిన కీర్తి

- కలెక్టర్ దివాకర్ టీ.ఎస్
- బాధ్యతకు, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం
- జిల్లా కలెక్టర్ సేవలకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ అర్వపల్లి నగేష్ లు ఘన సత్కారం

ఖమ్మం వుదయం బ్యూరో



అధికారం అంటే హోదా కాదు.. ప్రజల కష్టాల్లో అండగా నిలిచే బాధ్యత. ఆ బాధ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్.ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మామిడి సోమయ్య యూనియన్ (TWJF) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ అర్వపల్లి నగేష్ మరియు వారి యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతుపల్లి చెరువు ఘటన నేపథ్యంలో కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. స్వయంగా ఘటనా స్థలాన్ని సందర్శించి, గత రెండు రోజులుగా విశ్రాంతి లేకుండా భద్రతా చర్యలను పర్యవేక్షిస్తూ, సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. మరోసారి ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. "విపత్కర పరిస్థితుల్లో అధికారి స్పందించే వేగమే ప్రజలకు కొండంత భరోసా. బాధ్యతను విధిగా కాకుండా మానవత్వంతో నిర్వర్తించినప్పుడే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకోగలరు" అంటూ జర్నలిస్టులు కలెక్టర్ సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా TWJF జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. "అధికారి అంటే ఏసీ గదుల్లో కూర్చొని ఆదేశాలు జారీ చేయడం మాత్రమే కాదు.. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారి మధ్యకు వెళ్లి, వారి కన్నీళ్లకు భరోసా ఇవ్వడం. ప్రజల ప్రాణాలే పరమావధిగా భావించి క్షేత్ర స్థాయిలో పనిచేసిన కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. నిజమైన ప్రజాసేవకుడిగా నిలిచారు" అని కొనియాడారు. సన్మానానికి స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. TWJF జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని, బేతుపల్లి ఘటనను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని పటిష్టమైన భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో TWJF జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, నేషనల్ కౌన్సిల్ మెంబర్స్ ఎలుగోటి వెంకట్, కప్పల మధు, స్టేట్ కౌన్సిల్ మెంబెర్స్ బంక మన్మధరావు, మామిడాల వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల రామ్మూర్తి, చిన్నంశెట్టి రాంబాబు, పామర్తి నాగె శ్వరావు, మల్లెబోయిన, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతుగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

దమ్మపేట నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):



అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వరదల కారణంగా నష్టపోయిన వ్యవసాయ క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పంటా నష్టన్ని అంచనా వేసి బాధిత రైతులకు వెంటనే ఆర్థిక సహాయం అందజేయాలని భా.ర.స సోయం వీరభద్రం డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట వ్యాప్తంగా ఇటీవల సంభవించిన మురాసు తుపాను, భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయి రైతులు ఎంతో కష్టపడి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు వరి , మొక్కజోన్న,పత్తి, వేరుశెనగ,మురాసు తూఫాన్ కారణంగా పంటలు భారీ మొత్తం లో దెబ్బతిన దంతో రైతాంగం తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారంలో ఎలాంటి జాప్యం లేకుండా తగిన పరిహారం అందించాలని,చాలా చోట వరదలకు రోడ్లు కొట్టుకుపోవడం ములంగా రాకపోకలు నిలిచిపోయాయి అని రోడ్లు సంబంధిత శాఖ రోడ్లు మారమ్మత్తులు చేయాలని, తెలంగాణ ప్రభుత్వాన్ని సోయం వీరభద్రం డిమాండ్ చేశారు.

సూర్యాపేటలో రూ.190 కోట్లతో నూతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భవనం పరిశీలన



- జిల్లాలో విద్య, వైద్య సదుపాయాల పెంపునకు కృషి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 06, వుదయం ప్రతినిధి

సూర్యాపేటలో రూ.190 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం ఆయన నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించడంతో పాటు, రూ.1.17 కోట్ల వ్యయంతో ఎస్బిఐ, ఎల్ వోసి, కోటక్ మహీంద్రా, అక్షర ఫౌండేషన్ సౌజన్యంతో కొనుగోలు చేసిన డీజెన్ లైట్ వెంటిలేటర్లు, మైక్రోటోన్, కటరీ మెషిన్, బ్రోంకోస్కోప్, డెంటల్ చైర్, సీ–ఆర్మ్ వంటి ఆధునిక వైద్య పరికరాలను ప్రారంభించారు. అలాగే కారుణ్య నియామకాల కింద నియామక పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, 5 అంతస్తుల 1000 పడకల ఆసుపత్రి భవనాన్ని నాణ్యతతో 2–3 నెలల్లో పూర్తిచేసి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో విద్య, వైద్య మౌలిక సదుపాయాల పెంపుకు కృషి చేస్తానని, హైదరాబాద్–విజయవాడ 4 లైన్ల హైవేను 6 లైన్లుగా మంజూరు చేయించి త్వరలో పనులు ప్రారంభిస్తామని, దేవాదుల 6వ ప్యాకేజీ కింద తుంగతుర్తి నియోజకవర్గానికి రూ.1000 కోట్లు మంజూరు చేయించి సాగునీరు అందిస్తామని, పాత లిఫ్టుల పునరుద్ధరణ, కొత్త లిఫ్టుల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చామని, 80 శాతం మందికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో సూర్యాపేటను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ వేనారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత, జి జి హెచ్ సూపరిండెంట్ శ్రవణ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం రూ.700 ఇవ్వాలి

కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజు

చిలుకూరు నవంబర్ 06:(వుదయం)

మండల పరిధిలోని బేతవోలు గ్రామం లో శుక్రవారం వ్యవసాయ కూలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ. ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం 700 రూపాయలు , మరియు 50 సంవత్సరాలు దాటిన కూలీలకు 4000 రూపాయల పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, తాలూరి పెద్ద మల్లయ్య, బత్తిని పుల్లయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



యువతలో నాయకత్వ లక్షణాల పెంపునకు యూత్ పార్లమెంట్

- వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ 06, వుదయం ప్రతినిధి

యువతలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతతో పాటు దేశాభివృద్ధిపై అవగాహన పెంపొందించేందుకు జిల్లాస్థాయి విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరిచేందుకు యూత్ పార్లమెంట్ మంచి వేదికగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పార్లమెంటరీ వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యతలు, దేశ నిర్మాణంలో యువత పాత్రపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం నవంబర్ 10న ఉదయం 10 గంటలకు అరోరా యూనివర్సిటీ సెమినార్ హాల్‌లో జరగనుంది. 'నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్' అనే అంశంపై యువతీ యువకులు మూడు నిమిషాల పాటు తమ ప్రసంగాన్ని వినిపించాల్సి ఉంటుంది. 18 నుంచి 25 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనేందుకు అర్హులు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కె. ధనుంజయ, మై భారత్ యూత్ వాలంటీర్ వడ్లకొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబా కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల

సత్తుపల్లి నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)



సత్తుపల్లి పట్టణం – రాజీవ్ కాలనీ, 7వ వార్డులో.... సీనియర్ పాత్రికేయులు ఖాదర్ బాబా సతీమణి ఉషా రాణి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ..... తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. కార్యక్రమంలో దోమ ఆనంద్ బాబు చల్లగుళ్ళ కృష్ణయ్య రావి నాగేశ్వరావు వార్డ్ కౌన్సిలర్ నసీమా షరీఫ్ అబ్దుల్లా సీనియర్ జర్నలిస్టులు షైబుద్దిన్ సుధాకర్ పాషా గుంటూరు సూర్య నల్లంటి రాంబాబు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

కోహెన్స్ ఫార్మా మూసివేత దిశగా సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పోరాటం ఘన విజయం

- ఉమ్మడి పోరాట ఫలితంగానే విద్యుత్ సరఫరా నిలిపివేత
- జిల్లా కార్యదర్శులు బెజవాడ వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శివకుమార్



సూర్యాపేట, నవంబర్ 06: వుదయం ప్రతినిధి

కోహెన్స్ ఫార్మా (సువెన్ కంపెనీ) మూసివేతకు సంబంధించి వచ్చిన అధికారిక ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం 5:30 గంటలకు కంపెనీకి విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. గత మూడు రోజులుగా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలు, నిరసనల ఫలితంగానే ఈ పరిణామం చోటుచేసుకుంది. కంపెనీ సమస్యపై సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు నిరంతరం పోరాటం నిర్వహిస్తూ, ఈరోజు విద్యుత్ శాఖ ఎస్ ఈ, డి ఈ ఈ లను కలిసి సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారు. ప్రజల పక్షాన, బాధితుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సాగించిన పోరాటంలో ఇది కీలక ముందడుగు అని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు చేసే పోరాటాలు ఎప్పటికీ వృథా కావని, ఐక్య పోరాటాలతో ప్రజా సమస్యలకు పరిష్కారం సాధించవచ్చని అన్నారు. కోహెన్స్ ఫార్మా మూసివేతకు సంబంధించిన ఆదేశాలు అమలవడం కమ్యూనిస్టు పార్టీలకు ఘన విజయమని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు ఎండి పాషా, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు నాగయ్య, ఎర్ర అఖిల్, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు ధరావత్ శివరాం, 6వ వార్డు కౌన్సిలర్ తండా వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో సింధు హాస్పటల్ మెగా ఉచిత హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

సత్తుపల్లి నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)



వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామములో రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథ రెడ్డి ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అదేవిధంగా కార్డియాలజిస్టు డాక్టర్ శ్రావణ్, టుడి ఈకో టెక్నీషియన్ ఉమా గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్ విజయ్ కుమార్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కందుకూరు సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ గొర్ల ప్రభాకర్ రెడ్డి సొసైటీ చైర్మన్ కూరపాటి శ్రీనివాసరావు నాని నియోజకవర్గ సీనియర్ నాయకులు, చల్లగుళ్ళ నరసింహారావు పుచ్చకాయల శంకర్ రెడ్డి దొడ్డ వెంకట కృష్ణారెడ్డి వేంసూర్ తాసిల్దార్ మాణిక్ రావు ఎంపీడీవో కావ్య ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి మరియన్న తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే ఓటు విలువ తెలుసుకోవాలి!

జెడ్పీహెచ్ఎస్ అడవిశ్రీపారాంపూర్‌లో వ్యాసరచన,క్విజ్ పోటీలు.. పాల్గొన్న తహసీల్దార్ అంజయ్య

ముత్తారం నవంబర్ 06(వుదయం ప్రతినిధి):



ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముత్తారం తహసీల్దార్ అంజయ్య అన్నారు.నేటి విద్యార్థులే రేపటి ఓటర్లని, పాఠశాల స్థాయి నుంచే ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.మండలంలోని ZPHS అడవిశ్రీపారాంపూర్ పాఠశాలలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (ELC) ఆధ్వర్యంలో 9,10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇరుగురాళ్ల ఓదెలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తహసీల్దార్ అంజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని,దాని ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో మంచి సమాజం, సమర్థవంతమైన పాలన ఏర్పడాలంటే పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకుని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల మండల పలు గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మండలంలోని రైతుల సౌకర్యార్థం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి పండుగ వాతావరణంలా ప్రారంభించారు ఈ సందర్భంగా మండలంలోని ధర్మారం అయిలాపూర్ వెంకటాపూర్ మోహన్ రావు పేట చిన్నమెట్పల్లి కల్లూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆరు ధాన్యం కొనుగోలు శుక్రవారం కేంద్రాలను ప్రారంభించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు రైతుల సంక్షేమం వారి పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలు పని చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ దోద రంజిత్ రెడ్డి అయిలాపూర్ గ్రామ సర్పంచ్ ధ్యావనపెల్లి రామకృష్ణ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ధ్యాగ గంగాధర్ మోహన్ రావు పేట గ్రామ సర్పంచ్ సరికెల్ల లతికా నరేశ్ చిన్న మెట్ పల్లి గ్రామ సర్పంచ్ ఎండీ రహీం కల్లూరు గ్రామ సర్పంచ్ చిట్నేని లత రమేశ్ లతో పాటు ఐకేపీ ఏపీఎం సమత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యానారాయణ గౌడ్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఎలేటి శశిందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు అశోక్ వెంకటేష్ గౌడ్ ఎండీ రసూల్ చింతకుంట సాయిరెడ్డి ఆర్మూర్ గంగాధర్ మారాజు గణేష్ దోద బాపురెడ్డి శుభాష్ రెడ్డి కుర్మ తిరుపతి నగునూరి గంగాధర్ బెజ్జరపు వెంకట స్వామి గడ్డం హన్మక్క బండ్ల సరోజన ఏలేటి పుల్ల రెడ్డి మునుగురి హన్మంతు బర్కం చిట్టి బాబు రాజేష్ నర్సయ్య మహేష్ మధు ముకేశ్ శివ అనంత్ రెడ్డి జైరెడ్డి తిరుపతి రాజు గ్రామ కార్యదర్శులు సీసీ లు ఐకేపీ సిబ్బంది రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- జనవరి మొదటి వారంలోగా సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధుల వినియోగం గరిష్ట స్థాయికి చేరాలి
- విద్య శాఖ పని తీరు , ఇందిరమ్మ ఇండ్లు , త్రాగు నీటి సరఫరా తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్

పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని, విద్య, VBGRAMG పథకం, చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్లు శ్రీరాములు, అరుణ శ్రీ తో కలిసిజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్టంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.పీఎం శ్రీ పథకం కింద మొత్తం రూ.538 కోట్ల నిధులు కేటాయించగా, ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా తాగునీటి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు సభ్యులుగా ఉండాలని తెలిపారు.జిల్లా కమిటీ ప్రతి వారం సమావేశమై తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని, నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్ పంపులు, బహిరంగ బావులు తదితర తాగునీటి మౌలిక సదుపాయాలకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సరఫరాలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్లలో ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు వృథా కాకుండా చూడాలని, అక్రమ నీటి కనెక్షన్లు, అక్రమ ట్యాపింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. VBGRAMG పథకం అమలుపై



మాట్లాడుతూ, నవంబర్ నెలలో ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మంది కూలీలు పనులు పొందుతున్నారని సీఎస్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించే విషయంలో "మన ఇసుక – 3మన వాహనం" యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా అందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఇసుక ద్వారా పొందుతున్న ప్రయోజనాలను, ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230 చొప్పున సరఫరా చేయాలని, ఒక్కో బస్తాపై లబ్ధిదారుడికి రూ.100 ప్రయోజనం కలుగుతుందని, మొత్తం సుమారు రూ.50 వేల వరకు ప్రయోజనం అందే అవకాశం ఉందని తెలిపారు.సబ్సిడీ సిమెంట్ బస్తాల ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనం పూర్తి స్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే మా ధ్యేయం.. అక్రమాలకు తావులేదు

అంకుశాపూర్ గ్రామ పాలకవర్గం

జమ్మికుంట, నవంబర్ 6, 2026 (వుదయం ప్రతినిధి):



గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని జమ్మికుంట మండలం అంకుశాపూర్ గ్రామ పాలకవర్గ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తెలిపారు. అభివృద్ధి పనులకు రాజకీయ కక్షలతో కొందరు ఆటంకాలు కల్పిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలోని వివిధ కాలనీల్లో రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టేందుకు గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. పిచ్చిమొక్కలు, అపరిశుభ్రత కారణంగా విషపురుగులు, కొండచిలువలు నివాస ప్రాంతాల్లోకి వస్తున్నాయని, దోమల బెడద నివారణకు పారిశుధ్య పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అయితే కొందరు పనులకు అడ్డంకులు సృష్టిస్తూ పంచాయతీ సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారని ఆరోపించారు. సర్పంచ్, ఉపసర్పంచ్‌లపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పంచాయతీ విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడటం పంచాయతీ బాధ్యత అని, ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై ఎంపీడీవో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను పేదల ప్రయోజనాల కోసం, కమ్యూనిటీ హాల్ లేదా శివాలయ నిర్మాణం వంటి ప్రజా అవసరాలకు వినియోగించేందుకు గ్రామస్తులు, దాతల సహకారం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ కవిడే కుమారస్వామి, ఉపసర్పంచ్ కడిపికొండ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు రవీందర్, రమేష్, అనిత, స్వరూప, రవి, సుగుణ, రజిత, మాజీ సర్పంచులు కోమల్ రెడ్డి, శంకర్రావు, సంపత్ రావు, మాజీ ఉపసర్పంచులు నోముల శ్రీనివాస్, చెల్పూరి రాములు, కడిపికొండ తిరుపతిరెడ్డి, అశోక్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



అత్తను ఇంట్లోంచి గెంటేసిన కోడలు

జగిత్యాల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ కు చెందిన నార్నేని కౌసల్య (75) అనే వృద్ధ అత్త తన కోడలు పద్మ పోషణ వైద్య ఖర్చులు పెట్టక కొట్టి ఇంట్లోంచి గెంటి వేసిందని జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది కాగా శుక్రవారం సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులతో వెళ్లి ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా వయోవృద్ధుల సంరక్షణ పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు అనంతరం ఆ వృద్ధ అత్త సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో తన గోడు విలేకరులకు వినిపించారు తన మరణించిన భర్త కిషన్ రావు పేరిట ఉన్న భూములను నా కోడలు పద్మ అక్రమంగా తన పేరిట పట్టా చేయించుకొని నన్ను పోషించాలని కోరితే నా కోడలు పద్మ మనుమడు వాసురావులు కొట్టి ఇంట్లోంచి వెళ్ళగొట్టారని నా కోడలు నా ఇంటిలో నన్ను ఉంచుకొని నన్ను పోషిస్తూ ప్రతి నెలా 10 వేల రూపాయల పోషణ వైద్య ఖర్చులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నా మరణించిన భర్త కిషన్ రావు పేరిట అక్రమంగా చేయించుకున్న భూముల పట్టా రద్దు చేసి తన పేరిట మార్పించాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ను ఆశ్రయించి ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా తన కోడలు మనుమడి పై కేసు నమోదు చేశారని ఎస్పీ కి సైతం ఫిర్యాదు చేస్తానని ఆ వృద్ధ అత్త విలేకరుల ముందు ఏడుస్తు చెప్పింది ఆ వృద్ధ అత్త వెంట ఆమె బంధువులు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ చట్టం కాన్సిలియేషన్ అధికారులు పిసి హన్మంత్ రెడ్డి వెల్ముల ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టం కొరడా.. మైనర్ బాలికకు న్యాయం చేసిన న్యాయస్థానం

- పటిష్టమైన ప్రాసిక్యూషన్‌తో నేరస్థుడికి 20 ఏళ్ల జైలు శిక్ష
- పోలీసుల దర్యాప్తుకు కోర్టు తీర్పు బలం

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) :



బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పోక్సో కేసు తీర్పు మరోసారి నిరూపించింది. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి సిరిసిల్ల పోక్సో ప్రత్యేక న్యాయస్థానం 20ఏళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా రూ.1,000 జరిమానా, బాధిత బాలికకు రూ.30 వేల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, ప్రాసిక్యూషన్ సమర్థ వాదనలతో నిందితుడికి శిక్ష పడింది, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన ముద్రకోల చరణ్ సిరిసిల్ల పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలికతో పరిచయం పెంచుకొని లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు,ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేపట్టి కీలక ఆధారాలను సేకరించారు. డీఎస్పీ నాగేంద్రచారి దర్యాప్తు అనంతరం న్యాయస్థానంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో కోర్టు మానిటరింగ్ విభాగం కీలక పాత్ర పోషించింది. ఎస్ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు సిబ్బంది 16 మంది సాక్షులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూనీస్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ నేరం రుజువైనట్లు నిర్ధారించి నిందితుడు చరణ్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. బాధిత బాలికకు రూ.30 వేల పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

చట్టం ముందు తప్పించుకోలేరు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా బాలికలు, మహిళలు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. నేరాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, పకడ్బందీ దర్యాప్తు, పటిష్టమైన ప్రాసిక్యూషన్‌తో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు..

ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ వీరప్రసాద్, ఎస్ఐ శ్రావణ్ యాదవ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూనీస్, కోర్టు కానిస్టేబుల్ మహేందర్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెల, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ లహరికలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

గోదావరి పుష్కరాల నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- శాఖల వారీగా ప్రతిపాదనలను సోమవారం నాటికి సమర్పించాలి

పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)

2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గోదావరి పుష్కరాలు–2027 నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, శాఖల వారీగా రూపొందించాల్సిన ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణ శ్రీలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,, 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లపై ప్రతి శాఖ సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన పనులు, వాటికి అవసరమయ్యే నిధులు, అంచనా వ్యయం, అవసరమైన సిబ్బంది వివరాలతో కూడిన సమగ్ర నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, రహదారుల అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత శాఖలు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రతిపాదనల ఆధారంగా తదుపరి కార్యాచరణ రూపొందించి, పుష్కరాల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్బన్ కాలనీకి కమ్యూనిటీ హాల్ కొరకు నిధులు మంజూరు

కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల పట్టణ 7వ వార్డు అర్బన్ కాలనీ లో గల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి 3 లక్షల రూపాయలు మంజూరు చేశారు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ సహకారంతో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు కోరుట్ల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి డాక్టర్ వై అనూప్ రావు కృషితో ఇట్టి నిధులు మంజూరయ్యాయి నిధుల మంజూరు పత్రాన్ని స్థానిక కౌన్సిలర్ గూగుల్ శ్రీకాంత్ వార్డు బీజేపీ ఇంచార్జి గుద్దేటి రాజేందర్ ల ద్వారా అర్బన్ కాలనీ వాసులకు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు మాట్లాడుతూ ధర్మపురి అరవింద్ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక ఎంపీ నిధులను వినియోగించిన ఎంపీగా ముందు వరుసలో నిలిచారని తెలిపారు కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రతి వార్డుకు దేవాలయాలకు కమ్యూనిటీ హాళ్లకు కుల సంఘాలకు ఎంపీ నిధుల ద్వారా నిధులు మంజూరు చేసి అందజేయడం జరిగిందని రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మాదవేణి నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు గిన్నెల శ్రీకాంత్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్ ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ కార్యదర్శులు చెట్పెల్లి ఓంప్రకాష్ రాధారపు సత్యనారాయణ బాల్క ప్రేమ్ సాగర్ యువ మోర్చ అధ్యక్షులు ధమ్మా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- టాస్క్ సమన్వయంతో మూడు రకాల శిక్షణ, ఉద్యోగ నియామక కార్యక్రమాల నిర్వహణ
- ప్రతి కోర్సులో 50 సీట్లు మాత్రమే.. రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ నవంబర్ 18

పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ నియామక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆధ్వర్యంలో TASK సమన్వయంతో ఈ శిక్షణ, ఉద్యోగ నియామక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యువతకు ప్రస్తుత పరిశ్రమలు, సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, శిక్షణ అనంతరం తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. Data Analyst కోర్సులో 3 నెలల పాటు, Retail Sales Associate కోర్సులో 30 రోజుల పాటు, Pega Online కోర్సులో 3 నెలల పాటు శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. Retail Sales Associate కోర్సులో శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు Mega Mart వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అందించే కోర్సు ఫీజు, శిక్షణ మరియు ఉద్యోగ నియామక సహకారం (Placement Support) పూర్తిగా ఉచితమని, అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.599 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక వైపున ఉన్న TASK రీజినల్ సెంటర్, పెద్దపల్లికి నేరుగా వెళ్లి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి కోర్సుకు 50 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి ఉన్న అభ్యర్థులు త్వరగా నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 18-11-2026 అని మరిన్ని వివరాల కోసం 90595 06807, 80966 59481 ఫోన్ నంబర్లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో కోరారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం.. దళారుల దందా!

- క్వింటాల్‌కు రూ.2,600–2,700 చెల్లింపులు..
- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులకు తప్పని తిప్పలు

ముత్తారం నవంబర్ 06(వుదయం ప్రతినిధి) :



రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందకపోవడంతో దళారుల చేతిలో నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ముత్తారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమే దళారుల దందాకు కారణమవుతోందని రైతులు ఆరోపిస్తున్నారు.క్వింటాల్ ధాన్యానికి రూ.2,600 నుంచి రూ.2,700 వరకు మాత్రమే చెల్లిస్తూ కొనుగోళ్లు చేస్తున్నారని వాపోతున్నారు.పంట చేతికొచ్చిన సమయంలో ధాన్యం విక్రయించేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది.ఇదే అదునుగా దళారులు రైతులకు అధిక ధరలు ఆశ చూపుతూ ధాన్యం కొనుగోలు చేస్తున్నారని,చివరకు క్వింటాల్‌కు రూ.2,600 నుంచి రూ.2,700 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని రైతులు చెబుతున్నారు.

కొనుగోలు కేంద్రాలేవీ?

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటే మద్దతు ధరకు ధాన్యం విక్రయించుకునే అవకాశం ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో రైతులకు గిట్టుబాటు ధర అందకపోగా, దళారులు మాత్రం లాభాలు పొందుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికారుల దృష్టికి రైతుల సమస్య

మండలంలో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.కొనుగోళ్లపై అధికారులు పర్యవేక్షణ చేపట్టి,రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ధాన్యం విక్రయాల్లో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.



క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

ఆల్ ఫోర్స్ అధినేత వి నరేందర్ రెడ్డి

కరీంనగర్ నవంబర్ 06 (వుదయం ప్రతినిధి):

కొత్తపల్లిలో అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ అధినేత వి నరేందర్ రెడ్డి హాజరై సందర్భంగా మాట్లాడుతూ .. అనేక రకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని మరియు పోటీలను సైతం నిర్వహించడం జరుగుతుందని వారు నా ద్వారా పట్టు వస్తుందని మరియు ఆసక్తి పెరుగుతుందని వారు చెప్పారు. ఈ క్రమంలో డి. అక్షిత్ రెడ్డి, SGF వాలీబాల్ చాంపియన్షిప్ అండర్ -17 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనదని చెప్పారు అని చెప్పారు. విజేతకు పుష్పగుచ్చాన్ని అందజేసి జాతీయ స్థాయి పోటీలలోను అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఉత్తమంగా ఉండాలని చెప్పారు.రాష్ట్ర స్థాయి పోటీలలోను అద్భుతమైన ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తుల చెంతకు రాజన్న క్యాలెండర్-2027



- భీమేశ్వరాలయంలో ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- తొలి 21 క్యాలెండర్లు కొనుగోలు

వేములవాడ, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) :

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్–2027ను వేములవాడ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం క్యాలెండర్‌ను ఒక్కొక్కటి రూ.100 చొప్పున అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందులో నక్షత్రాలు, ఏకాదశి తిథులు, ఉగాది పండుగ ముహూర్తాలతోపాటు రాజన్న ఆలయానికి సంబంధించిన సమాచారం, పూజా వివరాలను పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

క్యాలెండర్ల ప్రాధాన్యాన్ని చాటుతూ తొలి 21 క్యాలెండర్లను ఆయన స్వయంగా కొనుగోలు చేశారు. అంతకుముందు భీమేశ్వరాలయానికి చేరుకు న్న ప్రభుత్వ విప్‌కు అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభం, స్వస్తివచనాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో రమాదేవి, డీఈవో ప్రతాప నవీన్ కుమార్ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, వేద పండి తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్ ప్రొటెక్షన్ సెల్ గురించి అవగాహన



పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)

రామగుండం సి. పి గారి ఆదేశాల మేరకు, ట్రాన్స్ జెండర్ మహిళలకు పెద్దపెల్లి మహిళా పోలీస్ స్టేషన్ CI రమేష్ బాబు గారు ట్రాన్స్ జెండర్ ప్రొటెక్షన్ సెల్ గురించి అవగాహన కల్పించడం జరిగినది. తెలంగాణలో ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ (Transgender Protection Cell) అనేది ట్రాన్స్‌జెండర్లు, LGBTQIA+ వర్గాల హక్కుల రక్షణ, వారి భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక విభాగం. దీనిని 'ప్రైడ్ ప్లేస్' (Pride Place) అని పిలుస్తారు. కేంద్ర హోం శాఖ మార్గదర్శకాల ప్రకారం, తెలంగాణ పోలీస్ పరిధిలోని మహిళా భద్రతా విభాగం (Women Safety Wing) ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక సెల్ పనిచేస్తుంది. ట్రాన్స్‌జెండర్లపై జరిగే నేరాలను అరికట్టడం, వారి గౌరవాన్ని కాపాడటం దీని ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం లో షీటీమ్ ఇంచార్జ్ SI లావణ్య, మహిళా పోలీస్ స్టేషన్ SI రవళి, షీ టీమ్ సభ్యులు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, భరోసా కో ఆర్డినేటర్ అశ్రీతా మరియు సిబ్బంది, ట్రాన్స్ ఉమెన్స్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ధన్వంతరి నారాయణ జయంతి

పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో శ్రీ ఆదర్శ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి నారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి స్వామివారికి పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు విష్ణు భక్తుల రవీందర్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు శ్రీనివాస్, సంఘం నాయకులు మాట్లాడుతూ.. శ్రీ ధన్వంతరి నారాయణ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు, కుల సంఘం ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో నారాయణదాసు నర్సయ్య, నారాయణదాసు నంబయ్య, కొమరయ్య, రాజమల్లు, శ్రీనివాస్, వెంకటేష్, కుమార్, వివేక్, ప్రశాంత్, అజయ్, రాకేష్, నారాయణదాసు కుమారస్వామి, నాగసాగర్, శ్రీకాంత్, సోన్నాయిల వంశీకృష్ణ, అభిషేక్, కంది మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విదేశీ భాషలలో ఉచిత ఫౌండేషన్ కోర్సులు

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. రవి కుమార్

పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ & కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థుల నుండి జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషలలో 45 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్సులలో ప్రవేశం పొందుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు, విదేశాలలో ఉద్యోగ అవకాశాలను పొందాలనుకునే అభ్యర్థులుకొరకు ఈ కోర్సులు ఉద్దేశించబడ్డాయని, పదవ తరగతి, ఇంటర్మీడియట్ , డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యార్హత ధృవీకరణ పత్రాలు, ఒరిజినల్ ఆధార్ కార్డ్ (స్కానింగ్ ధృవీకరణ నిమిత్తం) ఇటీవల తీసుకున్న రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సమర్పించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని అర్హత కలిగిన మైనారిటీ (ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధులు) అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుంటూ నవంబర్ 10, 2026 లోపు "తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, MAM క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, గోషా మహల్, నాంపల్లి, హైదరాబాద్ - 500001నందు దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 040-23236112 9059050062 ఫోన్ నెంబర్లలో, directorsmcctelangana@ gmail .com నందు అన్ని పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా పరిపాలనా యంత్రాంగము ప్రత్యేక చొరవతో దత్తత వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారం

- చిన్నారి శ్రేయస్సు ఉజ్వల భవిష్యత్తే ప్రధాన లక్ష్యంగా మానవతా దృక్పథంతో నిర్ణయం
- హిందూ దత్తత నిర్వహణ చట్టం–1956 ప్రకారం దత్తత ప్రక్రియ పూర్తి
- చిన్నారి చట్టపరమైన హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు
- దత్తత వివాదం పరిష్కారం కావడంతో రిట్ అప్పీల్ ఉపసంహరణక ప్రభుత్వానికి నివేదిస్తాం



జగిత్యాల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)

చిన్నారుల సంక్షేమం వారి భవిష్యత్తు భద్రత చట్టపరమైన హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జగిత్యాల జిల్లా పరిపాలనా యంత్రాంగం స్పష్టం చేసింది జగిత్యాల జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన దత్తతకు సంబంధించి తలెత్తిన వివాదాన్ని జిల్లా పరిపాలనా యంత్రాంగం ప్రత్యేక చొరవతో మానవతా దృక్పథంతో చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా సామరస్యపూర్వకంగా పరిష్కరించారు చిన్నారి భవిష్యత్తును ప్రభావితం చేసే సున్నితమైన అంశం కావడంతో ఈ వ్యవహారాన్ని జిల్లా పరిపాలనా యంత్రాంగం ప్రత్యేకంగా పరిగణించారు దత్తతకు సంబంధించిన వివాదం కొనసాగడం వల్ల చిన్నారి సంక్షేమం కుటుంబ వాతావరణం భవిష్యత్తు భద్రతపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

చిన్నారి ప్రయోజనాలకే అత్యున్నత ప్రాధాన్యత

దత్తతకు సంబంధించిన అంశాల్లో కేవలం సాంకేతిక పరిపాలనాపరమైన విషయాలకే పరిమితం కాకుండా చిన్నారి శ్రేయస్సు మానసిక ప్రశాంతత కుటుంబ భద్రత విద్య ఆరోగ్యం భవిష్యత్తు అవకాశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా పరిపాలనా యంత్రాంగం భావించింది ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ దత్తత వివాదానికి చట్టబద్ధమైన పరిష్కారం లభించే విధంగా చర్యలు చేపట్టారు.

చట్టబద్ధంగా దత్తత ప్రక్రియ పూర్తి

హిందూ దత్తత మరియు నిర్వహణ చట్టం (హిందూ అడాప్షన్స్ అండ్ మైంటెనెన్సు యాక్ట్ – హెచ్ఏఎంఏ) 1956 ప్రకారం దత్తత ప్రక్రియను చట్టబద్ధంగా స్థానిక జగిత్యాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో పూర్తి చేశారు సంబంధిత బాలల సంక్షేమ అధికారుల సమక్షంలో దత్తతకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా చిన్నారి భవిష్యత్తుకు చట్టపరమైన భరోసా కల్పించే దిశగా ముఖ్యమైన ముందడుగు పడింది దత్తత ప్రక్రియలో చట్టపరమైన నిబంధనల అమలు చిన్నారి ప్రయోజనాల పరిరక్షణ సంబంధిత కుటుంబాల మధ్య సామరస్యపూర్వక పరిష్కారం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు

దత్తత వివాదానికి శాంతియుత పరిష్కారం

గతంలో వివాదాస్పదంగా మారిన ఈ దత్తత వ్యవహారం జిల్లా పరిపాలనా యంత్రాంగము చొరవతో శాంతియుతంగా పరిష్కారమైంది చిన్నారి ప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని సంబంధిత వర్గాల మధ్య వివాదానికి పరిష్కారం లభించేలా జిల్లా యంత్రాంగం వ్యవహరించింది ఈ పరిణామంతో చిన్నారి కుటుంబ వాతావరణంలో భద్రంగా పెరిగేందుకు విద్యాభ్యాసం కొనసాగించేందుకు భవిష్యత్తులో చట్టపరమైన హక్కులను పొందేందుకు మార్గం సుగమమైంది.

రిట్ అప్పీల్ ఉపసంహరణకు ప్రభుత్వానికి నివేదిస్తాం

దత్తతకు సంబంధించిన సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారం కావడంతో ఈ వ్యవహారానికి సంబంధించి గతంలో దాఖలు చేసిన రిట్ అప్పీల్ ఉపసంహరణ కొరకు ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా పరిపాలనా యంత్రాంగం తెలిపారు చిన్నారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వివాదాన్ని కొనసాగించకుండా చట్టబద్ధమైన పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా నిలిచింది .

మానవతా దృక్పథంతో కూడిన పరిపాలనకు నిదర్శనం

ప్రభుత్వ పరిపాలనలో చట్టబద్ధతతో పాటు మానవతా విలువలకు కూడా సముచిత ప్రాధాన్యత ఉండాలనే విషయాన్ని ఈ పరిణామం ప్రతిబింబిస్తోంది. ముఖ్యంగా చిన్నారులకు సంబంధించిన సున్నితమైన సమస్యలను పరిష్కరించే సందర్భంలో వారి భవిష్యత్తు భద్రత సంక్షేమం అన్నింటికంటే ముఖ్యమని ఈ వ్యవహారం స్పష్టం చేస్తోంది.

శ్మశానవాటికలో దీనగాథ.. ఆదుకున్న ఆపన్నహస్తం

- అనారోగ్యంతో దీనావస్థలో ఉన్న యువకుడికి అండగా ప్రభుత్వ విప్ ఆది
- తక్షణమే ఆసుపత్రికి తరలింపు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు

వేములవాడ, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) :

విధి వెక్కిరించింది..అనారోగ్యం కుంగదీసింది.. ఉండటానికి ఇల్లు లేక, కన్నకొడుకును కాపాడుకోవాలనే తపనతో ఓ తల్లి శ్మశానవాటికలో తలదాచుకోవాల్సిన దుస్థితి.ఈ హృదయవిదారక పరిస్థితి స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి రావడంతో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాలతో మున్సిపల్ యంత్రాంగం రంగంలోకి దిగి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న మర్రిపల్లి రాకేష్‌ను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి ఐసీయూలో చేర్పించింది. దీంతో కొడుకు ప్రాణాల కోసం తల్లడిల్లుతున్న తల్లి అమృతకు ఊరట లభించింది.

శ్మశానవాటికే నివాసంగా...

చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన అమృత గత ఐదేళ్లుగా వేములవాడలో నివాసం ఉంటోంది. ఆమె కుమారుడు మర్రిపల్లి రాకేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం వెంటాడుతుండగా, వారు ఉంటున్న అద్దె ఇంటిని ఖాళీ చేయించడంతో దిక్కుతోచని స్థితిలో తల్లీకొడుకులు శ్మశానవాటికలో ఆశ్రయం పొందాల్సి వచ్చింది, ఒకవైపు కుమారుడి అనారోగ్యం మరోవైపు ఉండటానికి నీడ లేకపోవడంతో ఆ తల్లి పడుతున్న వేదన పలువురిని కలచివేసింది.

ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..

ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలని మున్సిపల్ పాలకవర్గం, అధికారులను ఆదేశించారు,దీంతో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్ బాధితుడిని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు, వైద్యులతో మాట్లాడి రాకేష్‌ను ఐసీయూలో చేర్పించి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు.

పూర్తి సహకారం అందిస్తాం: చైర్మన్..

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రాకేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు,ఎమ్మెల్యే సూచనల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు తక్షణమే స్పందించి రోగి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఐసీయూలో చికిత్స ప్రారంభించారని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు,అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన కుమారుడిని కాపాడుకోవడానికి ఓ తల్లి పడుతున్న ఆవేదనకు ప్రజాప్రతినిధులు స్పందించడం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.శ్మశానవాటికలో ఆశ్రయం పొందాల్సిన దయనీయ పరిస్థితిలో ఉన్న బాధితుడిని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తక్షణమే అండగా నిలిచిన ప్రజాప్రతినిధుల చొరవను స్థానికులు అభినందిస్తున్నారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఉచిత బీపీ షుగర్ పరీక్షల నిర్వహణ

కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల పట్టణంలోని న్యూ బస్ స్టాండ్ వద్ద నిర్వహించిన ఉచిత బీపీ షుగర్ పరీక్షల నిర్వహణ శిబిరం విజయవంతంగా ముగిసింది ఇట్టి శిబిరంలో సుమారు 100 మందికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని పరీక్షలు చేయించుకున్న ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు

ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ గుంటుక మహేష్ కార్యదర్శి లయన్ బెజ్జంకి శ్రీనివాస్ రావు కోశాధికారి లయన్ పోలాస రవీందర్ లయన్ మండలోజు రవీందర్ లయన్ నల్ల గంగాధర్ లయన్ కేజీ కృష్ణ లయన్ కల్లెం గంగారెడ్డి లయన్ కుడెల రాజేంద్ర ప్రసాద్ లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రైతులకు అండగా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మండలం మోహన్ రావు పేటలో గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి లతో కలిసి శుక్రవారం ఐకేపీ కొనుగోలు కేందాన్ని ప్రారంభించిన స్థానిక సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ఐకేపీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కోరారు ధాన్యంలో తేమ శాతం నాణ్యత ప్రమాణాల విషయంలో రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పని చేసేలా గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ జాన వెంకటేష్ వార్డ్ మెంబర్లు వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐకేపీ సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2,000 ఆశ చూపి.. బ్యాంకు ఖాతాలకు కన్నం!

దీపావళి కానుక పేరుతో సైబర్ వల.. లింక్ క్లిక్ చేస్తే నగదు మాయం!

ముత్తారం,నవంబర్ 06 (వుదయం ప్రతినిధి):

పండుగ వేళ ప్రజల ఆనందాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు దోపిడీకి తెరలేపుతున్నారు.దీపావళి కానుకగా రూ.2,000 ఇస్తామంటూ SMS,వాట్సాప్ ద్వారా సందేశాలు పంపి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఉచిత కానుక వస్తుందన్న ఆశతో లింక్‌పై క్లిక్ చేస్తే వ్యక్తిగత వివరాలు నేరగాళ్ల చేతికి చిక్కి,బ్యాంకు ఖాతాల్లోని నగదు మాయమయ్యే ప్రమాదం ఉంది.పండుగ ఆఫర్ల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన సందేశాలను నమ్మి తొందరపడవద్దని సూచిస్తున్నారు.గుర్తుతెలియని లింకులపై క్లిక్ చేయడం, బ్యాంకు వివరాలు, OTPలను నమోదు చేయడం ద్వారా సైబర్ నేరగాళ్లు ఖాతాల్లోని నగదును కాజేసే అవకాశం ఉంది.

అప్రమత్తతే రక్షణ ప్రజలు గుర్తుతెలియని లింకులపై క్లిక్ చేయవద్దని, బ్యాంకు వివరాలు,OTPలను ఎవరికీ వెల్లడించవద్దని సూచిస్తున్నారు.అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయకూడదు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి



యువజన పార్లమెంట్‌లో సత్తాచాటిన గాయత్రి విద్యార్థిని

పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)

వికసిత్ భారత్ యువజన పార్లమెంట్–2027 రాష్ట్రస్థాయి పోటీల్లో పెద్దపల్లికి చెందిన గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని హరిప్రియ తృతీయ స్థానం సాధించి ప్రతిభ చాటింది. గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు పాల్గొన్నారు. 'ఒకే దేశం – ఒకే ఎన్నికలు' అనే అంశంపై నిర్వహించిన చర్చలో హరిప్రియ భారతదేశంలో ఏకకాల ఎన్నికల విధానం అమలుతో కలిగే ప్రయోజనాలు, ప్రాధాన్యత, ఎదురయ్యే సవాళ్లపై తన అభిప్రాయాలను సమర్థవంతంగా వ్యక్తం చేసి రాష్ట్ర స్థాయిలో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ హరిప్రియను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు సైతం ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో కళాశాల కీర్తిని చాటిన హరిప్రియను పలువురు ప్రశంసించారు.

ఇంటర్ అడ్మిషన్లకు చివరి అవకాశం

ఈ నెల 11 నుంచి 14 వరకు గడువు

దండేపల్లి: నవంబర్ 06 (వుదయం విలేఖరి)

ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు బోర్డు మరో అవకాశం కల్పించిందని దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు (4 రోజులు) చివరిగా అడ్మిషన్ల నమోదుకు గడువు ఇస్తున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించిందన్నారు.

ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చేరే విద్యార్థులు రూ.1,000 ఆలస్య రుసుము (ఫైన్) చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వ,ప్రభుత్వ రంగ కళాశాలలకు ఎలాంటి ఫైన్ లేదని స్పష్టం చేసింది. ఇదే చివరి అవకాశమని, తల్లిదండ్రులు,విద్యార్థులు బోర్డు అనుమతి పొందిన (Affiliated) కళాశాలల్లోనే చేరాలని సూచించారు గుర్తింపు పొందిన కళాశాలల వివరాలను acadtgbie.cgg.gov.in, tgbienew.cgg.gov.in వెబ్‌సైట్లలో చూడవచ్చని ఆమె తెలిపారు.

వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో యువతే కీలకం

మగ్గిడి మోడల్ స్కూల్‌లో ఘనంగా యువ సంవాద్ కార్యక్రమం

ధర్మపురి,నవంబర్6 (వుదయం ప్రతినిధి):



ధర్మపురి మండలం మగ్గిడి తెలంగాణ మోడల్ స్కూల్‌లో యువ సంవాద్ వికసిత్ భారత్ 2047 కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు ఇట్టెడి. రాజు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి పవన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వికసిత్ భారత్ 2047 ప్రధాన లక్ష్యం,దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర, నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక బాధ్యత వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బిజెవైఎం మీడియా కన్వీనర్ సందవేని సతీష్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశం 2047 నాటికి సంపూర్ణ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలంటే నేటి యువతలో నాయకత్వ లక్షణాలు,దేశభక్తి, నూతన ఆలోచనలు,సామాజిక స్పృహ పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు.విద్యార్థులు కేవలం ఉద్యోగాల సాధనకే పరిమితం కాకుండా,దేశ సర్వతోముఖాభివృద్ధిలో భాగస్వాములయ్యే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.యువతలో చైతన్యం నింపుతూ దేశాభివృద్ధి పట్ల బాధ్యతను గుర్తు చేసిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఎంతో ప్రేరణ నింపింది.ఈ కార్యక్రమం లో విద్యార్థులు అత్యుత్సాహం తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం లో బిజెవైఎం జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ తొగేటి సంతోష్,నాయకులు మామిడిపెల్లి రంజిత్,తోట.రిషి,తోట.రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనాథ్

పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యం విక్రయించాలని, నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం 8వ ఇన్‌క్లెన్ కాలనీలోని న్యూ గాయత్రి రైస్ డిపో, లక్ష్మి కిరాణం జనరల్ స్టోర్, శివకుమార్ జనరల్ స్టోర్, న్యూ సంఘమిత్ర సూపర్ మార్కెట్, ఇండియా స్టోర్‌లలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా న్యూ గాయత్రి రైస్ డిపోలో టమాటా రైస్ 25 కిలో రూ.1,750, జేఎస్ఆర్ రైస్ కిలో రూ.2,300, కిషన్ రైస్ కిలో రూ.2,350 ధరలకు విక్రయిస్తున్నట్లు, అలాగే 25 బస్తాల బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో సంబంధిత దుకాణంపై బుక్ కేసు నమోదు చేశారు. అదేవిధంగా లక్ష్మి కిరాణం జనరల్ స్టోర్, శివకుమార్ జనరల్ స్టోర్, న్యూ సంఘమిత్ర సూపర్ మార్కెట్, ఇండియా స్టోర్‌లపై కూడా కేసులు నమోదు చేశారు. తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బ్యాగ్ ప్యాక్ బియ్యానికి కిలో చొప్పున నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలు ఈ విధంగా ఉన్నాయి. బీపీటీ / కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ.74, హెచ్ఎంటీ / జేఎస్ఆర్ రకం బియ్యం కిలో రూ.79 చొప్పున విక్రయించాలి. ఈ ధరలకు మించి బియ్యం విక్రయించరాదని, ప్రతి బియ్యం విక్రయ కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలను వినియోగదారులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సూచించారు.

రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించి రైతును ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, నవంబర్ 06(వు దయం ప్రతినిధి)

రామడుగు మండలంలోపీఏసీఎస్ – ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొక్కరకుంట, మోతే, రామడుగు, షానగర్, కిష్టాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ – ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించి, రైతును ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు దళారుల మోసాలకు గురి కాకుండా, తమ పంటను నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని లబ్ధి పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్ ఎంపీడీవో రాజేశ్వరి ఎమ్మార్వో రాజమల్లయ్య మురళి కృష్ణారెడ్డి,సర్పంచుల పోరం అధ్యక్షులు దావా అనంతరెడ్డి, మల్లేశం, ఓం ప్రకాష్, అంజలి, శైలజ అశోక్, జాడి లక్ష్మి బుచ్చన్న భవాని ప్రవీణ్, మొయిజ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభ కార్యక్రమం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు ఇతర అధికారులతో కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టింగుల పేరుతో రైతులను మోసం చేసిందని కానీ నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులను ఏ విధమైన ఇబ్బంది కలిగిన ప్రభుత్వం ఆదుకుంటుందని ధూపం విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరిగిన ఊరుకోబోమని అన్నారు మండలంలోని మోహన్ రావు పేట వెంకట్రావుపేట్ చిన్న మెట్పల్లి కల్లూరు ధర్మారం ఆయిలాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మోహన్ రావు పేట సర్పంచ్ సరికల్ల లతిక నరేష్ వెంకటాపూర్ సర్పంచ్ ద్యాగ గంగాధర్ చిన్న మెట్పల్లి సర్పంచ్ రహీం కల్లూరు సర్పంచ్ చిట్నేని లత రమేష్ ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి ఆయిలాపూర్ సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి నాయకులు సత్యనారాయణ రవీందర్ ఆయా గ్రామాల్లో ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్లు మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య

పెద్దపల్లి, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ (National Health Mission – NHM) పరిధిలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ (TPF) పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య అన్నారు.

ఈరోజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట NHM దీక్ష శిబిరాన్ని సందర్శించిన తర్వాత వారు మాట్లాడుతూ

గత కొన్నేళ్లుగా NHM ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం అనేక దఫాలుగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం విచారకరమన్నారు . 2024లో వేతన బకాయిల కోసం, కనీస వేతనాలు మరియు రెగ్యులరైజేషన్ కోసం ఉద్యోగులు ఆందోళనలు నిర్వహించారని . 2026 ఫిబ్రవరిలో కూడా పెండింగ్ వేతనాలు, కనీస వేతనాల కోసం నిరసన తెలిపారు. అయినప్పటికీ నేటికీ ఉద్యోగులు తమ హక్కుల కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ మాట్లాడుతూ....

కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఉద్యోగులు నేడు ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేయడం అన్యాయం. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న వీరికి తగిన వేతనాలు, ఆరోగ్య భద్రత, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు

తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రధానంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది:

1. NHM ఉద్యోగులందరినీ అర్హతలు, నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి.
2. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.
3. ఉద్యోగుల వేతనాలను ప్రతినెలా సకాలంలో చెల్లించాలి.
4. ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి.
5. పెండింగ్ వేతనాలు, PRC బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
6. ఆరోగ్య బీమా, జీవిత బీమా సౌకర్యాలు కల్పించాలి.
7. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి.
8. వార్షిక ఇంక్రిమెంట్లు, ఇతర సర్వీసు ప్రయోజనాలు కల్పించాలి.

ప్రజారగ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే అందులో పనిచేసే ఉద్యోగుల జీవితాలకు భరోసా కల్పించాలి. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా సమ్మెను అణచివేయాలని చూడటం వల్ల ప్రజారోగ్య సేవలకు కూడా నష్టం వాటిల్లుతుంది.

కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే NHM ఉద్యోగుల జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. కేవలం హామీలతో కాలయాపన చేయకుండా స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్ చేస్తున్నది.

ఈ కార్యక్రమంలో

తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య

జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్

జిల్లా కమిటీ సభ్యుడు కె. రాజు

NHM సంఘ నాయకులు స్కెలాబ్ రాణి, నర్మదా, రవళి, మేఘమాల, కొమురయ్య, శ్రావణ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రతిభకు పట్టాభిషేకం.. యువజన ఉత్సవాల్లో విద్యార్థుల హవా



- సిరిసిల్లలో జిల్లా స్థాయి పోటీలు
- 400 మంది విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం

రాజన్న సిరిసిల్ల జిల్లా,నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) :





స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శుక్రవారం జిల్లా యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అనుమతితో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ. రాందాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు,ఈ సందర్భంగా కల్చరల్ ట్రాక్, పీపీటీ ఛాలెంజ్ ట్రాక్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. జానపద నృత్యాలు, జానపద గేయాలు, శాస్త్రీయ సంగీతం, కవిత్వం, పెయింటింగ్, పోస్టర్ మేకింగ్, నుక్కడ్ నాటక్ తదితర సాంస్కృతిక పోటీలు నిర్వహించగా, 'టెక్నాలజీ ఇన్నోవేషన్ అండ్ ఫ్యూచర్ రెడీనెస్' అనే అంశంపై పీపీటీ ఛాలెంజ్ పోటీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ జిందం కళాచక్రపాణి, కౌన్సిలర్ ఆడెపు చంద్రిక, ప్రభాకర్ హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉపాధి కల్పన అధికారి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న, ఇంటర్మీడియట్ బోర్డు అధికారి సురేష్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.వివిధ పోటీలకు బాల్ రెడ్డి, డి. ప్రభాకర్, ఎస్. బాబు, బి. అనూష, యశస్విని, గడ్డం శంకర్, కపిల నరేష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.జానపద నృత్య విభాగంలో బీజేఆర్ అగ్రికల్చర్ కళాశాల ప్రథమ, ఈఎంఆర్ఎస్ ఎల్లారెడ్డిపేట ద్వితీయ బహుమతి సాధించాయి. జానపద గేయాల విభాగంలో ఈఎంఆర్ఎస్ ఎల్లారెడ్డిపేట ప్రథమ, బీజేఆర్ అగ్రికల్చర్ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. నుక్కడ్ నాటక్ ప్రదర్శనలో బీజేఆర్ అగ్రికల్చర్ కళాశాల ప్రథమ, ఈఎంఆర్ఎస్ ఎల్లారెడ్డిపేట ద్వితీయ బహుమతి గెలుచుకున్నాయి.పెయింటింగ్ విభాగంలో గౌట్ నర్సింగ్ కళాశాలకు చెందిన ముస్కాన్ ప్రథమ బహుమతి, రాచర్ల జూనియర్ కళాశాలకు చెందిన ఎల్. రోహిత్ ద్వితీయ బహుమతి సాధించారు.పీపీటీ ఛాలెంజ్ విభాగంలో కేజీబీవీ వేములవాడ అర్బన్‌కు చెందిన అక్షయ మాధవి ప్రథమ బహుమతి, బీజేఆర్ అగ్రికల్చర్ కళాశాలకు చెందిన షేక్ ఫరాజ్, ఎస్. సాత్విక్ ద్వితీయ బహుమతి సాధించారు. విజేతలకు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ. రాందాస్ బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

విద్యను ఎవరు దోచుకెళ్లలేరు.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట

- **నాగిరెడ్డిపేట మండలంలో పాఠశాలల అభివృద్ధికి రూ.4.06 కోట్ల నిధులు మంజూరు**
- **పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

నాగిరెడ్డిపేట, నవంబర్ 6(వుదయం):

బంగారం, డబ్బులు, ఇతర విలువైన వస్తువులను దొంగలు దోచుకెళ్లవచ్చని, కానీ విద్యార్థులు నేర్చుకున్న విద్య, జ్ఞానాన్ని ఎవరూ దోచుకెళ్లలేరని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. నాగిరెడ్డిపేట మండలంలో గత 40 ఏళ్లలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సరైన నిధులు మంజూరు కాని పరిస్థితుల్లో తొలిసారిగా రూ.4.06 కోట్ల నిధులు మంజూరు చేయించడం సంతోషంగా ఉందన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం, గోపాల్‌పేట, చీనూర్, మాల్తుమ్మెద, రాఘవపల్లి, మాతూర్, బొల్లారం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించడంతో పాటు ప్రజలను, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని 11 గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.4 కోట్ల 6 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పోచారం ఎంపీపీఎస్, గోపాల్‌పేట జడ్పీహెచ్‌ఎస్‌తో పాటు పలు పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

రూ. 14.48 కోట్లతో భారీ గోదాం నిర్మాణం

మాల్తుమ్మెద గ్రామంలోని ప్రభుత్వ విత్తనోత్పత్తి క్షేత్రానికి చెందిన తొమ్మిది ఎకరాల భూమిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ.14.48 కోట్ల వ్యయంతో 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. ఈ గోదాం అందుబాటులోకి వస్తే రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, గిట్టుబాటు ధర లభించే వరకు పంటలను భద్రపరుచుకోవచ్చని వివరించారు.

పోచారం ప్రాజెక్టు అభివృద్ధికి రూ. 4 కోట్లు

సుమారు వందేళ్ల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్టులో గత 40 ఏళ్లుగా పూడికతీత పనులు చేపట్టకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందన్నారు. రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపరిచేందుకు ఇరిగేషన్ శాఖ మంత్రి సహకారంతో పూడికతీత పనులకు సంబంధించిన ఫైల్‌ను ముందుకు తీసుకెళ్లినట్లు తెలిపారు. పోచారం ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. గత ఏడాది భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాజెక్టు ఆనకట్ట మరమ్మతుల కోసం రూ.5 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. రైతులకు విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న లో–వోల్టేజ్ సమస్యల పరిష్కారం కోసం ఎల్లారెడ్డి నియోజకవర్గానికి పది విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా నాగిరెడ్డిపేట మండలంలోని వదలపర్తి గ్రామానికి సబ్‌స్టేషన్ మంజూరు చేసినట్లు వెల్లడించారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల కోసం శ్రీశక్తి భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కొన్ని పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. ఆయా గ్రామాల్లో రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులతో సమన్వయం చేసుకుని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



పోచారంలో మహిళా సంఘ భవనానికి భూమిపూజ

పోచారం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి రూ.13.55 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సర్వే నంబర్ 268కు సంబంధించిన రైతులతో సమావేశమై వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో రీ–సర్వే నిర్వహించి అధికారుల నివేదిక ఆధారంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందేలా కృషి చేస్తానని హామీ . కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధికారులు, ఇంచార్జి తహసీల్దార్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో గంగాధర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మురళీమోహన్ గౌడ్, తాండూర్ సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ సురేందర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రాగూర్, ఇమామ్, గులాం హుస్సేన్, గంపల వెంకయ్య, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పాఠశాల నిర్మాణం కోసం వినతి

బెజ్జూర్ (వుదయం ప్రతినిధి)



బెజ్జూరు మండలంలోని పాతసోమిని గిరిజన ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేసినట్లు పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల తిరుపతి తెలిపారు. ఈ విషయమై స్పందించిన అధికారులు మండల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతసోమిని గిరిజన ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి పూర్తిగా కూలిపోయింది. దీంతో విద్యార్థులు పాఠశాల భవనం లేకపోవడంతో పశువుల కొట్టంలో విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గిరిజన పాఠశాల భవన నిర్మాణం చేపట్టి పేద గిరిజన విద్యార్థులకు వసతి కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.

రైతులు గో ఆధారిత వ్యవసాయం వైపు మళ్ళాలి

దండేపల్లి: నవంబర్ 06 (వుదయం విలేఖరి)





రైతులు గో ఆధారిత వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జాతీయ గో రక్ష సహ ప్రముఖ్ ఆకారపు కేశవ్ రాజ్ అన్నారు శుక్రవారం మండలంలోని మేదరిపేట,మాదాపూర్ శ్రీకృష్ణ గోశాలలో దేశీ గో వంశ రక్షణ సంవర్ధన సమితి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమం నిర్వహించారు.గోవత్స్య ద్వాదశి కామధేనువు ఉద్భవించిన రోజు సురభి,సుశీల,సుభద్ర, బహుళ,నందిని ఈ ఐదు భాగాలుగా మారిపోయింధని ఇది సమస్త భూలోకాన్ని కాపాడే కామదేనువు అని అన్నారు గో వ్యవసాయ ఆధారిత వ్యవసాయం చేయాలని 1977 యాక్ట్ గోరక్ష చట్టాన్ని అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ గోరక్ష రాష్ట్ర ప్రముఖ్ ఇసంపల్లి వెంకన్న,రాష్ట్ర గోశాల సంపర్క ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, విభాగ్ కార్యదర్శి అయోధ్య రవి,తెలంగాణ ఆర్యవైశ్య యువజన సంఘ కార్యదర్శి ఎలుగురి వేణు,జిల్లా కార్యదర్శి వేముల రమేష్, జిల్లా గోరక్ష ప్రముఖ రాజసమ్మయ్య,గోరక్ష ప్రముఖ్ రంగు సంపత్ గౌడ్, సత్యనారాయణ రావు, రాజేష్ శర్మ,కొత్త రవి పాల్గొన్నారు.

కడెం కెనాల్ నుంచి సాగునీరు విడుదల చేయాలి



- జన్నారంలో బీఆర్ఎస్ రాస్తారోకో, ధర్నా

జన్నారం, నవంబర్ 6 (వుదయం విలేఖరి)

జన్నారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులతో కలిసి కడెం కెనాల్ నుంచి పంట పొలాలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా చేశారు.ఈ సందర్భంగా రైతుల సాగునీటి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కడెం కెనాల్ నుంచి తక్షణమే నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు ప్రతి రైతు పొలానికి సాగునీరు అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా డిసెంబర్ నెల వరకు పంటలకు నిరంతరాయంగా నీరు అందించి, రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలను కాపాడాలని, రైతులకు నష్టం కలగకుండా చూడాలని కోరారు.అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ బక్కయ్యకు వినతిపత్రం సమర్పించారు. రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సాగునీటి సమస్య పరిష్కారమయ్యే వరకు రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రం రాజారాం రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్, మండల నాయకులు ఫజల్ ఖాన్, సుతారి వినయ్, సుల్వా జనార్దన్, సిటిమల భరత్, బాణావత్ రాములు నాయక్, సందీప్ రావు, జాడి గంగాధర్, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, కనుగంటి దేవయ్య, ఉప్పు శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్ సాగర్, ఇప్ప రాకేష్, ఆనందం పటేల్, బాధవత్ సాయికిరణ్ తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు

దండేపల్లి: నవంబర్ 06 (వుదయం విలేఖరి)

మండలంలోని నెల్కి వెంకటాపూర్ లో శుక్రవారం లబ్ధిదారులకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం డిజిటల్ రేషన్ కార్డు పంపిణీ చేస్తుందని లబ్ధిదారులందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,రేషన్ డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



శబరిమలైకు పాదయాత్రగా బయలు దేరిన అయ్యప్ప స్వాములు

నాగిరెడ్డిపేట, నవంబర్ 6 (వుదయం):

నాగిరెడ్డిపేట మండలానికి చెందిన ముగ్గురు అయ్యప్ప స్వాములు శబరిమలై పుణ్యక్షేత్రానికి పాదయాత్రను ప్రారంభించారు. వేణు,సిద్ధు, నరేందర్ స్వాములు శుక్రవారం ఉదయం తాండూర్ గ్రామంలోని త్రిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప నామస్మరణ చేస్తూ భక్తిశ్రద్ధలతో శబరిమలై పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.అయ్యప్ప స్వామిపై ఉన్న అపార భక్తితో కఠినమైన పాదయాత్రకు బయలుదేరిన స్వాములకు గ్రామస్తులు, భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో యాత్ర సుఖసంతోషాలతో విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వంశీకృష్ణ గౌడ్, గంగాధర్ స్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఎ.ఎస్.డి.డి. జాబితా ఓటర్ల నమోదుకు మరో అవకాశం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఆబ్సెంట్, వలస, మరణించిన, డూప్లికేట్ జాబితాలో గుర్తించబడిన ఓటర్లకు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా ఆదేశాల మేరకు ఎ.ఎస్.డి.డి. జాబితాలో గుర్తించబడిన అర్హులైన ఓటర్లు, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ను సమర్పించడం ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 7వ తేదీ నుండి జిల్లాలోని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఎ.ఎస్.డి.డి. జాబితాలో ఉన్న ఓటర్లను అప్రమత్తం చేసి, వారికి ఈ అదనపు అవకాశంపై అవగాహన కల్పించడంతో పాటు, ఎన్యూమరేషన్ ఫారమ్‌లను స్వీకరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎ.ఎస్.డి.డి. జాబితాలో పేర్లు ఉన్న అర్హులైన ఓటర్లు నిర్ణీత విధానంలో పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు సమర్పించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించే ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల ప్రకారం అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.



ఏఆర్ఎస్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన

జన్నారం, నవంబర్ 6 (వుదయం విలేఖరి)

జన్నారం మండల కేంద్రంలోని ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున మధ్యాహ్నం స్థానిక ఎస్సై జి. ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..సోషల్ మీడియాలో ఎటువంటి అసభ్యకర పోస్టులు పెట్టవద్దని, ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బ్యాంకు తదితర వ్యక్తిగతక విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎటువంటి ఓటీపీలు చెప్పరాదని, వాట్సాప్ లలో వచ్చే అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించి అనుకున్న లక్ష్యాలను చేరుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ ముత్యం సతీష్, లెక్చరర్స్ మోహన్, సత్తన్న, రాజం, రవి, శ్రావ్య, ప్రవళిక, సరిత, జోష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కవ్వాల్ టైగర్ జోన్ డీనోటిఫై చేయాలి

- **ఢిల్లీ బృందానికి వినతి**
- **టైగర్ జోన్ తో నిరుద్యోగం పెరిగి,ఆర్థికంగా కుదేల వుతున్న ప్రజలు**

జన్నారం,నవంబర్ 6 (వుదయం విలేఖరి)



కవ్వాల్ అభయారణ్యం పులుల నివాసానికి అనుకూలం కాదని, కవ్వాల్ టైగర్ జోన్‌ను డీనోటిఫై చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త భూమా చారి ఆధ్వర్యంలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్, ఢిల్లీ బృందంను కలిసి వినతి పత్రం అందజేశారు.మా జీవనం అడవితో ముడిపడి ఉందని,2012 సంవత్సరం నుండి కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రకటించిన తర్వాత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పులుల సంఖ్య పెరగలేదు, పులుల రాకపోకలు లేవు, పులుల రక్షణకు ఈ ప్రాంతం అనుకూలం కాదని,యంత్రాలతో వ్యవసాయం చేసుకోవడానికి వీలు లేదని,ఆదివాసీలు, చేతి వృత్తిదారులకు ఉపాధి లేక గల్ఫ్ దేశాలకు పొట్టకూటి కోసం వెళుతున్నారని, కవ్వాల్ ప్రాంతంలో అభివృద్ధి కుంటుపడిందని,పశువుల కాపరులకు అటవీ శాఖ వారి ఇబ్బందులు ఎదురవుతున్నాయని,పెట్టుబడి లేక, ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నామని,స్థానిక అభివృద్ధికి, విద్యకు, వైద్యానికి అవకాశం లేదని , ప్రపంచంలోనే నాలుగవ స్థానంలో అత్యధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతం ఇది అని ఇక్కడ పులులు ఉండడానికి అవకాశం లేదని, ఉపాధి లేదని,అలాగే 1994 నుండి వంద శాతం కవ్వాల్ ప్రాంతంలో ప్రజలు నివసిస్తున్నారని, అటవీ హక్కులు, పట్టాలు, గ్రామాల అభివృద్ధికి టైగర్ జోన్ అడ్డంకిగా మారిందని వినతి పత్రంలో పేర్కొన్నారు.కావున 1972 చట్టం 38W(2) ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కవ్వాల్ టైగర్ జోన్‌ను డీనోటిఫై చేయాలని, జన్నారం కోర్ ఏరియా ప్రజలకు న్యాయం చేయాలని బృందాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అజ్మీర బద్రినాయక్, బెదడ గోపాల్, బొంతల లక్ష్మణ్,సులువ జనార్దన్, చంద్రమౌళి సత్తయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి

- **అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి**
- **AISA రాష్ట్ర కో కన్వీనర్ జీవియం విఠల్ డిమాండ్**

కామారెడ్డి, నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):-

జిల్లాలో విద్యాశాఖలో అక్రమ డిప్యూటేషన్లపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అన్ని డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కో కన్వీనర్ జీవియం విఠల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లడానికి దూరమవుతుందని వారికి స్థానికంగా ఉన్న పాఠశాలలో డబ్బులు ఇచ్చి డిప్యూటేషన్ వేసుకుంటున్నారు. దీని వలన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. ఈ డిప్యూటేషలను పూర్తిగా నిబంధన విరుద్ధంగా జరుగుతున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యాశాఖ నిబంధనలను నిర్లక్ష్యం చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాల్సిన అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలకడం సిగ్గు చేటు అన్నారు. జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తే విద్యా శాఖ అధికారులకు పంపుతున్నారు తప్ప వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికే వత్తాసు పలుకుతున్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటేషన్ పేరుతో వచ్చిన అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారిగా చలామణి అవుతున్నారు. అనుమతులు



లేకుండా నిర్వహిస్తున్న నారాయణ, చైతన్య, ఇతర ప్రయివేట్ , కార్పొరేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పేరుమడ్ల బుల్లెట్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు రోహిత్, జిల్లా నాయకులు లింగం, గడం రవి, సంప్రీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణమే లక్ష్యం

జిల్లా ఎస్పీ నికిత పంత్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా,ఈగల్ ఫోర్స్ తెలంగాణ సహకారంతో ఈరోజు జిల్లా ఎస్పీ నితికా పంత్,ఐపీఎస్ ఆధ్వర్యంలో గంజాయి వినియోగానికి అలవాటుపడిన వ్యక్తులు,గంజాయి విక్రయాలకు సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించి ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో నేరుగా మాట్లాడి గంజాయి వినియోగానికి గల కారణాలు, వారి కుటుంబ నేపథ్యం, ప్రస్తుత జీవన పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు, కుటుంబ పోషణ బాధ్యతలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ సైతం వారితో మాట్లాడి గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గంజాయి వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత జీవితంపై పడే ప్రతికూల ప్రభావాలు, కుటుంబ సభ్యులు ఎదుర్కొనే ఇబ్బందులు, ఆర్థికంగా ఎదురయ్యే నష్టాలను వివరించారు. ఒక వ్యక్తి గంజాయి వ్యసనానికి బానిస కావడం వల్ల అతని ఆరోగ్యంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితి, కుటుంబ పోషణ, పిల్లల భవిష్యత్తు, కుటుంబ సంబంధాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.

వ్యసనం కారణంగా కుటుంబాలు ఎదుర్కొనే పరిస్థితులను గుర్తించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలోని కాగజ్‌నగర్, ఈస్గాం మండలాలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, మహారాష్ట్రలోని చంద్రాపూర్, రాజురా తదితర ప్రాంతాల నుంచి గంజాయి అక్రమ రవాణా, సరఫరా జరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మాదకద్రవ్యాల వినియోగం,విక్రయాలు లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మాదకద్రవ్యాల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కోసం 1908 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా వాట్సాప్ నంబర్ 8712671111 కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, ఆసిఫాబాద్ టౌన్ సిఐ రవి,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు స్లేట్ విద్యార్థినిలు ఎంపిక

జన్నారం, నవంబర్ 6 (వుదయం విలేఖరి)



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో నిర్వహించిన జోనల్ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థినిలు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.బాస్కెట్ బాల్ అండర్–14 బాలికల విభాగంలో స్లేట్ సీబీఎస్సీ నుండి రాథోడ్ శృతిక – 7వ తరగతి మరియు స్లేట్ హైస్కూల్ నుండి పెంచాల అవంతిక – 8వ తరగతి ఉత్తమ ఆటతీరును ప్రదర్శించి జోనల్ స్థాయి నుండి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు.జోనల్ స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలను స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సమగ్ర వికాసం సాధ్యమవుతుందని, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపాల్స్ షరీన్ ఖాన్ ప్రియ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు బానోత్ సంతోష్, మంతెన నాగేష్, జ్యోత్స్న, వినోద్, నాగరాజ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సిలువ గుట్ట అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలి

లక్షెట్టిపేట, నవంబర్ 6 (వుదయం న్యూస్):




మోదెల శివారులోని సిలువ గుట్టపై జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలను వెంటనే అరికట్టి గుట్టను పరిరక్షించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిలువ గుట్టను సందర్శించిన వారు అక్కడ తవ్వకాలు జరుపుతున్న జేసీబీ యంత్రాలు, టిప్పర్లను అడ్డుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. సిలువ గుట్ట నుంచి అనుమతులు లేకుండా మట్టిని తవ్వి తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల గుట్ట స్వరూపం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మైనింగ్ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే మండలవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సీపీఐ నాయకులు తెలిపారు.

దివ్యాంగుల చిన్నారుల సృజనాత్మకత అద్భుతం

డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్


ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 6 :



దివ్యాంగ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రత్యేక ప్రతిభను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కైలాస్‌నగర్ విజయ డైరీ సమీపంలో ఉన్న దివ్యాంగుల విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా ఏర్పాటు చేసిన వివిధ ఆహార పదార్థాల స్టాళ్లను సందర్శించి, వాటిని రుచి చూసి చిన్నారుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను జాలితో కాకుండా ప్రోత్సాహం, గౌరవంతో చూడాలన్నారు. సరైన విద్య, అవకాశాలు కల్పిస్తే దివ్యాంగ విద్యార్థులు సైతం అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయిచరణ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నాగిరెడ్డిపేట,వుదయం



నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామానికి చెందిన సాయిచరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సాయిచరణ్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రైతు సంక్షేమం.. ఆదివాసీ అభ్యున్నతికి కేసీఆర్ పాలనే ఆదర్శం


మాజీ మంత్రి జోగు రామన్న విమర్శ

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 6 :

రైతు సంక్షేమం, ఆదివాసీల అభ్యున్నతికి కేసీఆర్ పాలనలో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. జైనథ్ మండలం బెల్గాం గూడ గ్రామంలో నిర్వహించిన దీపావళి దండారి వేడుకల్లో ఆయన పాల్గొని ఆదివాసీలతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఆదిలాబాద్ అభివృద్ధికి ఎన్నో హామీలు ఇచ్చిన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని జోగు రామన్న విమర్శించారు. జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు తీసుకురావడంపై వారు దృష్టి సారించడం లేదన్నారు. హామీలకే పరిమితం కాకుండా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జిల్లాకు నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.

రైతుల కోసం ముందుచూపుతో చర్యలు..

కేసీఆర్ పాలనలో రైతులకు రైతుబంధు, బోరు బావుల సదుపాయం వంటి పథకాల ద్వారా అండగా నిలిచామని జోగు రామన్న పేర్కొన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో పంటలు దెబ్బతింటున్న తరుణంలో చనాకా–కొరాటా ప్రాజెక్టు, పెన్‌గంగ పంపుహౌస్ నుంచి నీటిని విడుదల చేయడం వల్ల కొంతమేర పంటలను కాపాడుకునే అవకాశం కలిగిందన్నారు. రైతుల అవసరాలను గుర్తించి సాగునీటి విషయంలో చర్యలు తీసుకోవడం కేసీఆర్ ముందుచూపునకు నిదర్శనమని అన్నారు. ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా కొమురం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించడంతోపాటు జోడేఘాట్‌లో రూ.25 కోట్లతో మ్యూజియం నిర్మాణం చేపట్టామని గుర్తుచేశారు. గిరిజన గ్రామాల్లో రహదారులు, విద్య, వైద్యం, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సదుపాయాలు కల్పించామని, అర్హులకు భూమి పట్టాలు అందించామని తెలిపారు. ఆదివాసీల జీవన ప్రమాణాలు



మెరుగుపడేలా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్శెట్టి గోవర్ధన్, లింగారెడ్డి, రామ్‌రెడ్డి, పురుషోత్తం, నితిన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మద్దుల ఉశన్న, గణేశ్ యాదవ్, వెంకన్న, భోజన్న, పొంద్రు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరును మరింత మెరుగుపర్చాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మహబూబ్ నగర్ , వుదయం ప్రతినిధి



ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరును మరింత మెరుగుపరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సమగ్ర శిక్షా, పీఎం శ్రీ పథకాలు, వివిజి రాంజీ, చేయూత పింఛన్ల దరఖాస్తులు విచారణ, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై శుక్రవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ఆయా శాఖల కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, నిర్దేశిత లక్ష్యాల సాధనపై సమీక్షించారు. జిల్లా కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,డి ఆర్.ఓ ఏ.నిర్మల,సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాలకు కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా నిధుల వ్యయాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పీఎం శ్రీ పథకం కింద రూ.538 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు కాలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 794 పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ఫలితాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పథకం అమలుపై ముఖ్యమంత్రి ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

2026–27 ఆర్థిక సంవత్సరానికి సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.1,763 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వివరించారు. సమగ్ర శిక్ష, వివిజిరాంజీ పథకాలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులు చేపట్టాలని సూచించారు. పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు యూనిఫారాలు, పాఠశాల కిట్లు అందించేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. తాగునీటి సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించి వినియోగించుకోవాలని, అవసరమైన చోట ప్రైవేట్ బోర్‌వెల్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, కొత్త బోర్‌వెల్ల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి తాగునీటి కమిటీలను ఏర్పాటు చేసి, జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులను సభ్యులుగా నియమించాలని ఆదేశించారు. జిల్లా కమిటీ ప్రతి వారం సమావేశమై తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని, నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయిలోనూ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్లు, బహిరంగ బావులు తదితర తాగునీటి వనరులకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లలో ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి వృథాను అరికట్టాలని, అక్రమ కనెక్షన్లు, ట్యాపింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వివిజి రాంజీ ద్వారా 12 కోట్ల పనిదినాల లక్ష్యం

వివిజి రాంజీ పథకం ద్వారా చేపట్టే పనులు నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని, మార్చి నెలాఖరు నాటికి రాష్ట్రవ్యాప్తంగా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యాన్ని సాధించాలని సీఎస్ సూచించారు. ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని, గత రెండేళ్లతో పోలిస్తే గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సీఎస్ సూచించారు. ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, మొదటి విడతలో మరో లక్ష ఇళ్ల మంజూరు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని, వీటిని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. దీపావళి సందర్భంగా చేపట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా పూర్తయిన ఇళ్లకు నూతన లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, లబ్ధిదారుల ఇళ్లలో నిర్వహించే వేడుకలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. ఇందుకోసం 'మన ఇసుక – మన వాహనం' యాప్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా సిమెంట్ బస్తాను రూ.230కే అందించే సబ్సిడీ ప్రయోజనం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కేంద్ర పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనలో ప్రతి జిల్లా మెరుగైన పనితీరు కనబరచాలని సీఎస్ సూచించారు. కేంద్ర పథకాల పురోగతి ముఖ్యమంత్రి డాష్‌బోర్డులో నమోదవుతున్నందున అధికారులు ఎప్పటికప్పుడు వివరాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

కేటీఆర్.. ముందు సొంత చెల్లి ప్రశ్నలకు జవాబివ్వు!

- **9న ఐటీ టవర్ ప్రారంభానికి మంత్రి శ్రీధర్‌బాబు రాక**
- **డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేశ్ జాదవ్**

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 6 :



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు ఇంద్రవెల్లిలో తన సోదరి కవిత చేసిన విమర్శలకు సమాధానం చెప్పాలని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేశ్ జాదవ్ అన్నారు. చనాకా–కొరాట బ్యారేజీ నిర్మాణ వ్యయం రూ.350 కోట్ల నుంచి రూ.1,800 కోట్లకు పెరిగినా జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదని ఆరోపించారు. ఈ అంశాలపై సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

9న ఐటీ టవర్ ప్రారంభం

ఈ నెల 9న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నారని నరేశ్ జాదవ్ తెలిపారు. నూతనంగా నిర్మించిన ఐటీ టవర్‌ను ఆయన ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఐటీ టవర్ అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాను ఐటీ రంగంలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.

ప్రాజెక్టులపై సమాధానం చెప్పాలి

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని నరేశ్ జాదవ్ ఆరోపించారు. ప్రాజెక్టుల అంచనా వ్యయాలు పెరగడం, నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు తలెత్తినప్పుడు గత పాలకులు బాధ్యత వహించాలన్నారు. ప్రజాధనంతో చేపట్టిన ప్రాజెక్టులపై సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు.

ఎల్‌నినోను రాజకీయాలకు వాడుకోవద్దు

దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతుంటే తెలంగాణలోనే కరువు ఉన్నట్లు కేటీఆర్ మాట్లాడటం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలను రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవద్దని హితవు పలికారు. కరువు ప్రభావిత మండలాలను గుర్తించి రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందని నరేశ్ జాదవ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలతో అర్హులైన కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందన్నారు. త్వరలో ఒంటరి మహిళలు, దివ్యాంగులకు కొత్త పింఛన్లు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోయిన బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన అసహనంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

గత పదేళ్లలో చేసిన అప్పులు, ప్రాజెక్టుల ఖర్చులు, రైతులకు అందని సాగునీరు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపై కేటీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు. దీపావళి సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న పేద కుటుంబాలు తమ సొంతింట్లో సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజర్ పాషా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ కుమార్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగేల నర్సింగ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్, బండి దేవదాస్ చారి, అత్తర్ అలీ, మల్యాల కరుణాకర్, గౌలి సంజీవ్ కుమార్, బెజ్జంకి అనిల్ కుమార్, గుడిపల్లి నగేష్, సామ రూపేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ఇందూరు:

నగరంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 17, 19వ డివిజన్ల లో శుక్రవారం రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు 20 లక్షల కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. ఆ నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి ఇందూరు అభివృద్ధి పై చర్చించానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో ఎమ్మెల్యే ఫండ్ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని గుర్తు చేశారు. కార్పొరేషన్ లో ఉన్న బడ్జెట్ తో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, చింతా ప్రసూన, పసునూరి రాము, మమత శివ, మాయావార్ సాయిలు, సంతోష్ పాల్గొన్నారు.



జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు

దండేపల్లి: నవంబర్ 06 (వుదయం విలేఖరి)

రెబ్బనపల్లి ఉన్నత పాఠశాలలో జోనల్ స్థాయి వాలీబాల్ అండర్ 14 ఇయర్స్ బాలబాలికల సెలక్షన్స్ మరియు పోటీలను శుక్రవారం లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో ముందుండాలని వాలీబాల్ ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా మరియు సామాజికంగా అనేక రకాల ప్రయోజనాలు లభిస్తాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రి రాజు,స్థానిక సర్పంచి కందుల కళ్యాణి అశోక్, ఉపసర్పంచ్ ఊరటి వినోద్ కుమార్,గ్రామ పెద్దలు కందుల అశోక్,కొట్టె సత్తన్న, కొట్టే శ్రీనివాస్,బండ రాకేష్,బత్తుల శేఖర్, ఎస్జిఎఫ్ జిల్లా సెక్రెటరీ యాకూబ్,పోటీల ఆర్గనైజర్ సెక్రెటరీ గాజుల శ్రీనివాస్ ఉమ్మడి జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు,స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు,ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మంత్రి రాజుగారు పోటీలను ప్రారంభిస్తూ మంచి క్రీడా స్ఫూర్తి తో ఆడాలని కోరడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ అక్కల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడాకారులు విజయాన్ని అపజయాన్ని సమానంగా స్వీకరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిధులు పోటీలను ప్రారంభించారు.




మంగి నుండి కాకో ఆలయానికి పాదయాత్ర

దండేపల్లి: నవంబర్ 06 (వుదయం విలేఖరి)

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం మంగి గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజనులు దండేపల్లి మండలం గుడిరేవులోని పద్మల్పూరి కాకో ఆలయానికి పాదయాత్రగా తరలివచ్చారు కాకో ఆలయంలో కొనసాగుతున్న దండారి గుస్సాడి ఉత్సవాల వేడుకలకు పాదయాత్రగా గురువారం రాత్రి బయలుదేరి శుక్రవారం ఉదయం గుడిరేవు పద్మల్పూరి కాకో ఆలయానికి కాలినడకన చేరుకున్నారు. అనంతరం గోదావరి నదిలో స్నానాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు.అక్కడి నుండి డప్పు దరువులతో గుస్సాడీ వేషధారణతో గంగా జలంతో బయలుదేరి కాకో అమ్మవారికి ప్రత్యేక పూజలు జలాభిషేకం నిర్వహించి గిరిజన సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

క్రీడాకారునికి ఆర్థిక సాయం

హసన్ పర్తి, నవంబర్6 (వుదయం ప్రతినిధి):



హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు మేకల బాలయ్య (బాలు) కొంత కాల ంగా ఆరోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తోటి క్రీడాకారులు తమ గురువైన తిరునగిరి నరసింహ రిటైర్డ్ (పిడి) ద్వారా నిధులను సేకరించి శుక్రవారం బాలయ్యకు అందజేశారు. ఇట్టి మొత్తాన్ని వైద్య ఖర్చుల నిమిత్తం ఉపయోగించనున్నట్లు నరసింహ తెలిపాడు. శుక్రవారం బాలయ్య ఇంటికి చేరుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిని ప్రత్యక్షంగా చూసి బాలయ్య ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుటకు అతని చిన్ననాటి స్నేహితులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరాడు. నరసింహం సార్ చేతుల మీదుగా నేడు 55 వేల రూపాయలను బాలయ్య కు అందజేశారు. జన్ను ఆరోగ్యం, వల్లాల రమేష్, పెద్దమ్మ నరసింహారాములు, బయ్యా సదానందం, తాళ్ళపెల్లి రాముడు, మానుపాటి అంజయ్య, వెలిసోజు బ్రహ్మచారి, మేకల చెన్నయ్య, చాతల్ల సదానందం, మాటేటి కుమారస్వామి, దాడి సుధాకర్, ఉచిత సుధాకర్, ఎలుకరాజు సదానందం, మట్టేడ యుగంధర్, మేకల రవీందర్, నాగమల్ల శ్రీధర్, తదితరులు ఉన్నారు.

విబిజిరాంజీ పథకం కింద కూలీలకు పెద్ద ఎత్తున పని కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



ఏలినో ప్రభావం వల్ల కూలీలు వలసలకు పోకుండా స్థానికంగానే విబిజి రాంజీ పథకం ద్వారా కూలీలకు 125 రోజుల పని కల్పించాలని కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని సచివాలయం నుండి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సమగ్ర శిక్ష అభియాన్ పీఎం శ్రీ పథకం నిధుల ఖర్చు, త్రాగునీటి సరఫరా ,విబిజి రాంజీ పథకం కింద కూలీలకు పని దినాలు కల్పన కరువును ఎదుర్కోవడం చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిశీలన రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ఇందిరమ్మండ్ల ఉచిత ఇసుక భూసేకరణ పైన పేర్కొన్న పథకాలపై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్య కార్యదర్శితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైన పేర్కొన్న పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ పీఎం శ్రీ పథకం నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. టెలినో ప్రభావం వల్ల త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలన్నారు వి బి జి రామ్ జి పథకం ద్వారా అర్హులైన కూలీలకు 125 రోజుల పని కల్పించాలని వలసలు నివారించాలన్నారు. ఈ పథకం కింద గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడి భవనాలు జలసిరి పథకం కింద ఊట కుంటలు ఇంకుడు గుంతలు బోర్వెల్ రీఛార్జి పనులు వంటి వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు చేయుట పింఛన్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పనులు గ్రేడింగ్ చేపట్టాలన్నారు. ఈనెల 9న దీపావళి పండుగ మన ఇంట్లో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించాలన్నారు. ఉచిత ఇసుకను అందించాలన్నారు వివిధ ప్రాజెక్టుల కొరకు చేపట్టిన భూసేకరణ వేగవంతం చేసి సంబంధిత రైతులకు నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఇండ్ల మంజూరు కి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి చారించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెకర్ యువరాజ్ మర్మట్, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి ,ఆసిఫాబాద్ ఆర్డిఓ లోకేశ్వరరావు తో కలిసి జిల్లా కలెక్టర్ కె. హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పాఠశాలల్లో మౌలిక వసతులు వివిజి రాంజీ పథకం ద్వారా కూలీలకు 125 పని దినాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సచ్చిదానంద చారి, డిపిఓ బిక్షపతి ,హౌసింగ్ ఇంచార్జి పీ డి వేణు గోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

ఎకో ఫ్రెండ్లీ దీపావళి అనే అంశం పైన వర్క్ షాప్



మహబూబ్ నగర్, వుదయం ప్రతినిధి

స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), మహబూబ్నగర్ నందు ఈరోజు అనగా శుక్రవారం తేదీ 6 /11/2026 నాడు ఉదయం 10 గంటలకు వృక్షశాస్త్ర విభాగానికి చెందిన ఎకో క్లబ్ ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకొని ఎకో ఫ్రెండ్లీ దీపావళి అనే అంశం పైన వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలకు చెందిన విద్యార్థినిలు బంకమన్ను, గోధుమపిండి, నారింజపండు ,నిమ్మ పండు తొక్కలు మరియు ఉసిరి ఫలాలతో తయారుచేసిన ప్రమిదలను ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రమిదలు పర్యావరణానికి అనుకూలంగా మరియు కాలుష్య రహితంగా ఉంటాయని వీటి ప్రాముఖ్యతను కళాశాల విద్యార్థినిలకు వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు నీరు ఉండే బీకార్లో ఉపరితలంపైన గానుగ నూనె వేసి వాటితో దీపాలను వెలిగించడం జరిగింది అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ గారు మాట్లాడుతూ దీపావళి పండుగ హిందూ సంప్రదాయంలో భాగమని దీనిని పర్యావరణ అనుకూలమైన పదార్థాలతో తయారుచేసిన ప్రమిదలను ఉపయోగించి జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు ఎకో క్లబ్ సభ్యులు డా. జె శ్రీదేవి , డా. కే సుధీర్, డా.ఐ.శ్రీవాణి డా.కే .శ్వేతారాణి ,డా. ఎస్ త్రివేణి , డా. బి మధుసూదన్ , వివిధ తరగతుల విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- **పెండింగ్ సన్నబియ్యం డెలివరీ, డిఫాల్ట్ మిల్లర్ల నుంచి బకాయిల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి**
- **సివిల్ సప్లైస్ డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**

మహబూబ్ నగర్ , వుదయం ప్రతినిధి



ఖరీఫ్ 2026–27 ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న సన్నబియ్యం డెలివరీతో పాటు డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ బకాయిల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని సివిల్ సప్లైస్ డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం మహబూబ్‌నగర్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల డీసీఎస్‌ఓలు, డీఎంలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ధాన్యం సేకరణ, సన్నబియ్యం డెలివరీ, బకాయిల రికవరీ తదితర అంశాలపై సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. రైస్ మిల్లర్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సన్నబియ్యాన్ని ప్రభుత్వానికి అందించేలా జిల్లా, మిల్లుల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పెండింగ్ ఎక్కువగా ఉన్నందున సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి డెలివరీలను వేగవంతం చేయాలన్నారు.

డిఫాల్ట్ మిల్లర్ల నుంచి బకాయిల వసూలుకు చర్యలు

జీఓ ఎంఎస్ నంబర్ 17 ప్రకారం నిర్దేశించిన 45 రోజుల గడువులోగా, అంటే డిసెంబర్ 2, 2026లోపు, డిఫాల్ట్ మిల్లర్ల నుంచి పెండింగ్ సన్నబియ్యాన్ని లేదా దానికి సమానమైన నగదును తప్పనిసరిగా రికవరీ చేయాలని ఆదేశించారు. సంబంధిత జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో మిల్లర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వసూలు చేయాలని సూచించారు. వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో డిఫాల్ట్ మిల్లర్లు అధికంగా ఉన్నందున రికవరీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ బకాయిలను నిర్దేశిత విధివిధానాల ప్రకారం రెవెన్యూ రికవరీ చట్టం కింద వసూలు చేయాలని, అవసరమైన ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ల నుంచి పొంది చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

అక్రమాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలి

ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు సన్నబియ్యం విక్రయించడం, తూకాల్లో మోసాలకు పాల్పడటం వంటి అక్రమాలను అరికట్టేందుకు నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే దుకాణాలు, మిల్లర్లు, వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని, అవసరమైన సందర్భాల్లో పీడీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి

ఖరీఫ్ 2026–27 ధాన్యం సేకరణ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని కొనుగోలు ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో (PPC) అవసరమైన మౌలిక సదుపాయాలు, పరికరాలు, సిబ్బంది తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం PCSAPలో ఎల్–3 (L3) గ్రేడింగ్ సాధించినప్పుడే OPMS ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల అన్ని కొనుగోలు కేంద్రాలు నిర్దేశిత ప్రమాణాలను సాధించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

అర్హత కలిగిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపు


ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన రైస్ మిల్లర్ల నుంచి బ్యాంకు గ్యారంటీలు (BGs) తీసుకుని ధాన్యం కేటాయిస్తామని డైరెక్టర్ స్పష్టం చేశారు. మిల్లర్ అసోసియేషన్ ప్రతిపాదనలతో సంబంధం లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన మిల్లర్లకు ధాన్యం కేటాయించాలన్నారు. మిల్లర్ల గత సీజన్ల కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR) పనితీరును పరిగణనలోకి తీసుకుని అర్హుల జాబితాను ముందుగానే సిద్ధం చేయాలని, ధాన్యం కేటాయింపులో జాప్యం జరగకుండా మిల్లులకు ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. సమీక్షా సమావేశం అనంతరం సివిల్ సప్లైస్ డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ను కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సమావేశంలో చర్చించిన అంశాలను వివరించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ కమిషనర్ (ప్రొక్యూర్‌మెంట్) కొండల్‌రావు, జీఎం (పీడీఎస్) సాయి అరుణ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల డీసీఎస్‌ఓలు, డీఎంలు, డీటీలు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలను ప్రశ్నిస్తే అరెస్టులా...?

- **కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలరాజు యాదవ్ అరెస్టు దుర్మార్గం**
- **ప్రశ్నించే గొంతులను పోలీసు చర్యలతో ఆపలేరు**
- **కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే వారే సర్కార్ టార్గెట్**
- **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

పర్వతగిరి , నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)

ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ, అధికార కాంగ్రెస్ పార్టీ నేతల వ్యాఖ్యలను ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ నాయకుడు బాలరాజు యాదవ్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని పత్రిక ప్రకటనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న రాజకీయ విమర్శలకు సమాధానం చెప్పడం ప్రతి నాయకుడికి ఉన్న ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న బల్మూరి వెంకట్ వ్యాఖ్యలకు బాలరాజు యాదవ్ రాజకీయంగా స్పందిస్తే పోలీసు కేసులతో అణచివేయాలని చూడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షాల బాధ్యత అన్నారు. అధికారంలో ఉన్నవారు చేసే విమర్శలు రాజకీయమైతే, ప్రతిపక్షాలు ఇచ్చే సమాధానాలు నేరాలుగా ఎలా మారుతాయని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను భయభ్రాంతులకు గురిచేయడం



ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, వాటిని గుర్తుచేసే ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు దిగడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని అరెస్టులతో భయపెట్టడం కాకుండా, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వంపై ప్రజల్లో మరింత వ్యతిరేకతను పెంచుతాయని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరు మార్చుకోవాలని, ప్రతిపక్షాల గొంతును అణచివేయాలనే ప్రయత్నాలను మానుకోవాలని మేడే రాజీవ్ సాగర్ డిమాండ్ చేశారు. బాలరాజు యాదవ్‌పై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకుని, ఆయనను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారు.

కాంగ్రెస్ హామీల అమలుపై డిమాండ్

బీఆర్ఎస్ నేత నవంబర్ 6న ఖానాపురంలో ప్రశ్నించారు



ఖానాపురం, నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):
ఖానాపురంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ రాష్ట్ర నాయకుడు, జిల్లా కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్ నవంబర్ 6న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని ప్రజల తరపున ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు మూడు లక్షల 65 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అయితే 60 వేల మందికి మాత్రమే మంజూరు లభించిందని చెప్పారు. మంజూరు పొందిన లబ్ధిదారులకు తులం బంగారం ఇప్పటివరకు అందలేదని ఆయన ఆరోపించారు. ఈ జాప్యంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. హామీల అమలు ఎప్పటికి పూర్తవుతుందో పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 13 లక్షల మంది లబ్ధిదారులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెక్కులు అందించారని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ వివరాలను ప్రస్తుత పరిస్థితితో పోల్చారు.

వృద్ధులు, వికలాంగులకు ప్రకటించిన విధంగా పెన్షన్లు ఎప్పుడు పెంచి అందిస్తారో ప్రభుత్వం చెప్పాలని ఆయన కోరారు. కొత్త పెన్షన్లను ఎప్పుడు మంజూరు చేస్తారో లబ్ధిదారుల తరపున స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో 420 బుటకు సంబంధించిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో కూడా పత్రికాముఖంగా వెల్లడించాలని బీఆర్ఎస్ నాయకుడు కోరారు. హామీలపై స్పష్టమైన గడువు ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. హామీల అమలుపై ప్రకటన రాకపోతే లబ్ధిదారులతో కలిసి భారీ నిరసన, ధర్నా, రాస్తారోకో చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

నిధులు, నిర్మాణ పురోగతిపై రికార్డుల పరిశీలన



వరంగల్ అర్బన్, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి):
వరంగల్ అర్బన్‌లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్వహణపై రాష్ట్ర ఎన్‌హెచ్‌ఎం బృందం నవంబర్ 6న సమీక్ష నిర్వహించింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్యక్రమాల అమలు తీరు, నిధుల వినియోగం, కొత్త భవనాల నిర్మాణ పురోగతిపై రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర ఎన్‌హెచ్‌ఎం అధికారులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నందిత, ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాస్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, ఇతర అధికారులతో చర్చించారు. పరిశీలన అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై పలు సూచనలు చేశారు. ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాస్ పైడిపల్లిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఆరోగ్య సమాచారాన్ని, నివేదికలను సంబంధిత పోర్టళ్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని స్పష్టం చేశారు. సమీక్షలో డిప్యూటీ డాక్టర్ ఐ. ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాజిదా, డాక్టర్ ఇక్తిదార్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ రవీందర్, డాక్టర్ మానస శ్యామల పాల్గొన్నారు. స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, సూపరింటెండెంట్ అనిల్ కుమార్, కార్యాలయ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు కూడా హాజరయ్యారు. జిల్లాలో నిధుల వినియోగం, ఆరోగ్య కార్యక్రమాల అమలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్వహణపై అధికారుల దృష్టి నిలిచింది. కొత్త భవనాల నిర్మాణ పురోగతిని రికార్డుల ఆధారంగా పరిశీలించిన అధికారులు, సేవల నాణ్యతతోపాటు సమాచార నమోదు క్రమబద్ధంగా ఉండాలని సూచించారు. పైడిపల్లి కేంద్రం తనిఖీలో శ్రీనివాస్ సిబ్బంది నిర్వహణ తీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి సంబంధిత ఆరోగ్య వివరాన్ని, నివేదికను ఆయా పోర్టళ్లలో సమయానుకూలంగా నమోదు చేయాలని చెప్పారు.

డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసుల్లో జరిమానా

వరంగల్లో రెండు రోజుల విచారణకు 52 మంది హాజరు



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 6.
వరంగల్లో గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు నమోదైన వివిధ కేసుల నిందితులను పోలీసులు ఎక్సైజ్ మేజిస్ట్రేట్ దాస్యం రంగనాథస్వామి ఎదుట హాజరుపరిచారు. డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, నిషేధిత మూడు ముక్కలాట కేసుల్లో మొత్తం 52 మందిపై విచారణ జరిగింది. నిందితులు తమ తప్పును అంగీకరించడంతో మేజిస్ట్రేట్ వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగంగా మద్యం సేవించడం, నిషేధిత జూద క్రీడలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని మేజిస్ట్రేట్ రంగనాథస్వామి హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి నేరాలకు మరోసారి పాల్పడి పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు.

కేసుల వారీగా చూస్తే డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన నిందితులు 44 మంది ఉన్నారు.

నిషేధిత మూడు ముక్కలాట ఆడిన కేసుల్లో 8 మంది ఉన్నారు. వర్ధన్నపేట, సంగెం, గీసుగొండ, ఎనుమాముల, రాయపర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులనే కోర్టుకు తీసుకొచ్చారు. తప్పులు పునరావృతం చేయబోమని నిందితులు హామీ ఇచ్చారు. కోర్టు విధించిన అపరాధ రుసుముగా మొత్తం రూ.31 వేల జరిమానా చెల్లించారు. చార్జిషీట్లతో నిందితులను కోర్టులో హాజరుపరిచిన పోలీసు సిబ్బందిలో బండారి శ్యామ్, పరకాల రవి, యర్ర రాజు, కార్తీక్, నాగభూషణం, కుమార్ తదితరులు ఉన్నారు.

అన్నారం షరీఫ్‌లో పర్యావరణ పనులు ప్రారంభం

నవంబర్ 6న ఇంకుడు గుంతలకు ముగ్గు పోసి మొక్కలు నాటారు



పర్వతగిరి , నవంబర్ 06 (వుదయం ప్రతినిధి): పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో నవంబర్ 6న గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. భూగర్భ జలాలను పెంచే లక్ష్యంతో ఇంకుడు గుంతల నిర్మాణానికి ముగ్గు పోశారు. గ్రామ పచ్చదనాన్ని పెంపొందించేందుకు రెవెన్యూ ప్లాంటేషన్ పనులు కూడా చేపట్టారు. రెవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా గ్రామంలోని పలుచోట్ల మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ గౌడ్, ఉపసర్పంచ్ గొడుగు ఏకాంత్, పంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు కార్యక్రమంలో పాల్గొని పనులను ప్రారంభించారు.

గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను కలిపి ముందుకు తీసుకెళ్లే చర్యలుగా ఈ పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలో పచ్చదనం పెంచడంతో పాటు భావితరాలకు నీటి ఎద్దడి లేకుండా చూడటానికి ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం ఉపయోగపడతాయని నాయకులు, అధికారులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ మేట్ భాషబోయిన సుధాకర్ పాల్గొన్నారు. ఉపాధి హామీ కూలీలు సంతోష్, రవి, నరసయ్య, సాయిలు, మంజుల తదితరులు పనుల్లో భాగస్వాములయ్యారు. అన్నారం షరీఫ్ గ్రామంలో నీటి సంరక్షణ, పచ్చదనం పెంపు లక్ష్యాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

సైబర్ మోసాల లింకులపై సీఐ సతీష్ హెచ్చరిక

అపరిచిత లింకులతో వ్యక్తిగత డేటాకు ముప్పు



చిట్యాల,నవంబర్ 06(వుదయం ప్రతినిధి)
అంటూ వాట్సాప్ గ్రూపుల్లో గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులు సైబర్ మోసాలకు దారి తీస్తాయని చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. సతీష్ హెచ్చరించారు. నవంబర్ 06న ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఉచిత రీఛార్జ్, ప్రభుత్వ పథకాల డబ్బులు, లాటరీ లేదా బోనస్ పేరుతో వచ్చే సందేశాలు నమ్మేలా లింకులను పంపుతున్నారని వై. సతీష్ తెలిపారు. 'నాకు నిజంగానే రూ.2,000 వచ్చాయి. మీరు కూడా ప్రయత్నించండి' అంటూ పంపే సందేశాలు కూడా అందులో భాగమేనని చెప్పారు. అనుమానాస్పద లింక్‌ను తెరిచిన వెంటనే మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారం హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని సీఐ వివరించారు. ఓటీపీ లేదా బ్యాంకు వివరాలు సేకరించిన మోసగాళ్లు ఖాతాలోని డబ్బును క్షణాల్లో ఖాళీ చేయగలరని హెచ్చరించారు. బుజెడ్జడ్క్, క్విడ్క్, తోప్ వంటి అపరిచిత డొమైన్ల నుంచి వచ్చే లింకులను అస్సలు నమ్మవద్దని, వాటిపై క్లిక్ చేయకూడదని సూచించారు. సందేశం నిజమో కాదో నిర్ధారించకుండా ఇతర వాట్సాప్ గ్రూపులు లేదా మిత్రులకు పంపవద్దని కోరారు. బ్యాంకు ఖాతా వివరాలు, పిన్, పాస్‌వర్డ్‌లు, ఓటీపీని ఎవరితోనూ పంచుకోవద్దని వై. సతీష్ స్పష్టం చేశారు. అవసరం లేని సమయంలో మొబైల్ ఇంటర్నెట్‌ను ఆఫ్ చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనవారు ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. ఫిర్యాదు సమయంలో మోసానికి సంబంధించిన సందేశాలు, లింకులు లేదా లావాదేవీ వివరాలు ఉంటే వాటిని సిద్ధంగా ఉంచాలని ఆయన చెప్పలేదు; అందువల్ల అధికారికంగా సూచించిన కాల్, ఫిర్యాదు నమోదుకే పరిమితం కావాలి. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి ఖాతాలు, వ్యక్తిగత డేటాను సురక్షితంగా ఉంచుకోవాలని సీఐ సతీష్ పేర్కొన్నారు. అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్త, వ్యక్తిగత వివరాల గోప్యత, మోసం జరిగితే వెంటనే 1930కు ఫిర్యాదు చేయడం కీలకమని తెలిపారు.

మహిళా సంఘాల భవన పనులు ప్రారంభం

పర్వతగిరి మండలంలోని గ్రామాలకు నిధులు మంజూరు



పర్వతగిరి నవంబర్ 06 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సోమారంలో నవంబర్ 6న వెన్నెల గ్రామైక్య సంఘ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, స్థానిక సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు నెలసరి సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మిస్తోంది. మండలంలోని అన్ని గ్రామాలకు వి.బి.జి. రామ్‌జీ పథకం కింద ఒక్కో భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరయ్యాయి. ప్రతి మరుగుదొడ్డి నిర్మాణానికి 1.25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. ప్రజాప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పనులను వేగంగా పూర్తిచేయాలని ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. భూమిపూజ అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ ఏల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టి భూగర్భజలాల మట్టాన్ని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. నీటి సంరక్షణను ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక, సామాజికంగా సుస్థిరత సాధించాలని ఎంపీడీవో అన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సూచనలను మహిళా సంఘాలు, గ్రామ ప్రజాప్రతినిధులు అమలు చేయాలని కోరారు. సోమారం, గుంటూరుపల్లిలో వి.బి.జి. రామ్‌జీ పథకం కింద నిర్మించిన మ్యాజిక్ సోక్‌పిట్లు, మరుగుదొడ్లను అధికారులు పరిశీలించారు. ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లను కూడా పరిశీలించారు. నిర్మాణాల ప్రగతిని పరిశీలించిన బృందంలో ఎంపీడీవోతో పాటు ఎంపీఓ శేషాంజన్ స్వామి, ఏపీఎం రాజీర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సీసీలు గోలి కొమురయ్య, వర్కాల సుధాకర్, పంచాయతీ కార్యదర్శి మమత, జీపీ పాలకవర్గ సభ్యులు ఎస్మే సర్దార్, డెక్క రేణుక, రాపాక సరోజన, రాపాక రమేష్, అజ్మీరా రవీందర్ పాల్గొన్నారు. వీవో, యూపీఎస్ హెచ్ఎం గౌస్ మొయినుద్దీన్, జీపీఓ సారంగపాణి, సంఘం అధ్యక్షురాలు అనిత, కోశాధికారి అరుణ హాజరయ్యారు. వీవోఏ జ్యోతి, ఎఫ్ఏ శంకర్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళా స్వయం సహాయక బృందాల నాయకులు, సభ్యులు, గ్రామ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పథకం కింద మంజూరైన నిధులతో గ్రామైక్య సంఘ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

నామినేషన్ వరకు ఎమ్మెల్సీ ఓటు నమోదుకు అవకాశం



పర్వతగిరి , నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు కొత్త అవకాశం లభించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ వేసే వరకు మీసేవ కేంద్రాల్లో లేదా ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవచ్చని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నవంబర్ 6న తెలిపారు. ఓటు నమోదుకు ఈ నెల 6 వరకు గడువు అని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అయితే ఎన్నికల సంఘం నమోదు ప్రక్రియను నిరంతరంగా కొనసాగిస్తూ, అభ్యర్థులు నామినేషన్ వేసే రోజు వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆరూరి రమేష్ చెప్పారు. పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకుని, ఎన్నికల్లో ఓటు వేయడాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు.

రజిత ఆకస్మిక తనిఖీలతో కేంద్రాల్లో కలకలం

చెల్లుబాటు రిజిస్ట్రేషన్‌తోనే కేంద్రాలు నిర్వహించాలి




హనుమకొండ, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి):

హనుమకొండలో శుక్రవారం ఎంసీహెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిత పలు రేడియాలజీ, స్కానింగ్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు జరిగిన తనిఖీల్లో పీసీపీఎన్‌డీటీ చట్టం అమలును పరిశీలించారు. కేంద్రాల రికార్డులు, రిజిస్టర్లు, అనుమతి పత్రాలు, ఆన్‌లైన్ ఫారమ్ఎఫ్ వివరాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను వెల్లడించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని డాక్టర్ రజిత స్పష్టం చేశారు. ప్రతిరోజూ నిర్వహించే స్కానింగ్ వివరాలను, ఫారమ్ఎఫ్ డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించాలని ఆమె ఆదేశించారు. చెల్లుబాటయ్యే రిజిస్ట్రేషన్ ఉన్న కేంద్రాలనే నిర్వహించాలని, చట్టపరమైన హెచ్చరిక బోర్డులను స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడపిల్లల జనన నిష్పత్తిని కాపాడటం, లింగ వివక్షను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ రజిత పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో సూపర్వైజర్ పద్మజతోపాటు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు కొనసాగింపు

ఎన్నికల సంఘం నిరంతర ప్రక్రియతో పట్టభద్రులకు నమోదు సౌకర్యం



ఖానాపురం, నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):
ఖానాపురంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ వేసే వరకు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవచ్చని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పట్టభద్రులు మీసేవ కేంద్రాల్లోగాని, ఆన్‌లైన్‌లోగాని ఓటు నమోదును పూర్తి చేయవచ్చని వారు చెప్పారు. గతంలో ప్రభుత్వం ఈ నెల 6వ తేదీని చివరి గడువుగా ప్రకటించింది. ఎన్నికల సంఘం మాత్రం ఓటు నమోదు ప్రక్రియను నిరంతరంగా కొనసాగిస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే రోజు వరకు నమోదు చేసుకునే అవకాశం యథావిధిగా ఉంటుందని సంఘం తెలిపినట్లు హరిబాబు, శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవడాన్ని ప్రతి పట్టభద్రుడు బాధ్యతగా తీసుకోవాలని కోరారు.

కేంద్ర నగదు జమ పేరుతో నకిలీ ప్రచారం

వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 6.



వరంగల్లో నవంబర్ 6న దీపావళి బోనస్ పేరుతో జరుగుతున్న నకిలీ ప్రచారం పూర్తిగా అవాస్తవమని బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో కేంద్ర ప్రభుత్వం రూ.2 వేల నుంచి రూ.8 వేల వరకు నగదు జమ చేస్తోందన్న సందేశాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయని తెలిపారు.

వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో సైబర్ నేరగాళ్లు ఈ సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని బాల్నే జగన్ చెప్పారు. ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయంపై వచ్చే వివరాలను అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్లు, ప్రకటనల ద్వారా మాత్రమే ధ్రువీకరించుకోవాలని సూచించారు.

వ్యూస్, లైక్స్ కోసం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలకు సూచించారు. నకిలీ లింక్ తెరవడం వల్ల మొబైల్ ఫోన్ హ్యాక్ కావడంతోపాటు బ్యాంకు ఖాతాలోని నగదు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

సందేహాస్పద లింకులు, సందేశాలు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నకిలీ సందేశాలను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని కోరారు. సైబర్ మోసానికి గురైనవారు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని బాల్నే జగన్ సూచించారు.

నకిలీ ప్రచారాన్ని నమ్మకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని బాల్నే జగన్ పిలుపునిచ్చారు.

నర్సంపేటలో ఫిజిక్స్ అతిథి పోస్టు

మల్లం నవీన్ ప్రకటనలో గడువు వివరాలు



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 6.

వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి భౌతిక శాస్త్ర విభాగంలోని ఒక అతిథి అధ్యాపక పోస్టు కోసం దరఖాస్తులు ఆహ్వానించారు. దరఖాస్తుల ప్రక్రియపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ నవంబర్ 6న ప్రకటన విడుదల చేశారు. ఓసీ, బీసీ అభ్యర్థులు పీజీలో 55 శాతం మార్కులు సాధించి ఉండాలని నిబంధన విధించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పీజీలో 50 శాతం మార్కులు సాధించి ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుంచే దరఖాస్తులను స్వీకరిస్తారు. పీహెచ్‌డీ, నెట్, సెట్, స్లెట్ వంటి అదనపు అర్హతలు ఉన్నవారికి ఎంపికలో ప్రాధాన్యత లభిస్తుంది. బోధనానుభవం ఉన్న అభ్యర్థులకూ ఎంపిక సమయంలో ప్రాధాన్యం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తుదారులు తమ బయోడేటాతోపాటు విద్యార్హత ధ్రువపత్రాలను జతచేయాలి. పత్రాలను సమర్పించే ముందు అర్హతలను పరిశీలించుకోవాలని కళాశాల సూచించింది. పోస్టు భౌతిక శాస్త్ర విభాగంలో ఖాళీగా ఉంది.

దీక్షిత్‌కు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 6.



వరంగల్లోని నర్సంపేట డఫోడిల్స్ పాఠశాల విద్యార్థి తంగెళ్ల దీక్షిత్ గో కార్ట్ రేసింగ్‌లో ప్రతిభ చాటాడు. నవంబర్ 6న వెల్లడైన వివరాల ప్రకారం, 2026 సీజన్ అండర్ 18 పోటీల్లో అతడు ప్రథమ స్థానం సాధించాడు. దీక్షిత్ కేవలం 23.83 సెకన్లలో ఫాస్టెస్ట్ ల్యాప్ పూర్తి చేసి ప్రత్యేక గుర్తింపు పొందాడు. వేగం, ఏకాగ్రత, సమయపాలనతో రేసింగ్ ట్రాక్‌పై అతడు విజయం సాధించాడు. కవాసకి రేసింగ్ టీమ్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ఈ ఫలితం నమోదైంది. ప్రథమ స్థానంతో దీక్షిత్ రూ.2 లక్షల నగదు బహుమతి అందుకున్నాడు. విజయంతో అండర్ 18 రాష్ట్రస్థాయి పోటీలకు దీక్షిత్ ఎంపికయ్యాడు. తదుపరి స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం అతడి ప్రదర్శనకు లభించిన గుర్తింపుగా చైర్మన్ చింతల నరేందర్ దీక్షిత్‌ను అభినందించారు. విద్యార్థుల బహుముఖ ప్రతిభను ప్రోత్సహించడంలో పాఠశాల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. విద్యను పుస్తకాలు, పరీక్షలు, మార్కులకే పరిమితం చేయకుండా క్రీడలు, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక రంగాల్లోనూ రాణించేలా నరేందర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. దీక్షిత్ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని నరేందర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి మరిన్ని ఉన్నత శిఖరాలను

నిరుద్యోగుల కన్నీళ్లే ఎజెండా

హనుమకొండలో ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ మేళాకు వేలాది పట్టభద్రులు



హనుమకొండ, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి): హనుమకొండలో నవంబర్ 6న నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి మెండేం కిరణ్ కుమార్ ప్రత్యర్థులపై ఘాటు విమర్శలు చేశారు. తాను పారాచూట్ నాయకుడిని కాదని, 13 ఏళ్లుగా నిరుద్యోగ యువత మధ్య ఉంటూ వారి సమస్యలు, ఆవేదనలు, కన్నీళ్లను ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. ఈ సమావేశానికి వేలాది మంది పట్టభద్రులు హాజరయ్యారు. మెండేం కిరణ్ కుమార్ మాట్లాడుతూ, కోట్ల రూపాయల లాభాలు, వ్యాపార టర్నోవర్లు కలిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు నిరుద్యోగ కుటుంబాల కన్నీటి వ్యథలు కనిపించవని విమర్శించారు. ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న యువత ఆశలు, కలలు, బాధలు తనకు తెలుసన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలు గుర్తుచేసుకునే నాయకులకు ఈసారి పట్టభద్రులే ఓటుతో బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు విదేశాల్లో ఎన్ఆర్ఐలుగా ఉంటూ కోట్లాది రూపాయల సంపద కూడబెట్టుకుని, ఆర్థిక బలంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని కిరణ్ కుమార్ ఆరోపించారు. తాను సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చానని, నిరుద్యోగుల కష్టాలు, కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగం సాధించాలన్న తపనను దగ్గరగా అర్థం చేసుకున్నానని తెలిపారు. రైట్ చాయిస్ అకాడమీ ద్వారా నిరుద్యోగుల ఉద్యోగ కలలను నిజం చేసే దిశగా రేయింబవళ్లు పనిచేశానని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. విదేశాల్లో సంపాదించిన డబ్బుతో నిరుద్యోగుల ఆశలను కొనలేరని, జీవితాల్లో మార్పు కోసం కార్యాచరణ, నిరంతర ప్రజా సంబంధాలే నాయకత్వానికి కొలమానాలని స్పష్టం చేశారు. తన 13 ఏళ్ల ప్రయాణం పదవులు, రాజకీయ ప్రయోజనాల చుట్టూ కాకుండా నిరుద్యోగుల సమస్యలు, భవిష్యత్తు చుట్టూనే సాగిందన్నారు. సమ్మేళనం హనుమకొండలోని గోకుల్ నగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్‌లో జరిగింది. కార్యక్రమంలో అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కావడానికి ప్రత్యేక ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ మేళా నిర్వహించారు. పట్టభద్రులతో కిరణ్ కుమార్ మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వేలాది మంది స్వచ్ఛందంగా పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కుటుంబ బాధ్యతలు మోస్తున్న యువత మనోవేదనను, నాలుగు గోడల మధ్య వారు పడే కన్నీటి కష్టాలను ప్రత్యక్షంగా చూశానని కిరణ్ కుమార్ చెప్పారు. ఎన్నికల సమయంలో మాత్రమే సమస్యలు ప్రస్తావించి తర్వాత నిరుద్యోగులను విస్మరించే నాయకుల మాటలను పట్టభద్రులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పట్టభద్రుల ఎన్నికలు డబ్బు, ఆర్భాటాలు, రాజకీయ పలుకుబడికి వేదిక కాకూడదని అన్నారు.

వనభోజన పత్రిక ఆవిష్కరణ

భద్రకాళి ఆలయంలో ఆవిష్కరించిన ఆహ్వాన పత్రిక



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 6.

వరంగల్ జిల్లాలో ఈ నెల 29న నిర్వహించనున్న కార్తీకమాస వనభోజన కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు నవంబర్ 6న భద్రకాళి అమ్మవారి ఆలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషయ్య కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు దశాబ్దాలుగా కులమతాలకు అతీతంగా దానధర్మాలు చేస్తున్నారని, అభాగ్యులు, అనాథలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది చకిలం ఉపేందర్ వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య కుటుంబాలను కోరారు. అనంతరం మహాసభకు చెందిన వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకులు ఈ నెల 29న వనభోజనాలు జరగనున్న సభా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్త కోరారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రాష్ట్రస్థాయి నాయకులు, ప్రముఖులు హాజరుకానున్నందున కార్యక్రమాన్ని ఇంటి వేడుకగా భావించి నిర్వహించాలని వారు సూచించారు. దాతల సహకారం, అనుభవజ్ఞుల సలహాలు, సూచనలతో వివిధ కమిటీల సమన్వయం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఉద్యోగ భద్రత డిమాండ్

జయశంకర్ భూపాలపల్లిలో ఎన్‌హెచ్ఎంల 25 రోజుల దీక్ష



భూపాలపల్లి నవంబర్ 06(వుదయం విలేకరి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్ఎంలు 25 రోజులుగా చేస్తున్న దీక్షా శిబిరాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నవంబర్ 6న సందర్శించి సంఘీభావం తెలిపారు. సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన అంటే ఇంటింటా కన్నీళ్లే కనిపిస్తున్నాయని, ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన అని పుట్ట మధూకర్ విమర్శించారు. తమ సమస్యల కోసం ఎన్‌హెచ్ఎంలు ఇన్ని రోజులుగా దీక్షలు చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్‌హెచ్ఎంలలో చాలామంది మహిళలే ఉన్నారని, వారికి కనీసం ప్రసూతి సెలవులు కూడా ఇవ్వకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు. ఈ ఉద్యోగులకు ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్‌తో పాటు న్యాయమైన డిమాండ్లు ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వైద్యసిబ్బంది దీక్షలో ఉండటంతో సాధారణ ప్రజలు సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని పుట్ట మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఎంల దీక్షపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టకపోవడం, స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు అక్కడికి రాకపోవడం ప్రజలకు దూరాన్ని చూపుతోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ప్రతి సమస్యను తమ సమస్యగా భావిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్‌హెచ్ఎంల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. గల్ఫ్‌ల సమస్యలను పదిలేసి ఢిల్లీ చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. ఎన్‌హెచ్ఎంల సేవలను గుర్తించిన తమ నాయకులు దీక్ష చేస్తున్న వారికి మద్దతు ఇవ్వాలని తనను అక్కడికి తీసుకువచ్చారని పుట్ట మధూకర్ చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ఎన్‌హెచ్ఎంలకు అండగా ఉంటుందని పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీపతిబాపు, హరీష్ రెడ్డి, కేదారి గీత, సౌజన్య రెడ్డితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులకు ఉచిత న్యాయ సహాయం

నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లిలో అవగాహన సదస్సులు



జయశంకర్ భూపాలపల్లి: నవంబర్ 06 (వుదయం జిల్లా ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లిలో నవంబర్ 9న జరగనున్న జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఉచిత న్యాయ సహాయంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్, ఎల్కేశ్వర్ గ్రామాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ పెద్దపెల్లి సందీప్ రాజ్ మాట్లాడారు. నిరుపేదలు, అణగారిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయం అందిస్తుందని సందీప్ రాజ్ తెలిపారు. 3 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి కూడా ఈ సహాయం అందుతుందని చెప్పారు. వివిధ కేసుల్లో ఉన్న వ్యక్తులు లోక్ అదాలత్ ద్వారా రాజీకి రావచ్చని పారా లీగల్ వాలంటీర్ వివరించారు. కేసులను ఈ విధంగా పరిష్కరించుకోవడం ద్వారా విలువైన సమయాన్ని ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. బొమ్మపూర్, ఎల్కేశ్వర్ గ్రామాల్లో నిర్వహించిన సదస్సులు ఉచిత న్యాయ సహాయం పొందగల వర్గాలు, లోక్ అదాలత్ ద్వారా సమస్యలు పరిష్కరించుకునే విధానంపై ప్రజలకు వివరించాయి.

మేట్లకు ఉపాధి హామీ అమలుపై ప్రత్యేక శిక్షణ

పర్వతగిరి సమావేశ మందిరంలో నవంబర్ 6న



పర్వతగిరి , నవంబర్ 6 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయంలో నవంబర్ 6న మేట్ల ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, క్షేత్రస్థాయి బాధ్యతలు, పనుల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలపై మేట్లు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మేట్లు, సంబంధిత సిబ్బంది సమావేశ మందిరానికి హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం కీలకమని పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. మేట్లు క్షేత్రస్థాయిలో తమ బాధ్యతలను స్పష్టంగా అర్థం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. పనుల నిర్వహణలో నిబంధనలు పాటించడంతోపాటు పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. పథకం అమలు తీరుపై శిక్షణలో వివరించారు. డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజెంటేషన్ ఇస్తూ పలు కీలక అంశాలపై అధికారులు దిశానిర్దేశం చేశారు. అర్హులైన కూలీలందరికీ పనులు కల్పించేలా ఉపాధి పనులను వేగవంతం చేయాలని మేట్లు, సాంకేతిక సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిఆర్డీఏ సీటీఏ సుధాకర్, ఈసీ రాజు, టీఏలు అన్వేష, ప్రవంతి, రాజేష్, సీఓ రాజు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో పథకం పనులు నిర్వహించే మేట్లకు ఈ శిక్షణ ద్వారా అమలు విధానంపై మార్గదర్శకత్వం అందించారు. పనుల నిర్వహణలో మేట్ల పాత్ర, సిబ్బంది సమన్వయం, అర్హులైన కూలీలకు ఉపాధి కల్పన వంటి అంశాలను అధికారులు ప్రత్యేకంగా వివరించారు. క్షేత్రస్థాయిలో పథకం నిబంధనలు అమలయ్యేలా మేట్లు, సాంకేతిక సిబ్బంది పనిచేయాలని సూచించారు. సమావేశంలో పథకం అమలుకు సంబంధించిన బాధ్యతలు, పారదర్శకత, పనుల వేగం, కూలీలకు పని కల్పనపై దిశానిర్దేశం ఇచ్చారు. ఇతర సిబ్బందితో కలిసి సుధాకర్, రాజు, అన్వేష, ప్రవంతి, రాజేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాలకుర్తి ఎమ్మెల్యే 40 ఇళ్ల హామీ అమలు కాలేదు

పేర్కవేడు పేద ఎస్సీ కుటుంబాలకు ఇళ్ల కోసం ఎదురుచూపులు



రాయపర్తి నవంబర్ 6 (వుదయం ప్రతినిధి): రాయపర్తిలో నవంబర్ 6న పేదల ఇళ్ల హామీ అమలుకాకపోవడంపై పేర్కవేడు గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యేపై మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా పేర్కవేడు గ్రామంలోని నిరుపేద ఎస్సీ కుటుంబాలకు 40 ఇళ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడేళ్లు గడిచినా ఒక్క ఇంటి విషయంలోనూ పురోగతి కనిపించలేదని విమర్శించారు. అసెంబ్లీలో ప్రకటించిన హామీకి, గ్రామంలోని వాస్తవ పరిస్థితికి పొంతన లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పేర్కవేడు దళిత నిరుపేద కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నాయని, గతంలో మంజూరుకు అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు పొందలేకపోయిన కుటుంబాలకు కూడా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం రెండో విడతలో వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నందున, పేర్కవేడు అర్హులైన పేదలకు, ముఖ్యంగా ఎదురుచూస్తున్న దళిత కుటుంబాలకు వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సమస్యలను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తున్నారా, తీసుకెళ్లినా ఆయన పట్టించుకోవడం లేదా అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. హామీలు అమలు కాకపోతే కలెక్టరేట్ ముట్టడికి సిద్ధమని ప్రకటించారు. ఎమ్మెల్యే స్పందించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి, దళిత కుటుంబాలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో వీధి కుక్కలు, కోతుల సమస్యలను పరిష్కరిస్తామని సర్పంచ్ ఇచ్చిన హామీలు కూడా అమలుకాలేదని నాయకులు ఆరోపించారు. ఎన్నికల హామీలు ఓట్ల కోసమేనా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాదా అని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే చూస్తూ ఊరుకోబోమని, దళితులు మరియు నిరుపేదల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి పేర్కవేడు ఇళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ గ్రామ నాయకులు కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, మాజీ సర్పంచ్ చిన్నాల రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, సుధాకర్, యాకయ్య, యాకూబ్ పాషా, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



తొర్రూరు నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):

తొర్రూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడిబండ తండా, గున్యా తండాల్లో నవంబర్ 6 తెల్లవారుజామున పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చర్యలు జరిగాయి. నలుగురు వ్యక్తులకు సంబంధించిన స్థావరాల్లో అక్రమ గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 200 లీటర్ల బెల్లం పానకాన్ని పోలీసులు ధ్వంసం చేశారు. స్థావరాలపై దాడులతో తయారీకి సిద్ధం చేసిన ముడిసరుకు తొలగిపోయింది. అదే దాడుల్లో 16 లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

లచ్చవ్వ, జేశ్వంత్ కుటుంబాలను రవి పటేల్ పరామర్శించారు

జయశంకర్ భూపాలపల్లిలో కుటుంబాలకు పరామర్శ



భూపాలపల్లి నవంబర్ 6 వుదయం ప్రతినిధి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో జోరుక లచ్చవ్వ అంతిమయాత్రకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. లచ్చవ్వ మాజీ జెడ్పీటీసీ, ప్రస్తుత సర్పంచ్ జోరుగా సదయ్య తల్లి. నవంబర్ 6న ఈ కార్యక్రమం జరిగింది. రవి పటేల్ లచ్చవ్వ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొరికిశాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దానబోయిన రాములు ముదిరాజ్ కుమారుడు దానవేని జేశ్వంత్ హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. రవి పటేల్ జేశ్వంత్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిశారు. జేశ్వంత్ మృతికి సంబంధించిన వివరాలను రవి పటేల్ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటనపై జేశ్వంత్ తండ్రి దానబోయిన రాములు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ విషయాన్ని టిఆర్పి పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లాలని రాములు కోరారు. రవి పటేల్ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

ఇళ్ల పనులపై అశోక్ పరిశీలన

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



మహాదేవపూర్, నవంబర్ 06 (వుదయం ప్రతినిధి):

మహాదేవపూర్ మండలం బేగ్లూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ శుక్రవారం, నవంబర్ 06న నాయకులతో కలిసి పరిశీలించారు. పేదల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల పనుల్లో నాణ్యతను అశోక్ పరిశీలించారు. తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో బేగ్లూర్ గ్రామంలోని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని అశోక్ తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతతో సాగుతున్నాయా లేదా అన్నదే పరిశీలనలో ప్రధాన అంశంగా నిలిచింది. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని అశోక్ సూచించారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. పరిశీలన కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ సదానంద చారి పాల్గొన్నారు.

రాజయ్య ఐదుగురు కూతుళ్ల భవిష్యత్తు తీర్చిదిద్దారు




స్థానిక విలేఖరి పరకాలలో రాజయ్య ఐదుగురు కూతుళ్లను ఉన్నత విద్య చదివించి జీవితాల్లో స్థిరపడేలా చేశారు. వృద్ధాప్యంలో అల్జీమర్స్‌తో బాధపడుతున్న భార్యకు అండగా నిలిచి, ఆమెను ఓపికగా చూసుకుంటున్నారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన రాజయ్య కటిక పేదరికాన్ని ఎదుర్కొని ఉద్యోగం సాధించారు. 1987 ఫిబ్రవరిలో గోదావరిఖని రన్నింగ్ లైన్‌లో సింగరేణి కార్మికుడిగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. వివాహం తర్వాత ఐదుగురు ఆడపిల్లలకు తండ్రైన రాజయ్య, అబ్బాయిలు లేరనే లోటును ఎప్పుడూ భావించలేదు. కూతుళ్లను సమానంగా చూసి వారి భవిష్యత్తే తన లక్ష్యంగా కష్టపడ్డారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులు, ఆర్థిక ఇబ్బందుల మధ్యనూ రాజయ్య పిల్లల చదువుపై రాజీపడలేదు. ఐదుగురికీ ఉన్నత విద్య అందించి, వారు తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దారు. కల్పన-శ్రీనివాస్, కరుణ-బాలకృష్ణ, రమ-శ్రీకాంత్, ఉమ-అశోక్, ఉష-సుమన్‌లకు రాజయ్య సంప్రదాయబద్ధంగా ఘనంగా వివాహాలు జరిపించారు. కూతుళ్లను ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే తన జీవితంలోని గొప్ప విజయమని భావించారు.

సింగరేణి సంస్థలో దశాబ్దాల సేవ అనంతరం రాజయ్య 2023 ఫిబ్రవరి 23న పదవీ విరమణ పొందారు. విశ్రాంతి జీవితం ఆశించిన సమయంలో ఆయన భార్యకు అల్జీమర్స్ వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వైద్యుల సూచనల మేరకు రాజయ్య భార్యకు సమయానికి ఆహారం అందిస్తూ, ఆమె అవసరాలను గమనిస్తున్నారు. ఐదుగురు కూతుళ్లు తండ్రిని తమ నిజమైన హీరోగా కొనియాడుతూ, ప్రేమ, బాధ్యత, అంకితభావాన్ని ఆయన జీవితం నేర్పిందని చెబుతున్నారు.

అధికారులపై చర్యల డిమాండ్

నర్సంపేట ఆర్డీఓకు శుక్రవారం వినతి



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 6. వరంగల్ జిల్లాలోని దుగ్గొండి మండల కేంద్రంలో అక్రమ మద్యం విక్రయాలపై సీపీఐ ఎంఎల్ నాయకులు ఆరోపణలు చేశారు. నవంబర్ 6న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రాందీ షాపులో తనిఖీల సందర్భంగా అక్రమాలు గుర్తించినా అధికారులు చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు. షాపు యాజమాన్యానికి అధికారులు సహకరించారని ఆరోపిస్తూ నర్సంపేట ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ సీఐతో పాటు తనిఖీలకు వచ్చిన ఇద్దరు కానిస్టేబుళ్ల పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ ఎంఎల్ నాయకులు కోరారు.

బాధ్యులుగా తేలితే వారిని సస్పెండ్ చేయాలని, సంబంధిత బ్రాందీ షాపును సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

బాలికలకు హక్కులపై అవగాహన కల్పించారు



రాయపర్తి నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):

నవంబర్ 6న రాయపర్తి మండలం కొండూర్‌లోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలికల సాధికారత కార్యక్రమం నిర్వహించారు. విద్యతో బాలికలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నైతిక విలువలతో లక్ష్యాలను సాధించాలని వక్తలు సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు కొణతం పద్మలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు బోయినపల్లి రాధ, విశ్రాంత ఉపాధ్యాయురాలు సుమిత్ర మాట్లాడారు. బాలల హక్కులు, బాధ్యతలు, వేధింపులు, బాల్య వివాహాలు, లింగ సమానత్వంపై రాధ విద్యార్థులకు అవగాహన కల్పించారు. హక్కులకు భంగం కలిగితే రక్షణ పొందేందుకు అందుబాటులో ఉన్న చట్టాలను రాధ వివరించారు. 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, పోక్సో చట్టం ప్రాధాన్యతను తెలియజేశారు. బాల్య వివాహం జరిగినట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్య జీవితానికి వెలుగునిచ్చే దివిటీ అని సుమిత్ర పేర్కొన్నారు. విద్యతో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, స్వావలంబన సాధ్యమవుతాయని చెప్పారు. క్రమశిక్షణ, నైతిక విలువలు జీవిత ఎదుగుదలకు నియంత్రణ దారంలా పనిచేస్తాయని ఉదాహరణలతో వివరించారు. కౌమార దశలో ఆకర్షణలకు లోనుకాకుండా సమయాన్ని, భవిష్యత్తును వృథా చేయకుండా ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలని విద్యార్థినులకు సూచించారు.

వుదయం

GENERAL | శనివారం ,నవంబర్ 07, 2026 10

పరకాల ప్రజలను కాపాడండి బాబోయ్!

- ప్రమాదం జరిగితేనే అధికారులకు గుర్తొస్తుందా ప్రజల భద్రత?
- బస్టాండ్ వద్ద కంచె ఏమైంది? రేకుల షెడ్లు మళ్లీ ఎలా వెలిశాయి?
- పారిశుద్ధ్యంపై పట్టింపేది? ప్రకృతి వనంలో పిచ్చిమొక్కలు.. పాలకవర్గం మౌనం ఎందుకు?
- పరకాల మున్సిపాలిటీ పనితీరుపై పట్టణ ప్రజల ఆగ్రహం.. ప్రశ్నిస్తే సమాధానాలు ఎక్కడ?



పరకాల, నవంబర్ 6 : వుదయం ప్రతినిధి):

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాల్సిన పురపాలక సంఘం పరకాల పనితీరుపై పట్టణ ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల భద్రత, పారిశుద్ధ్యం, అక్రమ నిర్మాణాల నియంత్రణ, పట్టణ అభివృద్ధి వంటి కీలక అంశాల్లో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉండగా, సమస్యలు వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ప్రమాదం జరిగినప్పుడు హడావుడి.. ఆ తర్వాత మళ్లీ మామూలేనా? ప్రజల ప్రాణాలకు విలువ లేదా?" అంటూ నిలదీస్తున్నారు.

బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కంచె ఎక్కడ?

పరకాల బస్టాండ్ పరిసరాల్లో ప్రమాదం జరిగి ఒక నిండు ప్రాణం బలైన అనంతరం మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్పందించి చిరు వ్యాపారుల బండ్లు, వ్యాపార సముదాయాలను తొలగించడంతో పాటు ప్రైవేటు వాహనాలు నిలపకూడదని కంచె, బోర్డు ఏర్పాటు చేసినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయితే ప్రస్తుతం అక్కడ మళ్లీ వ్యాపారాలు యథావిధిగా కొనసాగుతున్నాయని, గతంలో చేపట్టిన చర్యలు ఎంతవరకు అమలవుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

తొలగించిన రేకుల షెడ్లు మళ్లీ ఎలా నిర్మించారు?

పట్టణంలోని కొన్ని వ్యాపార సంస్థల ముందు ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను గతంలో మున్సిపల్ అధికారులు తొలగించినప్పటికీ, తిరిగి వాటిని నిర్మించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకసారి తొలగించిన నిర్మాణాలు మళ్లీ వెలుస్తుంటే వాటిపై పర్యవేక్షణ ఏ మేరకు కొనసాగుతోందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

పారిశుద్ధ్య పనులు అంతంతమాత్రమేనా?

పరకాల పట్టణంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై కూడా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పరిశుభ్రత, చెత్త తొలగింపు, పిచ్చిమొక్కల నియంత్రణ వంటి పనులను నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉంది. అయితే ఈ అంశాలపై పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ, సమస్యల పరిష్కారానికి సంబంధించిన చర్యలు ప్రజలకు స్పష్టంగా కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. "పత్రికల్లో వార్తలు వస్తున్నా స్పందన లేకపోతే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? సమస్యలను ఎత్తిచూపడం తప్పా? ప్రజల ఆవేదన అధికారుల చెవులకు చేరడం లేదా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్యం అనేది కేవలం ఫొటోలకు పరిమితమయ్యే కార్యక్రమం కాదని, ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో కొనసాగాల్సిన బాధ్యత అని ప్రజలు గుర్తుచేస్తున్నారు. వార్డుల వారీగా పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ చేపట్టి, సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రకృతి వనంలో పిచ్చిమొక్కలు.. అసాంఘిక కార్యకలాపాలపై ఆందోళన

పరకాల ప్రకృతి వనంలో పిచ్చిమొక్కలు పెరిగి ఉండటం, అక్కడి నిర్వహణపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రకృతి వనం ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సి ఉండగా, సరైన నిర్వహణ లేకపోతే దాని లక్ష్యం దెబ్బతింటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

చైర్మన్, కమిషనర్, అధికారులారా.. సమాధానం చెప్పండి!

పరకాల మున్సిపల్ చైర్మన్, కమిషనర్, సంబంధిత అధికారులు పట్టణంలోని సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. బస్టాండ్ వద్ద భద్రతా చర్యలు, రేకుల షెడ్ల పునర్నిర్మాణంపై వచ్చిన ఆరోపణలు, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ప్రకృతి వనం పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించి ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన పాలకవర్గం, అధికారులు వాటిపై సమీక్షలు నిర్వహించి చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే ప్రజలకు భరోసా కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమస్యలు మళ్లీ మళ్లీ తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ, బాధ్యతాయుతమైన పాలన అవసరమని చెబుతున్నారు.

– బస్టాండ్ వద్ద ప్రమాదం తర్వాత ఏర్పాటు చేసిన కంచె, ప్రస్తుత పరిస్థితి ఏమిటి?

– చిరు వ్యాపారాలు, ప్రైవేటు వాహనాల నియంత్రణకు తీసుకున్న చర్యలు కొనసాగుతున్నాయా?

– తొలగించిన రేకుల షెడ్లు తిరిగి నిర్మించుకున్నారనే ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టారా?

– పట్టణంలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణకు ఎలాంటి కార్యాచరణ అమలవుతోంది?

– ప్రకృతి వనంలో పిచ్చిమొక్కల తొలగింపు, భద్రతా చర్యలు ఎప్పుడు చేపడతారు?

– ప్రజలు, పత్రికలు సమస్యలను ఎత్తిచూపినప్పుడు అధికారులు స్పందించి చర్యలు తీసుకున్న వివరాలను ఎందుకు వెల్లడించడం లేదు?

ప్రజలకు కావాల్సింది హామీలు కాదు.. క్షేత్రస్థాయి చర్యలు!

పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజల భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలు పాలకవర్గం, అధికారుల ప్రాధాన్యతల్లో ముందుండాలి. సమస్యలు వెలుగులోకి వచ్చినప్పుడు తాత్కాలిక చర్యలు తీసుకోవడం కంటే, అవి మళ్లీ తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టడం ముఖ్యం. ప్రజల ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వడం, చేపట్టిన చర్యల వివరాలను వెల్లడించడం కూడా బాధ్యతాయుతమైన పాలనలో భాగమే. ఇప్పటికైనా పరకాల పురపాలక సంఘం పాలకవర్గం, అధికారులు స్పందించి పట్టణంలోని సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. "పరకాల ప్రజలను కాపాడండి బాబోయ్.. మా సమస్యలను వినండి, మా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచండి, ప్రజల భద్రతకు భరోసా కల్పించండి" అంటూ పట్టణవాసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

ధర్మసాగర్ నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)





ఈరోజు జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో 78 క్యాడర్ల ఉద్యోగులు గత 25 రోజులుగా 17వేల మంది తమ న్యాయబద్ధమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక నిరసన సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్ హెచ్ ఎం జాక్ జెయింట్ యాక్షన్ కమిటీ పోరాటం విజయవంతం కావాలని ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జీవో 1195 అమలు చేయాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఇంక్రిమెంట్లు ఐదు శాతం లాయల్టీ బోనస్ 8% ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఎన్ హెచ్ ఎం జాక్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, క్యాడర్ సంబంధించిన సమస్యలు పరిష్కరించి మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనం తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, బడ్జెట్లో వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలని 25 సంవత్సరాలుగా కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న డాక్టర్లను నర్సులను టెక్నీషియన్లను అన్ని కేటగిరీలో వారిని పర్మినెంట్ చేసి వేతనం పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశం, డాక్టర్ విజయ రెడ్డి, డాక్టర్ వినోద్, ఏఎన్ఎం జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్స్, 7 నర్సులు స్టాఫ్, నర్స్ మెడికల్ స్టాఫ్, టీవీ హాస్పిటల్ స్టాఫ్, జిహెచ్ఎంఎస్ వారు పిల్లల వార్డు స్టాఫ్ నర్స్ పట్టణ దావకాన పిహెచ్సీ బి ఏ ఎన్ ఎమ్, డాక్టర్స్, తదితరులు 300 మంది పాల్గొన్నారు.

మచ్చలేని ఝాన్సీ రెడ్డి పై బురద చల్లితే ఊరుకోం..



ఝాన్సీ రెడ్డిపై ప్రతిపక్షాల ఆరోపణలు సరికాదు

తొర్రూరు నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):

పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిపై ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంతమంది కోవర్టులు ఆరోపణలు చేయడం సరికాదని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ లు విమర్శించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు రాజకీయాల్లో రాకముందే తొర్రూరు డివిజన్ కేంద్రంలో కోట రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించారని, పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు చేశారని, ఝాన్సీ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ మంత్రి దయాకర్ రావు కోవర్టులు దుష్ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సోషల్ మీడియా,ఇతర పత్రికలలో వచ్చే కథనాలను పాలకుర్తి ప్రజలు నమ్మరని అన్నారు.ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలను మానుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లపు యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాస్, చెవిటి సదాకర్ జాటోత్ రవి నాయక్ ,సోమవారం ఐలయ్య,ఎనగందుల శ్రీనివాస్, జాటోత్ సురేష్, దొంగరి శంకర్, వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



ఆరోగ్యమే మహాభాగ్యం.. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం!

వర్ధన్నపేటలో న్యూట్రిషన్ సెంటర్ రెండో బ్రాంచ్ ప్రారంభం

వర్ధన్నపేట, నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):

మారుతున్న జీవనశైలిలో ఆరోగ్య పరిరక్షణకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో అవసరమని కాట్రపల్లి గ్రామ యువ నాయకుడు రాపాక ప్రశాంత్ అన్నారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన న్యూట్రిషన్ సెంటర్ రెండో బ్రాంచ్‌ను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.హన్మకొండకు చెందిన సైదా సాదిక్ గతంలో హన్మకొండలో న్యూట్రిషన్ సెంటర్ మొదటి బ్రాంచ్‌ను ఏర్పాటు చేయగా, అప్పట్లోనూ రాపాక ప్రశాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తాజాగా వర్ధన్నపేటలో రెండో బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాపాక ప్రశాంత్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకుంటూ పోషక విలువలు కలిగిన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరమన్నారు.రసాయనాల వినియోగం తగ్గించి, ప్రకృతి సిద్ధమైన స్వచ్ఛమైన ఆహార పదార్థాల పట్ల ప్రజలు ఆసక్తి చూపడం సంతోషకరమని పేర్కొన్నారు.ప్రజారోగ్యమే లక్ష్యంగా న్యూట్రిషన్ సెంటర్ల ఏర్పాటు ప్రజలకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ న్యూట్రిషన్ సెంటర్లను విస్తరించడంలో సైదా సాదిక్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ఊరూరా పర్యటిస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడం అభినందించదగిన విషయమని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి కేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.

రాజ్యలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ





ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రంగారెడ్డి జిల్లా, వుదయం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం ఖానాపూర్ అతని కొన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి 6 7 8 తరగతుల 32 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు, సిబిఎస్ వెంకటరమణ రాజ్యలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొని 6 7 8 తరగతులు చదువుతున్న 32 మంది విద్యార్థినిలకు సైకిళ్లు వితరణ చేశారు ఈ కార్యక్రమం చేపట్టిన సిబిఎస్ వెంకటరమణ రాజ్యలక్ష్మి ఫౌండేషన్ కన్వీనర్ను వారు అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికలు చదువులో రాణించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేది ఒక విద్య మాత్రమే అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి మల్లేష్ ముదిరాజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ ఉపాధ్యాయులు భాగ్యమ్మ మాధవి,పద్మజ,శివరాంరెడ్డి, మంజుల రంగ్యా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో ఘనంగా మేట్స్ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్

- విలేజ్ అండ్ బ్లాక్ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై ప్రత్యేక శిక్షణ
- డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రెజెంటేషన్ ఇస్తూ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం
- పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్

పర్వతగిరి , నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):




వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మేట్ల ఓరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మేట్లు మరియు సంబంధిత సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమైనదని తెలిపారు. పథకం అమలు తీరు, క్షేత్రస్థాయిలో మేట్లు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, పనుల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు మరియు పారదర్శకతపై మేట్లకు స్పష్టమైన అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రెజెంటేషన్ ఇస్తూ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఉపాధి పనులను వేగవంతం చేస్తూ అర్హులైన కూలీలందరికీ పనులు కల్పించాలని మేట్లకు, సాంకేతిక సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సీటీఏ సుధాకర్, ఈసీ రాజు, టీఏలు అన్వేష, స్రవంతి, రాజేష్ మరియు సీఓ రాజుతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తతే అసలైన రక్షణ!

- దీపావళి సంబరాలు.. ప్రమాదాలకు దూరంగా ఉండాలి!
- వర్ధన్నపేట జెడ్పీహెచ్ఎస్‌లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన
- బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి.. ప్రధానోపాధ్యాయుడు కాయిత శ్రీనివాస్

వర్ధన్నపేట నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):

దీపావళి పండుగ ప్రతి ఇంటా వెలుగులు నింపాలే తప్ప ఏ కుటుంబంలోనూ విషాదాన్ని మిగల్చకూడదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్ధన్నపేట ప్రధానోపాధ్యాయుడు కాయిత శ్రీనివాస్ అన్నారు. దీపావళి వేడుకల నేపథ్యంలో ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ, అగ్నిమాపక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పాఠశాలలో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది వివిధ రకాల అగ్నిప్రమాదాలు, వాటికి గల కారణాలు, మంటలను అదుపు చేసే పద్ధతులను విద్యార్థులకు వివరించారు. అగ్నిమాపక పరికరాల వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి, అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు.అగ్నిప్రమాదం సంభవించినప్పుడు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ముఖ్యంగా దీపావళి సందర్భంగా బాణసంచా కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా చర్యలను వివరించారు.బహిరంగ ప్రదేశాల్లో పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని, మండుతున్న టపాసుల వద్దకు వెళ్లకూడదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కాయిత శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగ వేడుకల్లో ఆనందంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న అగ్నిప్రమాద నివారణ జాగ్రత్తలను తమ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు తెలియజేసి ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సీసీ అధికారి నిమ్మ మనుజేందర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు పర్వత రమణారావు, మైదం అశోక్, కుసుమ, కుమారస్వామి తదితర ఉపాధ్యాయులు, 45 మంది ఎన్‌సీసీ క్యాడెట్లతో పాటు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్ పై హత్యాయత్నం

పాత భూ వివాదాలే కారణం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఇన్‌స్పెక్టర్

హసన్‌పర్తి, నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):

హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గిన్నారపు రవీందర్ (52)పై పాత భూ వివాదాల నేపథ్యంలో హత్యాయత్నం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... నవంబర్ 5వ తేదీ సాయంత్రం ఆటోను అద్దెకు మాట్లాడుకున్న వ్యక్తి బాలాజీ మిల్లు వద్దకు తీసుకెళ్లి, అక్కడి నుంచి రింగ్ రోడ్డు బ్రిడ్జి వైపునకు తీసుకెళ్లాలని కోరాడు. ఎల్లాపూర్-ఎన్‌హెచ్ రహదారిలోని రైల్వే గేటు సమీపానికి చేరుకోగానే, అక్కడ వేచి ఉన్న తన స్నేహితులతో కలిసి రవీందర్ పై దాడికి పాల్పడ్డారు. రాళ్ల దాడిలో తల, నడుము, కంటి భాగాలకు గాయాలయ్యాయి. నిందితులు రైల్వే ట్రాక్ పై పడేయాలని ప్రయత్నించగా, వారి నుంచి తప్పించుకుని పొలాల్లోకి పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. భూ వివాదం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉందని, ఈ నేపథ్యంలో తన పై దాడి జరిగిందని రవీందర్ ఆరోపించారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.

దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోండి

వెలుగుల పండుగ వేళ జాగ్రత్తలు మరవొద్దు

బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

అత్యవసర సేవలకు 108 కి కాల్ చేయండి

దీపావళి పండుగ వేళ 108 సేవలు వినియోగించుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

జీవికే గ్రీన్ హెల్త్ సర్వీస్108 తెలం గాణ రాష్ట్ర ముఖ్య కార్యనిర్వా హణాధికారి బి.సుధాకర్


కరీంనగర్,నవంబర్06(వుదయం ప్రతినిధి):





దీపావళి పండుగను ప్రతి ఒక్క రు ఆనందోత్సాహాల మధ్య సుర క్షిత వాతావరణంలో జరుపుకో వాలని,ఏమైనా అనుకోని అత్య వసర సమయంలో 108 అంబు లెన్స్ సేవలను వినియోగించు కోవాలని, ప్రతి మండలంలో 108 వాహనం అందుబాటులో ఉంటుందనీ,పండుగ వేళ సిబ్బం ది అప్రమ త్తంగా ఉండి సేవలు అందిస్తారని,వెలుగుల పండు గను జాగ్రత్తలు పాటిస్తూ జరు పు కోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షల ను తెలియజేశారు జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్ కార్యనిర్వహణ అధికారి బి.సుధాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతి ఒక్క ఇంట్లో వెలుగులు విరజిమ్మాలని,చిన్నపిల్లల నుండి పెద్ద పిల్లల వరకు ప్రతి ఒక్కరుఆనందంగా జరుపుకునే పండుగ దీపావళి అని, దీపావళి అనగానే బాణ సంచా కాల్చుతారని,బాణ సంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షిత వాతావరణంలో చిన్న పిల్లలతో కలసి బాంబులుకాల్చా లని సూచించారు. బాణ సంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నపిల్లలకు పెద్ద బాణాసంచా దూరంగా ఉంచాలని, బాణసంచా కాల్చేట ప్పుడు చెప్పులు ధరించాలని, ప్రతి ఒక్కరూకంటి అద్దాలు మా స్కులు ధరించాలని, చేతులతో టపాసులు పేల్చవద్దని, చేతుల కు శానిటైజేషన్ చేసుకోవాలని, వదులైన దుస్తులు ధరించా లని ఏదైనా అనుకోని ప్రమాదంజరిగి గాయాలయితే అత్యవసర సేవ లు అవసరమైతే 108 అంబు లెన్సు కు ఫోన్ చేయాలని,సి బ్బంది అప్రమ త్తంగా ఉండి సేవలు అందిస్తారని సూచించా రు.గాయా లైన చోట సాధారణ చల్లని నీరు 10నుండి 20 నిమిషాల వరకు పోయాలని, శుభ్రమైన గుడ్డ లతో గాయాల ను కప్పి ఉంచాలని, వైద్యుని సలహా మేరకే ప్రథమ చికిత్స అందించాలని సూచించారు. అధిక సంఖ్యలో బాణాసం చా కాల్చడం వలన గాలి కలుషిత మై శ్వాసకోశ, గుండె సంబంధిత సమ స్యలు తలెత్తవచ్చని, ఇలాంటి అత్యవసర పరిస్థితిలో 108 అంబులెన్స్ కు సమాచా రం అందించాలని సూచించారు. సంబంధిత ఈ దీపావళి ప్రతి ఒక్క ఇంట్లో వెలుగులు విరజి మ్మాలని అన్నారు.

పిఎసిఎస్ నూతన చైర్మన్ భూపతి రెడ్డికి ఘన సన్మానం



వెల్దండ నవంబర్6 (వుదయం)

వెల్దండ మండల సింగల్ విండో చైర్మన్గా నియామకమైన ఎన్నం భూపతి రెడ్డి నీ శనివారం ఆయన నివాసంలో పోతేపల్లి మాజీ ఎంపీటీసీ కాదు రాం నాయక్, సర్పంచ్ గన్య నాయక్, అరుణ్ నాయక్, కుమార్ నాయక్, తానేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, మహేష్ నాయక్, మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన నాయకులు



నారాయణపేట నవంబర్ 6(వుదయం ప్రతినిధి)

నారాయణపేట మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలను కాంగ్రెస్ మైనారిటీ నాయకులు శుక్రవారం పరిశీలించారు .ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ సమస్యలను అడిగి తెలుసుకుని, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు.

ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.





IIIT సందర్శించిన జిల్లా కలెక్టర్

మద్యం త్రాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై కేసు నమోదు

సీఐ రఘువీర్ రెడ్డి

వెల్దండ నవంబర్ 6 (వుదయం)

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు పాలు అవుతారని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి సూచించారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద జాతీయ రహదారి 765 పై ఆయన ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రఘువీర్ రెడ్డి స్వయంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి ఐదుగురు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సందర్భంగా సిఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు జైలుకు పంపే అవకాశం ఉందని హెచ్చరించారు.వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, రహదారి భద్రతా నిబంధనలను ఉల్లంఘించవద్దని సూచించారు. ఈ తనిఖీల్లో సీఐతో పాటు చారకొండ ఎస్సై వీరబాబు ,పోలీసు సిబ్బంది దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్, శివ, రాఘవేందర్ పాల్గొన్నారు.

